www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక...
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 42 శనివారం, నవంబర్ 08, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## తెలంగాణ అభివృద్ధిని కిషన్‌రెడ్డి, కేటీఆర్
# అండ్ కో అడ్డుకుంటున్నారు

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్, నవంబరు7:** జూబ్లీహిల్స్ ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటు వేయాలని విన్నవించారు. పదేళ్లలో జూబ్లీహిల్స్‌కు బీఆర్ఎస్ బీజేపీ పార్టీలు ఏం చేశాయని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ అభివృద్ధి పథంలో సాగిందని ఉద్ఘాటించారు. ఎవరి హయాంలో హైదరాబాద్ అభివృద్ధి జరిగిందో జూబ్లీహిల్స్ ఓటర్లు ఆలోచించాలని కోరారు. 2014 నుంచి హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరుగలేదని ఆరోపించారు. ఈ ఎన్నికలో ప్రజలు ఆలోచనతో నిర్ణయం తీసుకోవాలని సూచించారు. తమ పాలన, బీఆర్ఎస్ పాలన చూసి బేరీజు వేసుకొని ఓటు వేయాలని విన్నవించారు సీఎం రేవంత్‌రెడ్డి.కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి.హైదరాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ పాలనలో చేసిందేనని ఉద్ఘాటించారు. (శుక్రవారం)గాంధీభవన్ వేదికగా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పై సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. సచివాలయంలో ఉన్న గుడి, మసీదులను కూలగొడితే

మిగతా 2లో...

## వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు
# ఎలా అవుతారు
### - క్రికెటర్లపై సజ్జనార్ ఫైర్



**హైదరాబాద్ :** క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్‌ధావన్‌పై హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఘాటు వ్యాఖ్యలతో విమర్శించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తాజాగా ఒక పోస్ట్ చేశారు. అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారు అని సజ్జనార్ ప్రశ్నించారు.బెట్టింగ్ మహమ్మారికి ఎందరో యువకులు బలవుతున్నారని, యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. బెట్టింగ్‌ల వల్ల వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, బెట్టింగ్ భూతాన్ని ప్రచారం

మిగతా 2లో...

## వందేమాతరం గీతానికి 150 ఏళ్లు
# దేశవ్యాప్తంగా ఘన వేడుకలు



**న్యూఢిల్లీ :** స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా ఢిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన పలు కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న పెద్ద సంఖ్యలో ప్రజలు వందేమాతర గీతాలపన చేశారు. అనంతరం మోదీ స్మారక స్టాంపు, నాణేన్ని విడు దల చేశారు. పోర్టల్‌తో ప్రత్యేక వీడియోను ప్రధాని మోదీ రిలీజ్ చేశారు.వందేమాతరం గేయా నికి 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇవాళ్టి నుంచి ఈనెల 26 వరకూ దేశవ్యాప్తంగా కవిత్వం, వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించనున్నారు. వందేమాతరం గేయాన్ని 1875 నవంబరు 7న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం తొలిసారి ఛటర్జీ రాసిన ఆనంద్ మఠ్ నవలలో ప్రచురితమైంది.'వందే మాతరం' దేశ సమైక్యతకు చిహ్నం: రాష్ట్రపతి'వందే మాతరం' 150వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా స్పందించారు. భారతదేశ జాతీయ గీతం 'వందే మాతరం' దేశ ప్రజల భావోద్వేగ చైతన్యానికి, సమైక్యతకు ప్రతీకగా నిలుస్తూనే ఉందని అన్నారు. 'ఈ పాట స్ఫూర్తికి అనుగుణంగా అందరం మాతృభూమిని 'సుజల' (మంచి నీరు), 'సుఫల' (ఫలప్రదం ), 'సుఖద' ( సంతోషం )గా ఉంచడానికి గట్టి సంకల్పం తీసు కుందాం. వందే మాతరం" అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా 19వ శతాబ్దంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు నేపథ్యంతో బంకించంద్ర ఛటర్జీ ఈ గీతాన్ని ఎలా రచించారో గుర్తు చేసుకున్నారు. అలాగే, 1905 నాటి స్వదేశీ ఉద్యమానికి ఈ పాట స్ఫూర్తి దాయకంగా మారిందని ఆమె తెలిపారు. నాటి నుంచి ఈ పాట మన దేశవాసుల భావోద్వేగ చైతన్యాన్ని, సమైక్యతను ప్రతిబింబంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా అలాగే ఉంటుందని రాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేసారు.

## మాగంటి గోపీనాథ్ మృతిపై అనుమానాలు
### కేంద్రమంత్రి బండి సంజయ్

వివరాలు 2లో

## బీఆర్ఎస్ నేతల ఇళ్లల్లో సోదాలపై
# మంత్రి రియాక్షన్



**హైదరాబాద్, నవంబర్ 7:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల వేళ బీఆర్ఎస్ నేతల నివాసాల్లో ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు కలకలం రేపుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ఇళ్లల్లో అధికారులు సోదాలు జరుపుతున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతల నివాసాల్లో జరుగుతున్న సోదాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. శుక్రవారం మాట్లాడుతూ. సోదాలు చేస్తున్న విషయ మే తమకు తెలియదని చెప్పుకొచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ పోల్

మిగతా 2లో...

## బ్లాక్ మెయిలర్‌కు బుద్ధి చెప్పండి
### మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, నవంబర్ 7:** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్ అంటూ కామెంట్స్ చేశారు. బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని రేవంత్ చూస్తున్నారన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయంటున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అయ్య జాగీరా? రేవంత్ ఇంట్లో నుంచి ఇస్తున్నారా అంటూ ఫైర్ అయ్యారు. చెప్పుకోవడానికి ఏమీ లేకనే.. జూబ్లీహిల్స్‌లో రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత

మిగతా 2లో...

## రైతు వ్యతిరేక చట్టాలపై ఎన్జీ రంగా
# పోరాటం చేశారు
### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




**అమరావతి, నవంబరు7 :** ఆచార్య ఎన్జీ రంగా కేవలం 33 ఏళ్ల వయసులో ఆంధ్రా రైతాంగ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. రైతులకు శిక్షణా పాఠశాల పెట్టి శిక్షణ అందించారని ఉద్ఘాటించారు. ఓవైపు దేశం కోసం మరో వైపు రైతుల కోసం ఆచార్య ఎన్జీ రంగా పోరాడారని నొక్కిచెప్పారు. ఆర్థిక శాస్త్రంలో నైపుణ్యత సాధించిన రంగా.. మహాత్మాగాంధీ పిలుపుతో స్వాతంత్ర్య పోరా టంలో పాల్గొన్నారని నొక్కిచెప్పారు. సైమన్ కమిషన్ గో బ్యాక్, క్విట్ ఇండియా ఉద్యమంలో ఆచార్య ఎన్జీ రంగా పాల్గొన్నారని కీర్తించారు సీఎం చంద్రబాబు.

మిగతా 2లో...

## రోడ్ల తవ్వకాలపై జీహెచ్ఎంసీ సీరియస్ ఇకపై తవ్విన వారే
# తిరిగి వేయాలి




వివరాలు 2లో

## పోలీసుల సహకారంతో ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని చూస్తున్న కాంగ్రెస్?
### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు

వివరాలు 2లో

## 55 మంది సైబర్ నేరగాళ్లు అరెస్ట్
# రూ.107 కోట్లు రికవరీ



**హైదరాబాద్, నవంబర్ 7:** సైబర్ నేరగాళ్ల వలలో అనేక మంది చిక్కుతు న్నారు. మాయ మాటలతో అమాయకులను ఈజీ గా మోసం చేసి వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో సైబ ర్ నేరగాళ్లు డబ్బులు కాజేస్తు న్నారు. రోజుకో రకంగా కొత్త ఎత్తుగడలతో ప్రజలను మోసం చేస్తూ నగదును దోచుకుం టున్నారు. సోషల్ మీడియా లో పెట్టుబడుల పేరుతో, ఫోన్ కాల్స్, ఫేక్ యాప్‌లు, మెసేజ్ లింక్‌ల ద్వారా ప్రజల బ్యాంక్ వివరాలను సేకరించి డబ్బులు దోచుకుంటున్నారు. రోజు

మిగతా 2లో...

# ప్రచారం చేయడానికి జూబ్లీహిల్స్‌కే రావాలా ఏంటి
### నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అర్వింద్

2లో

# జూబ్లీహిల్స్ బై పోల్ మర్రి జనార్ధన్ ఇంట్లో సోదాలు

2లో

(మొదటి పేజీ తరువాయి)

## తెలంగాణ అభివృద్ధిని కిషన్‌రెడ్డి, కేటీఆర్




కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వమే అనేక విద్యాసంస్థలను నెలకొల్పిందని నొక్కిచెప్పారు. కాంగ్రెస్ నిర్ణయాలతోనే హైదరాబాద్ అంతర్జా తీయ నగరంగా మారిం దని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు హైదరాబాద్ అభివృద్ధి గ్రోత్ ఇంజన్‌గా ఉందని చెప్పుకొచ్చారు. మిగులు బడ్జెట్‌తో మాజీ సీఎం కేసీఆర్‌కి అధికా రం అప్పగిస్తే రూ. 8 .11 లక్షల కోట్ల అప్పును తమకు అప్పగించారని ఫైర్ అయ్యారు. 2004 నుంచి 2014 మధ్య కాలంలోనే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2024లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కలిసి హైదరాబాద్ అభివృద్ధి చెందడానికి ఏం చేశారని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ సేద తీరడానికి ప్రగతి భవన్ ఉపయోగపడిందని ఎద్దేవా చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.

## వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారు



చేసిన సెలబ్రిటీలు బాధ్యులు కారా అని ఆవేదన వ్యక్తం చేశారు. వీలైతే సమాజం మేలు కోసం అభిమానులకు నాలుగు మంచి మాటలు చెప్పండి కానీ, తప్పుదోవ పట్టించి వారి ప్రాణాలను తీయొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.వీళ్లేం సెలబ్రి టీలుఅభిమానాన్ని కూడా సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శనీయమైన ఆటగాళ్లు ఎలా అవుతారు బెట్టింగ్ మహమ్మారికి వ్యసనపరులై ఎంతో మంది యువకులు తమ చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. వేలాది మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన వీరు, వీటన్నింటికీ బాధ్యులు కారా సమాజ మేలు కోసం, యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి నాలుగు మంచి మాటలు చెప్పండి. అంతేకానీ మిమ్మల్ని అభిమానించే వాళ్లను తప్పుదోవ పట్టించి వారి ప్రాణాలను తీయకండి.

## బీఆర్ఎస్ నేతల ఇళ్లల్లో సోదాలపై మంత్రి రియాక్షన్



మేనేజ్మెంట్ చేసి గెలుపొందారన్నారు. సెంటిమెంట్ మేనేజ్మెంట్ చేయడంలో బీఆర్ఎస్ నేతలకు అనుభవం ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్సే అని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ప్రజలు మద్దతు తెలుపుతారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.కాగా.. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈరోజు ఉదయం 6 గంటల నుంచి సోదాలు కొనసాగుతున్నాయి. అయితే ఎలాంటి పత్రాలు చూపించకుండా అనధికారికంగా సోదాలు నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసుల పహారా మధ్య తనిఖీలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తమను టార్గెట్ చేసుకుని సోదాలను నిర్వహిస్తోందని బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు.మర్రి జనార్దన్ ఫైర్.అనధికారికంగా ఎలాంటి పత్రాలు చూపించకుండా తన ఇంట్లో సోదాలు చేస్తున్నారని మర్రి జనార్దన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం నుంచి ఇంట్లోకి వెళ్లనివ్వడం లేదని మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగానే బీఆర్ఎస్ నేతలను ఎన్నికల అధికారులు టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. పోలీసులందరినీ తమ ఇంటికి తీసుకువచ్చి జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతలు డబ్బులు పంచుతున్నారంటూ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలను ఇబ్బందులకు గురి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతల ఇళ్లల్లో కూడా ఎన్నికల అధికారులు సోదాలు నిర్వహించాలని మర్రి జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## 55 మంది సైబర్ నేరగాళ్లు అరెస్ట్



రోజుకు సైబర్ నేరాలు ఎక్కువవడంతో పోలీసులు వాటిపై ఫోకస్ పెట్టారు. అక్టోబర్‌లో సైబర్ నేరాలకు సంబంధించి భారీగా కేసులు నమోదు అయ్యాయి. వివిధ రాష్ట్రాల్లో గాలించి మరీ సైబర్ కేటుగాళ్లను అరెస్ట్ చేశారు.సైబర్ నేరాలకు పాల్పడుతున్న 55 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ. 107 కోట్లను రికవరీ చేశారు. అక్టోబర్ నెలలో సైబర్ నేరాలకు సంబంధించి 196 ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా 55 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి నగదు కోల్పోయిన బాధితులకు వారి సొమ్మును తిరిగి అప్పజెప్పారు. దాదాపు 66 లక్షల రూపాయలను బాధితులకు అందజేశా రు.అరెస్ట్ అయిన 55 నిందితులపై దేశవ్యాప్తంగా 136 కేసులు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు.

## బ్లాక్ మెయిలర్‌కు



కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాక్ మెయిలర్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.కంటోన్మెంట్‌లో ఆరు వేల డబుల్ బెడ్రూం ఇళ్ళు ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో గెలిచారన్నారు. రెండేళ్ళుగా అజహారుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ముస్లింలకు మంత్రి పదవి.. ఎన్టీఆర్, పీజేఆర్ విగ్రహాల హామీలు అంటూ వ్యాఖ్యలు చేశారు. సినీ యాక్టర్స్‌ను జైల్లో పెట్టిన రేవంత్.. సినీ కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. 2023లో పీజేఆర్ కొడుకుకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కాంగ్రెస్ అరాచకం, మంత్రి పదవి ఇవ్వకపోవటంతోనే పీజేఆర్ చనిపోయారంటూ సంచలన కామెంట్స్ చేశారు.

## రైతు వ్యతిరేక చట్టాలపై ఎన్జీ రంగా



ఆచార్య ఎన్జీ రంగా పార్ల మెంట్‌లో ఉన్నంత కాలం రైతులు సుభిక్షంగా ఉంటారని జవహర్ లాల్ నెహ్రూ వంటి వారు చెప్పారని ఉద్ఘాటించారు. ఆచార్య ఎన్జీ రంగా చేసిన పోరాటాలకు పద్మ విభూషణ్‌తో పాటు ఎన్నో అవార్డులు వచ్చాయని కీర్తించారు. తాను మొదటిసారి సీఎం కాగానే వ్యవసాయ విశ్వవి ద్యాలయానికి ఆచార్య ఎన్జీ రంగా పేరు పెట్టానని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత యూనివర్సిటీ పేరు మార్చారని తెలిపారు. దీంతో ఏపీలో రంగా పేరిట వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.తాను మొదటిసారి అయిన సమయంలో ఎన్జీ రంగా కూడా మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు.

# జూబ్లీహిల్స్ బై పోల్ మర్రి జనార్దన్ ఇంట్లో సోదాలు

**హైదరాబాద్, నవంబర్ 7:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో హైదరాబాద్‌లో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఈ క్రమంలో ఎలక్షన్ ఫ్లయింగ్, స్టాటిక్ టీమ్స్ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఇంట్లో ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ సోదాలు చేపట్టిం ది. (శుక్రవారం) ఉదయం మోతీనగర్‌లోని జనార్దన్ ఇంట్లో తనిఖీలు నిర్వహించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో భారీగా డబ్బును నిలువ ఉంచినట్లు ఫిర్యాదు అందడంతో కేంద్ర బలగాలతో కలిసి ఎన్నికల అధికారులు తనిఖీలు నిర్వహిస్తు న్నారు.అలాగే ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ఉంటున్న నివాసంపై కూడా పోలీసులు రైడ్ చేశారు. బీఆర్ఎస్ రెహ మత్‌నగర్ ఇన్‌చార్జిగా ఎమ్మెల్సీ వ్యవహరిస్తున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బీవీస్సీ కాలనీలో ఆయన నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో ఎలక్షన్ కోడ్ అమలులో లేని ప్రాంత




ంలో పోలీసులు ఇంట్లోకి ఎలా వస్తారంటూ ఎమ్మెల్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులకు ఎమ్మెల్సీ రవీందర్ రావుకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్సీ నివాసానికి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకుంటున్నారు.కాగా.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నిక జరిగే తేదీ దగ్గర పడింది. ఎన్నికల ప్రచారం ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో ఆయా పార్టీలు ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహిస్తు న్నాయి. గల్లీ గల్లీ తిరుగుతూ తమకే ఓటు వేయాలంటూ ప్రధాన పార్టీ నేతలు ఓటర్లను కోరుతున్నారు. ఇదిలా ఉండగా.. ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండ క్ట్‌ను ఎన్నికల అధికారులు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. బైపోల్ సందర్భంగా నియోజ కవర్గంలో ఎలక్షన్ ఫ్లయింగ్, స్టాటిక్ టీమ్స్ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా చెక్ చేస్తున్నారు. వాహన తనిఖీల్లో ఇప్పటికే భారీగా నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నిబంధన ప్రకారం పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లడం కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని ఎన్నికల అధికారులు చెబుతున్నారు.

# పోలీసుల సహకారంతో ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని చూస్తున్న కాంగ్రెస్

**హైదరాబాద్:** పోలీసుల సహకారంతో ఎలాగైనా ఎన్నికల్లో గెలవాని కాంగ్రెస్ చూస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు విమర్శించారు. తమ పార్టీకి చెందిన ముఖ్య కార్య కర్తలను పిలిచి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో జరిగివి ఉపఎన్నికలు కాదని, సీఎం రేవంత్ రెడ్డి కుట్రలని ఫైర్ అయ్యారు. ఉపఎన్నికలో రిగ్గిం గ్ చేసుకోవడానికి అధికారపార్టీ బహిరంగంగా బరితెగి స్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి బీవీస్సీ కాలనీలోని ఎమ్మెల్సీ రవీందర్ రావు నివాసంలో ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికా రులు దాడులు నిర్వహించారు. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతి లేకుండానే పోలీసులు పెద్ద ఎత్తున సోదాలకు వచ్చారని మండిపడ్డారు. జూబ్లీహిల్స్‌లో ఓటమి ఖాయ మని జీర్ణించుకోలేని రేవంత్‌రెడ్డి చేస్తున్న కుట్ర ఇద న్నారు. నియోజకవర్గ పరిధిలో లేని ఇండ్లలోనూ సోదాలు చేస్తు న్నారని చెప్పారు.ఇలాంటి దాడులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాల న్నారు. ఈ అరాచకాలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఎన్నికల పరిధిలో లేని ఇండ్లలోనూ దాడు లు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. పోలీసులు ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యం అనిపించు కోదన్నారు. తమ పార్టీ ముఖ్య కార్యకర్తలను పోలీస్ స్టేషన్లకు పిలిపించి



బెదిరిస్తున్నారని మండిపడ్డారు. డబ్బులు పెడదామని పోలీసులు వచ్చారని, తాము రాకుండా ఉంటే పెట్టేవారేనని చెప్పారు. తమ ఇండ్లలో డబ్బులు పెట్టి ఇరికించాలని రేవంత్ రెడ్డి చూస్తున్నారని ధ్వజమెత్తారు. కూకట్‌పల్లిలో కిరాయికి తీసు కుని ఉంటున్నానని చెప్పారు. ఎన్నికలు జరుగుతున్న జూబ్లీహిల్స్ పరిధిలో లేకున్నా సోదాలు చేస్తున్నాని విమర్శించారు. ఎవరూ లేనప్పుడు వచ్చి ఇండ్లలో డబ్బులు పెడితే ఎవరు బాధ్యులన్నారు. తమ ఇంట్లో సోదాలకు ఏ అనుమతితో వచ్చారని పోలీసులను ప్రశ్నిం చినట్లు చెప్పారు. బోరబండ, మధురానగర్ పోలీస్‌స్టేషన్లకు పిలిచి బెదిరిస్తున్నారని ఆరోపిం చారు. జూబ్లీహి ల్స్‌లో జరిగివి ఉపఎన్నికలు కాదని, సీఎం రేవంత్ రెడ్డి కుట్రలని ఫైర్ అ య్యారు. ప్రజాస్వామ్య దేశంలో పోలీసులు ఇలా బెదిరించడం దుర్మార్గ మన్నారు. ఉపఎన్నికలో రిగ్గింగ్ చేసుకోవడానికి అధికారపార్టీ బహిరంగంగా బరితెగిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దౌర్జన్యంపై రాష్ట్ర ఎన్నికల సంఘం వెంటనే స్పందిం చాలని, తక్షణం సంబంధిత పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పాలనతో రౌడీయిజం, అరాచకాలు పెరిగిపోయాయని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి విమర్శించారు. తన సొంత ఇంటికి వెళ్లనీయకుండా పోలీసులు ఎలా అడ్డుకుంటారని ప్రశ్నించారు. అలవిగాని హామీలిచ్చి అమలు చేయడం చేతకాకనే ఇలాంటి చర్యలకుపాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజలకు కాంగ్రెస్ గుండాయిజం అర్థమైపోయిందని చెప్పారు.

# ప్రచారం చేయడానికి జూబ్లీహిల్స్‌కే రావాలా ఏంటి

**హైదరాబాద్:** తెలంగాణలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన జూబ్లీహిల్స్ శాసనసభ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేతలు ప్రత్యర్థులపై తీవ్ర విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అర్వింద్ ఈ ఉపఎన్నిక ప్రచారంపై తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేస్తూ రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించారు. ఎంపీ అర్వింద్ జూబ్లీహిల్స్‌లో ప్రత్యక్ష ప్రచారానికి రాకపోయినా. తనదైన సోషల్ మీడియా వ్యూహాన్ని అనుసరిస్తున్న తీరు చర్చనీయాంశమైంది. ఎంపీ అర్వింద్ ఏమన్నారంటే. తాను జూబ్లీహిల్స్ నియోజ కవర్గంలో పర్యటించకపోయినా.. తన మాటలు, విమర్శలు సోషల్ మీడియా ద్వారా క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి బలంగా వెళుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. 'జూబ్లీహిల్స్‌కు వచ్చి ప్రచారం చేస్తేనే చేసినట్లు కాదు.. ఎక్కడి నుంచి చేసినా చేసినట్లే' అని ఆయన అన్నారు. అనవసరంగా ప్రచారానికి రాలేదని తనపై ఫిర్యాదులు చేయవద్దని పార్టీ



శ్రేణులకు అర్వింద్ స్వీట్ వార్నింగ్ ఇవ్వడం గమనార్హం. ఈ ఉప ఎన్నికలో బీజేపీ తరఫున లంకల దీపక్ రెడ్డి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.ఇక నిజామాబాద్‌లో పార్టీ బలంగా ఉందని.. ఆ విషయాన్ని అందరూ గమనించాలని సూచించారు. ఎంపీ అర్వింద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ఒక అసమర్థ ముఖ్యమంత్రి అని ఆరోపించిన అర్వింద్.. ఆయన కేసీఆర్‌తో ములాఖత్ అయ్యారని సంచలన ఆరోపణ చేశారు. రెండు పార్టీలు కూడా ఒక్కటే అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో లెక్కలేనన్ని పాపాలు చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి లక్ష కోట్ల రూపాయలు ముంచేసి.. తెలంగాణను అప్పులపాలు చేశారని దుమ్మెత్తిపోశారు.ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు, రియల్ ఎస్టేట్ స్కామ్ వంటి ఎన్నో కీలక కేసుల్లో రేవంత్ సర్కారు ముందుకు వెళ్లలేని దుస్థితిలో ఉందని విమర్శించారు. నిజామాబాద్ మార్కెట్ యార్డు ఆదాయాన్ని సైతం కేసీఆర్ తన హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకే తరలించారని ఆరోపిం చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీ అభ్యర్థి విజయం సాధిస్తే. ఈ కేసులపై దర్యాప్తు వేగవంతం అవుతుందని.. రాష్ట్ర రాజకీయాల్లోసమీకరణాలుఏర్పడతాయనిబీజేపీ శ్రేణులు ఆశిస్తున్నాయి.

# రోడ్ల తవ్వకాలపై జీహెచ్ఎంసీ సీరియస్ ఇకపై తవ్విన వారే తిరిగి వేయాలి

**హైదరాబాద్:** హైదరాబాద్‌నగరంలో నిత్యం ఏదో ఒక చోట రోడ్లకు సంబంధించిన పనులు సాగుతునే ఉంటాయి. నగరంలో వివిధ అభివృద్ధి పనుల కోసం అనగా.. పైప్ లైన్, డ్రైనేజ్, కేబుల్స్, ఎలక్ట్రిసిటీ వంటి పనుల నిమిత్తం రోడ్లను తవ్వుతుంటారు. అది బాగానే ఉంది. పని పూర్తయ్యాక రోడ్లను తిరిగి వేస్తారా అంటే లేదు. దీంతో నగరంలో చాలా వరకు మెయిన్ రోడ్ల నుంచి కాలనీ రహదారుల వరకు గుంతలు పడి ఉంటాయి. దీని వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతుం టారు. జీహెచ్ఎంసీ యంత్రాంగం మీద విమర్శలు చేస్తారు. ఈక్రమంలో నగరంలో రోడ్ల తవ్వకాల మీద జీహెచ్ఎంసీ దృష్టి సారించింది. రోడ్ల తవ్వకాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది.ఇకపై రోడ్లు తవ్వితే వాటిని తిరిగి వేయాల్సిన బాధ్యత పూర్తిగా ఆయా శాఖల మీదనే ఉందని జీహెచ్ఎంసీ స్పష్టం చేసింది. అలానే రోడ్లు తవ్వి.. వాటిని తిరిగి వేయకపోవడంపై వాటర్ బోర్డుకు.. జీహెచ్ఎంసీ హెచ్చరికలు జారీ చేసింది. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించినందుకు గాను వాటర్ బోర్డు నుంచి బల్దియా రూ.58 కోట్లునుంచి వసూలు చేసింది.ప్రజలను ఇబ్బందికి గురి చేసేలా రోడ్లను తవ్వి వదిలివేయడంపై బల్దియా




ఆగ్రహం వ్యక్తం చేసింది. వీటిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇకపై, నగరంలో ఎక్కడైనా రోడ్లు తవ్వాలంటే తప్పనిసరిగా.. జీహెచ్ఎంసీ నుంచి ఎన్వోసీ తీసుకోవాలని ఆదేశించింది. అంతేకాకుండా, రోడ్లు తవ్వే కాంట్రాక్టర్‌తోనే.. తిరిగి రోడ్డు వేయించాలని సూచించింది. లేదంటే అందుకు అయ్యే ఖర్చును వారి వద్ద నుంచే వసూలు చేస్తామని హెచ్చరించింది. తాజాగా వాటర్ బోర్డు ఇలానే రోడ్ల తవ్వకం అంశంలో నిర్లక్ష్యం వహించడంతో జీహెచ్ఎంసీ.. జలమండలికి చెల్లించే బిల్లుల్లో రూ.58 కోట్ల కోతలు విధించింది. ఈ నిధులతో వాటర్ బోర్డ్ పనుల కోసం రోడ్లు తవ్విన ప్రాంతాల్లో.. బల్దియా తిరిగి రోడ్లను వేయబోతుంది.గ్రేటర్లో 9,013 కి.మీ మేర రోడ్లు విస్తరించి ఉన్నాయి. వీటిల్లో 2,846 కి.మీ మేర బీటీ రహదారులు కాగా మిగతా.. 6,167 కి.మీ మేర అంతర్గత సీసీ రోడ్లు ఉన్నాయి. నగరంలోని రోడ్లపై ఎలాంటి పనులు చేపట్టాలన్నా సంబంధిత శాఖల నుంచి ముందుగానే ఎన్వోసీలు తీసుకోవాల్సి ఉంటుంది. ఆ పనులు పూర్తయిన తర్వాత.. తవ్విన రోడ్లను తిరిగి వేసే బాధ్యత సదరు కాంట్రాక్టర్ మీదనే ఉంటుంది. ఒకవేళ కాంట్రాక్టర్ రోడ్లు వేయకపోతే.. ఆ పనికి సంబంధించిన బిల్లలను అధికారులు ఆపవచ్చు. వారికి ఆ అధికారం ఉంది. అయినా సరే అధికారులు దీన్ని పెద్దగా పట్టించుకోవడం లేదు. దీన్ని అలుసుగా తీసుకుని కాంట్రాక్టర్లు రోడ్లు బాగు చేయకుండానే చేతులు దులుపుకుంటున్నారు. పైగా చాలా వరకు కాంట్రాక్టర్లు .. ఎన్వోసీలు తీసుకోకుండానే రాత్రికి రాత్రే రోడ్లు తవ్వి అలానే వదిలేస్తున్నారు.దీనిపై నగరవాసులు జీహెచ్ఎంసీని విమర్శిస్తున్నారు. అందుకే ఇక మీదట అనుమతి లేకుండా రోడ్లు తవ్వే వారు.. ఆపై నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై నిఘా పెట్టేందుకు బల్దియా రెడీ అవుతోంది. అలాంటి వారికి జరిమానాలు సైతం విధించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది.

# మాగంటి గోపీనాథ్ మృతిపై అనుమానాలు

**హైదరాబాద్, నవంబరు7:** దివంగత బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి విషయంలో అనేక అనుమానాలు ఉన్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. గోపీనాథ్ తల్లిని కొంతమంది మానసిక క్షోభకు గురి చేశారని ధ్వజమెత్తారు. గోపీనాథ్ కన్న కొడుకు కూడా ఆయన ముఖం చూడనీయకుండా చేయడంపై అనేక అను మానాలు ఉన్నాయని షాకింగ్ కామెంట్స్ చేశారు. గోపీనాథ్ మరణం ఒక మిస్టరీ అని స్వయానా ఆయన తల్లే చెబుతోందని పేర్కొన్నారు. అసలు గోపీనాథ్ చనిపోయింది ఎప్పుడు..? ముందే మృతిచెందారని ఆయ న తల్లి చెబుతున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై (శుక్రవారం) హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ శ్రేణులకి బండి సంజయ్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, బీజేఎల్పీ ఉప నాయకుడు పాయల్ శంకర్, గంగిడి మనోహర్ రెడ్డి, బీజేపీ



ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వేముల అశోక్, బీజేపీ ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎస్.కుమార్, అధికార ప్రతినిధులు జె.సంగప్ప, సోలంకి శ్రీనివాస్, రితేష్ రాథోడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించారు బండి సంజయ్.గోపీనాథ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి.మాగంటి గోపీనాథ్ ఎవరి కోసమో చనిపోయిన విషయాన్ని తనకు తెలియకుండా ఆపారని ఆయన తల్లి చెబుతున్నారని గుర్తుచేశారు. గోపీనాథ్ మరణంపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వంసమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గోపీనాథ్ కుటుంబ సభ్యులు, ఆస్పత్రి యాజమాన్యం స్టేట్‌మెంట్లను ప్రభుత్వం వెంటనే రికార్డు చేయాలని కోరారు. తన తండ్రిని చూడటానికి రావొద్దంటూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తనను బెదిరించారని గోపీనాథ్ కొడుకు ఆరోపించారని గుర్తుచేశారు. అయినా సీఎం రేవంత్‌రెడ్డి గుండె మాత్రం కరగడం లేదు... ఈ విషయంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గోపీనాథ్ మృతిపై అనేక కారణాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోందని పేర్కొన్నారు. గోపీనాథ్ ఆస్తిపాస్తులపై సీఎం రేవంత్ రెడ్డిమాజీ మంత్రి కేటీఆర్ మధ్య చర్చలు జరిగాయని. ఈ పంపకాల వ్యవహారం వారిద్దరి మధ్య ఉందని షాకింగ్ కామెంట్స్ చేశారు. అందుకే మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై ఉన్న కేసులపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపించడం లేదని విమర్శించారు బండి సంజయ్ కుమార్.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా.సూర్య

### మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు







**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (పీపుల్స్ న్యూస్)ది:**ములుగు మండలంలోని,దేవగిరిపట్నం వాస్తవ్యులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు-కుందూరు. వెంకటేశ్వర్ రెడ్డి (ఎస్ఐ )అడవిపంది ధాటికి గురై,ఆకస్మిక మరణం చెందారు.అక్కడికి చేరుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి,వారి చిత్రపటం ముందు నివాళులు అర్పించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితోపాటు,, దేవగిరిపట్నం గ్రామంలోని సీనియర్ నాయకులు-చిట్టి.లక్ష్మారెడ్డి,మాజీ సర్పంచ్-ఎదర.ఇన్నారెడ్డి,నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు-మారం.సుమన్ రెడ్డి,జిల్లా యూత్ కార్యదర్శి-నేపాల్ రావు,ములుగు మండల యూత్ ఉపాధ్యక్షులు-కాసర్ల.రాజేందర్,జిల్లా యూత్ నాయకులు-అప్పిడి.మహిపాల్ రెడ్డి,కన్నం. మహేందర్, మేకల.రాజేష్, నరేష్, ఖమ్మం.వెంకటస్వామి,వంశీదర్ రెడ్డి,అక్షిత్ రెడ్డి, బి సుకేష్ రెడ్డి,సంతోష్,తరుణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సైనస్ సమస్య ఉన్నవారు పాటించాల్సిన అద్భుతమైన చిట్కాలు.. ఎంతో రిలీఫ్ లభిస్తుంది..

వాతావరణం చల్లగా ఉన్నప్పుడు లేదా చల్లని ఆహారాలను తీసుకున్నప్పుడు సైనస్ సమస్య ఉన్నవారికి తీవ్ర ఇబ్బందులు కలుగుతాయి. సైనస్ ఉంటే విపరీతమైన నొప్పి వస్తుంది. దీని వల్ల తీవ్రమైన అవస్థలను ఎదుర్కొంటారు. సైనస్ సమస్య ఉన్నవారు సహజంగానే వైద్యులు ఇచ్చే మందులను వాడుతారు. యాంటీ బయాటిక్స్‌తోపాటు నొప్పిని, కఫాన్ని తగ్గించే మందులను వాడుతారు. సైనస్ సమస్య వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. డస్ట్ అలర్జీ, రసాయనాలు లేదా ఇతర పదార్థాల వల్ల సైనస్ వస్తుంది. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు లేదా చల్లని ద్రవాలను తాగినప్పుడు కూడా సైనస్‌ను ఎదుర్కొంటారు. ఈ క్రమంలో నాసికా మార్గాలు, శ్వాస నాళాలు వాపులకు గురవుతాయి. దీంతో ఇన్‌ఫెక్షన్ వస్తుంది. గొంతులో, తలలో నొప్పి, ముఖం నొప్పి, ముక్కు, చెవులు, దంతాల్లో నొప్పిగా ఉండడం, జ్వరం, ముఖం వాపులకు గురవడం, ముక్కు దిబ్బడ, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే సైనస్ ఉన్నవారు డాక్టర్ల ఇచ్చే మందులను వాడడంతోపాటు పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల ఎంతగానో ఉపయోగం ఉంటుంది.పుదీనా ఆకుల నీళ్లు..సైనస్ ఉన్నవారు చల్లని ద్రవాలను తాగకూడదు. చల్లని వాతావరణంలో ఉన్నప్పుడు ముక్కు, చెవులు, తల భాగాలను కవర్ చేసేలా క్యాప్‌లను ధరించాలి. వేపుళ్లు, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ తినకూడదు. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాలను తింటుంటే ఉపశమనం లభిస్తుంది. విటమిన్ ఎ ఎక్కువగా క్యారెట్లు, యాపిల్స్, టమాటా, బ్రోకలీ, పాలు, నారింజ, అవకాడో, పనీర్ వంటి ఆహారాల్లో లభిస్తుంది. వీటిని తినడం వల్ల సైనస్ ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. అలాగే సైనస్ ఉన్నవారు ద్రవాహారాన్ని ఎక్కువగా తీసుకోవాల్సి ఉంటుంది. శరీరంలో ద్రవాలను సమతుల్యంలో ఉండేలా చూసుకోవాలి. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. తలనొప్పి, సైనస్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇక సైనస్ సమస్య ఉన్నవారు పుదీనా ఆకుల నీళ్లను ఆవిరి పడుతుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. ఒక పాత్రలో బాగా మరుగుతున్న నీటిని తీసుకుని అందులో కొన్ని పుదీనా ఆకులను వేయాలి. అనంతరం దాని నుంచి వచ్చే ఆవిరిని బాగా పీల్చాలి. ఇలా రోజుకు 2 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది.జలనేతి..సైనస్ ఉన్నవారు వేడి వేడి సూప్‌లను తరచూ తాగుతుండాలి. నాన్ వెజ్ తినేవారు అయితే చికెన్ సూప్ తాగాలి. వెజిటేరియన్లు వెజిటబుల్ సూప్‌ను తాగాలి. దీని వల్ల కఫం కరిగిపోతుంది. ముక్కు దిబ్బడ, తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాస సరిగ్గా పీల్చుకుంటారు. ఇక సైనస్ ఉన్నవారు జలనేతి అనే ప్రక్రియను అనుసరించాలి. దీని వల్ల సైనస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. జలనేతి అనేది ఒక యోగా ప్రక్రియ. ఇందులో భాగంగా అర లీటరు నీటికి ఒక టీస్పూను సైంధవ లవణం గానీ అయోడిన్ లేని సముద్రపు ఉప్పును గానీ బాగా కలిపి బాగా మరిగించి గోరువెచ్చగా అయిన తరువాత జలనేతి కోసం ప్రత్యేకంగా తయారు చేసిన పరికరం (జల నేతి పోట్) ను ఉపయోగించి ముక్కులోని ఒక రంధ్రం ద్వారా నీటిని పంపితే ముక్కు మరొక రంధ్రం ద్వారా ఆనీరు బయటకు వచ్చేస్తుంది. దీంతో ముక్కులో ఉండే మలినాలన్నీ బయటకు వస్తాయి. శ్వాస ఇబ్బందులు తొలగిపోతాయి. సైనస్ నుంచి ఉపశమనం పొందుతారు. ముక్కు రెండు రంధ్రాలనూ ఇదే ప్రక్రియలో శుభ్రపరుచుకోవాలి. సాధారణంగా ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగినపుడు, ముక్కు దిబ్బడ లేదా ఆస్తమాతో బాధ పడుతున్నప్పుడు, సైనసైటిస్ ఉన్నప్పుడు ఉపశమనం కోసం ఈ యోగా ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ప్రక్రియను సాధన చేయడానికి ముందు గురువు వద్ద సలహాలు, సూచనలను తీసుకోవాలి.యాపిల్ సైడర్ వెనిగర్..ఇక సైనస్ సమస్యను తగ్గించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ కూడా ఎంతగానో పనిచేస్తుంది. ఇది మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. సైనస్ నొప్పులను తగ్గించడంలో సహాయం చేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో అర టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ ను కలిపి తాగాలి. ఇలా రోజుకు ఒకసారి తాగుతుండాలి. దీని వల్ల సైనస్ నుంచి బయట పడవచ్చు. అల్లంతో తయారు చేసిన కషాయాన్ని రోజుకు 2 సార్లు తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. లేదా ఒక టీస్పూన్ అల్లం రసం, ఒక టీస్పూన్ తేనెను కలిపి రోజుకు 3 సార్లు తీసుకోవాలి. ఇది సైనస్ నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. అలాగే కారం, మసాలాలు ఉన్న ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. వారంలో కనీసం 2 సార్లు ఇలాంటి ఆహారాలను తీసుకోవాలి. దీని వల్ల కఫం అంతా కరిగిపోతుంది. సైనస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

## లివర్ ఆరోగ్యాన్ని పెంచే బెస్ట్ డ్రింక్స్..టాక్సిన్లు క్లీన్..!!

కాలేయం శరీరంలో కీలకమైన భాగం. మనం ఆరోగ్యంగా ఉండాలంటే ముఖ్యంగా లివర్ ఆరోగ్యంగా ఉండాలి. కానీ, మద్యపానం, మారిన ఆహారపు అలవాట్ల వల్ల కాలేయంలో అనేక సమస్యలు వస్తు న్నాయి. ముఖ్యంగా ట్యాక్సిన్స్ పేరుకుపోయి కాలేయం ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. కాలేయం సరిగ్గా పనిచేయనప్పుడు, మొత్తం ఆరోగ్యం దెబ్బతింటుంది. కాలేయానికి ఎప్పటికప్పుడు శక్తిని అందిస్తూ శుభ్రం చేయటానికి మన ఇంట్లోనే బెస్ట్ డ్రింక్స్ ఉన్నాయి. వీటి ద్వారా లివర్ ను పూర్తిగా ఆరోగ్యవంతంగా ఉంచుకొనే అవకాశం ఉంటుంది. కాలేయం మన రక్తం నుండి విషాన్ని, వ్యర్థాలను తొలగించి ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. కాలేయ ఆరోగ్యానికి బీట్‌రూట్ రసం సహాయపడుతుంది. ఇందులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు, బీటాలైన్స్ కాలేయాన్ని ఆక్సీకరణ ఒత్తిడి, వాపు నుండి రక్షిస్తాయి, అలాగే నైట్రేట్స్ రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గిస్తాయి. బీట్‌రూట్ రసం దానిలోని పోషక విలువలు, కొవ్వు తగ్గించే లక్షణాల వల్ల కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఫ్యాటీ లివర్ వ్యాధికి కాఫీ సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మితంగా కాఫీ తాగడం వల్ల ఫైబ్రోసిస్, సిర్రోసిస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. గ్రీన్ టీ కాలేయానికి మేలు చేస్తుంది, ఎందుకంటే దీనిలోని యాంటీఆక్సిడెంట్లు కొవ్వు పేరుకుపోవడాన్ని, మంటను తగ్గించడంలో సహాయపడతాయి. గ్రీన్ టీ తాగడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. అదే విధంగా అల్లంలో ఉండే శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీరంలోని వాపును తగ్గించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా అల్లం టీ సేవించడం ద్వారా కాలేయంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించే ప్రక్రియ వేగవంతమవుతుంది. రోజు ఒకసారి అల్పాహారానికి ముందు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఇక.. అదే విధంగా ఉసిరి లో విటమిన్ అధికంగా ఉంటుంది. ఇది కాలేయ కణాల పనితీరును మెరుగుపరచడంలో దోహదపడుతుంది.

## ఎల్లారెడ్డిపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 07(పీపుల్స్ న్యూస్):** వర్షాకాలంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామస్తుల, రైతుల సౌకర్యం గ్రామంలోని భద్రకాళి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు కొలనుపాక పద్మ, సెంటర్ ఇంచార్జ్ గంద్రకోట సుమలత ల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం ధర్మ, సీసీ బీమా నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా నేరుగా గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించి లబ్ధి పొందాలని అన్నారు. కోసిన ధాన్యాన్ని తేమశాతం ఎక్కువ లేకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెంటర్ ఇంచార్జ్ సుమలత తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు ఆదేశించారు. అదేవిధంగా వీ ఓ అధ్యక్షురాలు పద్మ, సెంటర్ ఇంచార్జ్ సుమలత మాట్లాడుతూ... ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహన కొనసాగుతుందని అన్నారు. రైతులు పంట పొలాన్ని కోసిన వెంటనే ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం లేకుండా చేసిన అనంతరమే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులకు మాత్రమే ప్రభుత్వ మద్దతు ధర వర్తిస్తుందని సూచించారు. ఎల్లారెడ్డిపల్లి రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, సెంటర్ నిర్వాహకులు కొలనుపాక సంధ్యారాణి, ఎర్ర వేణి స్వరూప, గ్రామస్తులు బేతి సతీష్ యాదవ్, కొంపెల్లి దేవేందర్ రెడ్డి, బైకని చిన్న రాజయ్య, బోయిని సుధాకర్, వీరబోయిన సాంబయ్య, గువ్వ వీరస్వామి, వీరబోయిన మధుకర్, మర్రి సాంబయ్య, సోమిడి మొగిలి, బండి శ్రీనివాస్, మెంతుల దేవేందర్, హమాలీలు,రైతులు, గ్రామస్తులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హోరా హోరీగా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

### గెలుపు కోసం పోటుపడుతున్న గురుకులాల జట్లు
### మన గురుకులాల క్రీడాకారులు ముందంజలో ఉండాలి
### జోనల్ అధికారి దేవసేన











**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 07( పీపుల్స్ న్యూస్):**మన టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ గురుకులాల క్రీడాకారులు ప్రతిభ కనబరిచి ముందంజలో ఉండాలని కాళేశ్వరం జోన్ జోనల్ అధికారి దేవసేన అన్నారు. జాకారంలో 11వ జోనల్ క్రీడలు రెండవ రోజు కొనసాగుతుండగా,ముఖ్య అతిథులుగా కాళేశ్వరం జోన్ జోనల్ అధికారి దేవసేన ములుగు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చంద్రకళ, సీఐ సురేష్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా క్రీడాకారులందరూ ఉపాధ్యాయ బృందం వందేమాతర గీతాన్ని దాదాపు 1100 మంది పాడి ఆకర్షన గానిలిచారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మెమెంటో మెడల్ అందజేశారు. జాకారం గురుకుల డాక్టర్ సిహెచ్ రాములు ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి క్రీడాకారులకు మందులు పంపిణీ చేశారు. అండర్ 14 చెస్ విభాగంలో జైపూర్ ప్రథమ స్థానం కాసిపేట రెండో స్థానం అండర్ 17 జైపూర్ ప్రథమ స్థానం కోట పల్లి రెండవ స్థానం అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్స్ సాయిచరణ్ బెల్లంపల్లి ప్రథమ స్థానం కార్తీక్ సిర్పూర్ ద్వితీయ స్థానం అండర్ 17 రంజిత్ ఏటూరు నాగారం మొదటి స్థానం సాయికుమార్ ఆసిఫాబాద్ రెండో స్థానం లక్ష్మణ్ కాసిపేట మూడవ స్థానం అండర్ 19 సాత్విక్ మంతనీ మొదటి స్థానం నటేష్ మంచిర్యాల్ రెండవ స్థానం గౌతం ఆసిఫాబాద్ మూడవ స్థానం గెలుచుకున్నారు 400 మీటర్స్ కార్తీక్ సిర్పూర్ మధు కాస్పేట్ రాజు జాకారం ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు గెలుపొందారు లాంగ్ జంపులో అండర్ 14 మధు కాసిపేట మొదటి స్థానం కార్తీక్ సిర్పూర్ ద్వితీయ స్థానం రాజు తృతీయ స్థానం చరణ్ కాసిపేట రామ్ చరణ్ పెద్దపెల్లి తృతీయ స్థానం అండర్ 19 మొదటి స్థానం సాత్విక్ జైపూర్ ద్వితీయ స్థానం సాయికిరణ్ ఆసిఫాబాద్ గెలుచుకున్నారుఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు పిడి వెంకట్ రెడ్డి, డి సి వో లు బిక్షపతి, జె.యాదగిరి, స్టాప్ సెక్రెటరీ యాదగిరి,వైస్ ప్రిన్సిపాల్ పిచ్చి రెడ్డి ప్రభాకర్ సురేష్ బాబు శ్రీను సుధాకర్ పిడి వెంకటరెడ్డి పి ఈ టి చంద్రమౌళి ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాద్ యాదగిరి రామచంద్రం రజిని బ్రహ్మచారి సంపత్ ఆనంద్ మమత పుల్లయ్య దయానంద్ ముఖేష్ శ్రీనివాస్ డాక్టర్ రాములు సదయ్య,పిడి లు, పీఈటి లు,తదితరులు పాల్గొన్నారు

## ఆలయ పునర్నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి







### పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 07(పీపుల్స్ న్యూస్ ):**శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం పునర్మాణ పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.శుక్రవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం పునర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి పని వివరాలను ఎన్ని రోజులలో పూర్తి చేస్తారని, ఇంజనీర్ అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ప్రాకార మండపం, గద్దెల ఆవరణలో జరుగుతున్న పనులన్నీ పూర్తి స్థాయిలో నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని ఆయన సూచించారు.మేడారం చేరుకున్న రాతి కట్టడాలకు సంబంధించిన రాళ్ళను కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈ ఓ వీరస్వామి, ఐటిడిఏ ఏపిఓ వసంత రావు, ఆర్ అండ్ బి, పి ఆర్, ఆర్ డబ్లు ఎస్, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ నెలాఖరు లోపు లక్ష్యం మేరకు చేప పిల్లలను విడుదల చేయాలి.

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ





**ఖమ్మం/నవంబర్ 7/( పీపుల్స్ న్యూస్ ):**జిల్లా ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో చేప పిల్లల పంపిణీ చేసే డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ను పరిశీలించారు. అనంతరం ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ మండల స్థాయిలో డిస్ట్రిబ్యూషన్ కమిటీ ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల సజావుగా జరగాలని అన్నారు.ఆరెంపుల బారుగూడెం నల్ల చెరువులో 28 వేల 800 చేప పిల్లలు విడుదల చేయాల్సి ఉన్నదని, రవ్వ, బొచ్చ, బంగారు తీగ రకాల చేప పిల్లలను శుక్రవారం నల్ల చెరువులో విడుదల చేయడం జరిగిందని, అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని 38 చెరువులలో 9.5 లక్షల చేప పిల్లలు నెలాఖరు లోపు విడతల వారీగా విడుదల చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఎంపిడిఓ కె. రవికుమార్, ఎంపీవో శ్రీదేవి, ఫిషరీస్ మండల ఇంచార్జ్ లు నవీన్, లక్ష్మణ్, సరిత, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యోద్యమంలో ప్రేరణ మంత్రం వందేమాతరం !

ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాల్లో వందేమాతరం తరవాత భారతదేశం నా మాతృభూమి..అంటూ ప్రతిజ్ఞ చేయించేవారు. వందేమాతరం చదివిన తరవాతనే పాఠశాల తరగతి గదులు ప్రారంభం అయ్యేవి. ఆనాటి నిబద్ధత ఇప్పుడు ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కనుమరుగయ్యింది. జగనణమన కూడా మనదేశ ఆత్మగా నిలిచింది. ఈ రెండు గీతాలకు భారతదేశంలో విడదీయరాని సంబంధం ఏర్పడింది. దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతరం గీతానికి 150 వత్సరాలు. నిత్యనూతనంగా ఇప్పటికీ వందేమాతరం మార్మోగు తోంది. దేశాన్ని కట్టిపడేసే ప్రార్థనాగీతంగా ఇది ఎంతో ప్రాచుర్యం కలిగించింది. స్వాతంత్ర్య ఉద్యమ శ్లోకంగా నిలిచి నేటికీ జాతీయ గీతంగా భాసిల్లుతోంది. వందేమాతర గీతం తరవాతనే దేశవ్యాప్తంగా ఉత్తేజితం మొదలయ్యింది. బ్రిటిష్ వారిని పారదోలేందుకు ఇది ఎంతగానో తోడ్పడింది. ప్రజలను ఏకం చేయడంలో వందేమాతర గీతం నిప్పుకణికలా మండింది. ఎక్కడిక్కడ వందేమాతరం గీతాలాపనతో ప్రజలు ఉద్యమంలో దుమికారు. అందుకే ఆనాటి బ్రిటిష్ పాలకులు వందేమాతర గీతం పాడిన వారిపై దమనకాండకు తెగించారు. 1875లో కార్తిక శుక్ల నవమి, జగద్ధాత్రి పూజనాడు బంకించంద్ర ఛటర్జీ కలం నుంచి జాలువారిన వందేమాతర గీతం...స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. భారతదేశ పురాతన సాంస్కృతిక మూలాలు ఈ గీతరచనకు ప్రేరణనిచ్చాయి. సర్వ మంగళ మాంగళ్యే శివే... అంటూ సాగే దేవీమాత స్తోత్రం వందేమాతరం గీతానికి ప్రేరణగా




భావిస్తారు. అందుకే కొందరు దీనిని పాడడానికి ఇప్పటికీ ఇష్టపడరు. ఇది మనదేశ దౌరభాగ్యంగా చూడాలి. మతం ముసుగులో కొందరు దీనిని తృణీకరించినా అది ప్రజల నరనరాల్లో జీర్ణించుకుపోయిన ఉత్తేజిత గీతంగా నిలిచింది. భారతదేశ చరిత్రలో మహోద్యమాలకు కళలూ పాటలూ అంతరాత్మగా నిలిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అంతెందుకు తెలంగాణ ఉద్యమంలో పాటే పరవళ్లు తొక్కపోతే ఉద్యమమే లేదు. జాతి భావోద్వేగాలను వెన్నుతట్టి స్వాతంత్ర్య కాంక్ష అనే సమష్టి కార్యాచరణ కు పురిగొల్పడంలో వందేమాతరం గీతం కీలకభూమిక పోసించింది. అందుకే భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ప్రత్యేకమైనదిగా వందేమాతరం గీతం నిలిచింది. ఈ అమర గీతం వెలువడి 150 సంవత్సరాలైనందున ఏడాదిపాటు దేశమంతటా ఉత్సవాలు నిర్వహించాలని కేంద్రం నిశ్చయించింది. స్వాతంత్ర్య ఉద్యమానికి జవజీవాలు అందించడ మే కాదు, సాంస్కృతిక జాతీయవాదానికి బీజం వేసింది. భారతదేశ మంటే మట్టి కాదనీ... కర్తవ్యం, అంకితభావాలతో పునీతమైన పుణ్యతీర్థమనీ ప్రబోధించింది. మహర్షి అరవిందుడు వర్ణించినట్లు- బంకించంద్రుడు ఆధునిక భారత రుషి. ఆయన పదాలు జాతి ఆత్మను మళ్లీ మేల్కొలిపాయి. నిదురిస్తున్న జాతి తన ఆత్మబలాన్ని కనుగొనేలా జాగృతం చేయడంలో వందేమాతరం గీతం ప్రముఖ భూమిక పోషించదనడంలో సందేహం లేదు. బ్రిటిష్ పాలకుల ఇనుప ఉక్కు సంకెళ్ల కింద నలిగిపోతున్న తరుణంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం జాతికి ప్రభాత గీతమైంది. మన సంస్కృతి, నాగరికతల పట్ల గర్వాభిమానాలను రేకెత్తించే గానమైంది. అణువణువునా మాతృభూమిపై భక్తి, అనురక్తి ఉట్టిపడేలా మేల్కొలిపే రణనినాద గీతమైంది. వందేమాతరం భాషా ప్రాంతీయ భేదాలకు అతీతంగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జాతిని జాగృతం చేసింది. బ్రిటిష్ వలస పాలకులపై ధిక్కార ప్రకటనగా ప్రజలు యావద్దేశంలో వందేమాతరం అంటూ నినదించారు. 1905లో బెంగాల్ విభజనపై నిరసన వెల్లువెత్తినప్పుడు వందేమాతరం అంతటా మార్మోగింది. దాంతో బ్రిటిష్ పాలకులు ఆ పాటను నిషేధించారు. కానీ, 1906 ఏప్రిల్ 14న బారిసాల్‌లో వేలమంది ఉద్యమకారులు ఆ నిషేధాన్ని ధిక్కరించి వందేమాతరం అంటూ ఘోషించారు. లాఠీ దెబ్బలకు రక్తమోడుతున్నా లెక్కచేయకుండా స్త్రీపురుషులు అలా ఘోషిస్తూనే ఉన్నారు. 1946లో తిరుగుబాటు చేసిన రాయల్ ఇండియన్ నేవీలోని భారతీయ నావికులు వందేమాతరం అంటూ నినదిస్తూ బ్రిటిష్ యుద్ధనౌకలపై జాతీయ పతాకను ఆవిష్కరిం చారు. మొద్దునిద్రలో ఉన్నవారినైనా మేల్కొలిపే మంత్రశక్తి వందేమాతరానికి ఉందని మహాత్మాగాంధీ పేర్కొన్నారు. ఇన్నేళ్లయినా వన్నె తగ్గకుండా మనజీవితాల్లో అది పెనవేసుకుపోయింది. భారతజాతిని కలసి ఉంచే గీతంగా నిలిచింది. స్వాతంత్ర్య ఉ ద్యమంలో వెలిగిన ఈగీతాజ్యోతి ఇంకా జ్వాజ్వల్యమానంగా వెలుగుతోంది. ఇప్పుడు ఏడాది ఉత్సవాల్లో భాగంగా వందేమాతరం పూర్తిరూపంలో ప్రతిధ్వనిస్తూ యువత మనసుల్లో సాంస్కృతిక జాతీయవాదాన్ని నింపుతుందనడంలో సందేహం లేదు. వందేమాతరం కేవలం గత వైభవ స్మరణం కారాదు. మనజాతిని మేల్కొలిపే ఉజ్జ్వల భవిష్యత్తుకు ప్రేరణగానూ తీసుకోవాలి. భారత ఆత్మను ఆవహించుకునే గీతంగా చూడాలి. ఘనమైన భారతదేశ సంస్కృతీ నాగరికతలపై మనకున్న అభిమానా లకు నిదర్శనమైన ఆ గీతస్ఫూర్తిని ఆచరణలోకి తీసుకురావడం మనందరి బాధ్యత. వందేమాతరం పారతంత్ర భారతదేశానికి తొలి మేల్కొలుపు. మొక్కవోని దీక్షను చాటిన స్వేచ్ఛా గీతమది. భారతదే శపు ఆత్మ నుంచి జనించిన ఈ గీతం అజరామజరంగా నిలుస్తుం ది. తరతరాలకు ఉత్తేజమిస్తుంది. భారతీయత అనే కోణం నుంచి మన చరిత్ర, సంస్కృతి, విలువలు, సంప్రదాయాలను వీక్షించి... నిరంతరం స్ఫూర్తి పొంది... సదా కార్యాచరణలో నిమగ్నం కావాలని ప్రబోధించే దివ్య గానంగా వందేమాతరం నిరంతర స్మరణ కావాలి. పాలకులు దీన్ని ప్రేరణగా తీసుకుని భారత పునరు జ్జీవానికి అంకితం కావాలి. కేవలం గీతాలాపనతో సరిపుచ్చక భారత ఉజ్వల భవిష్యత్‌కు ప్రేరణగా తీసుకోవాలి. దేశంముందు వందనం చేయడంతో పాటు, సంకల్ప సిద్ధి కోసం వందేమాతరం గీతాన్ని ఆలపించాలి. దేశీయంగా స్వయం సమృద్ధి సాధించేం దుకు నేటికీ ఇది ప్రేరణ మంత్రంగా నిలవాలని ఆశిద్దాం.

## ఔను..భారత్ పర్యటనకు వెళ్ళే ఆలోచన ఉంది

**మోడీ మంచి మిత్రుడు..వాణిజ్య చర్చలు సాగుతున్నాయి**

**నా ఒత్తిడితో రష్యా నంచి చమురు కొనుగోళ్లు ఆపారు**

**స్వయంగా ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్**



**న్యూఢిల్లీ,నవంబర్7:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది భారత్ పర్యటనకు రాబోతున్నారు. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా ప్రకటించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ మంచి మిత్రుడని చెప్పిన ట్రంప్.. భారత్‌తో వాణిజ్య చర్చలు అద్భుతంగా సాగుతున్నాయన్నారు. త్వరలో భారత్-అమెరికా వాణిజ్య చర్చలు కొలిక్కివస్తాయని ట్రంప్ తెలిపారు. భారత్‌లో పర్యటనకు సిద్ధమవు తున్నారు. వచ్చే ఏడాదిలో ఆయన పర్యటన ఉండే అవకాశం ఉంది. ఈ విషయంపై స్వయంగా హింట్ ఇచ్చిన ట్రంప్.. ప్రధాని మోదీ పై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్- అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రంప్ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. బరువు తగ్గించే మందుల ధరలను తగ్గించడానికి సంబంధించి కొత్త ఒప్పందాన్ని ట్రంప్ ప్రకటించారు. ఈ సందర్భంగా వైట్‌హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీతో వాణిజ్య చర్చలు చాలా బాగా జరుగుతున్నాయని తెలిపారు. రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోళ్లను భారీగా తగ్గించిందని కూడా ట్రంప్ ఈ సందర్భంగా తెలిపారు. ఇరు దేశాల వ్యాపార ఒప్పందాల నేపథ్యంలో తాను త్వరలో భారత్‌ను సందర్శిస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. భారత ప్రధాని మోదీ గొప్ప మిత్రుడని, మహానుభావుడని కీర్తించారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు భారత్ దాదాపు ఆపేసిందని, ఇది తన ఒత్తిడికి ఫలితమని కూడా ట్రంప్ అన్నారు. ఇలా ఉండగా, రష్యా నుంచి చమురు కొనుగోలు కారణంగా అమెరికా విధించిన 50 శాతం టారిఫ్‌ల నేపథ్యంలో రెండు దేశాలు మార్చి నుంచి ద్వైపాక్షిక వ్యాపార ఒప్పందం కోసం ఇప్పటికి ఐదు రౌండ్ల చర్చలు జరిపాయి. మా మధ్య చర్చలు జరుగుతున్నాయి. నేను అక్కడికి రావాలని ఆయన కోరుకుంటున్నారు. మేము దాన్ని పరిశీలిస్తున్నాం. నేను వెళ్తాను. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి' అని ట్రంప్ అన్నారు. ఈ క్రమంలోనే వచ్చే ఏడాది భారత్ లో పర్యటించాలని మీరు ప్లాన్ చేస్తున్నారా అని ఓ విలేకరి ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'అలా కావొచ్చు. అవును' అని పేర్కొన్నారు. కాగా.. ట్రంప్ పర్యటనపై వైట్‌హౌస్ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇదిలావుంటే ప్రముఖ ఊబకాయం మందుల ధరల తగ్గింపు లక్ష్యంగా పలు ఫార్మా కంపెనీలతో ట్రంప్ కీలక ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం గురించి వైట్‌హౌస్‌లో విలేకరులకు వివరిస్తుండగా.. అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ట్రంప్ పక్కన ఉన్న.. ఓ ఫార్మాస్యూటికల్ ఎగ్జిక్యూటివ్ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దీంతో కార్యక్రమానికి కొంతసేపు అంతరాయం కలిగింది. పడిపోయిన వ్యక్తి నోవో నార్డిస్క్ ఎగ్జిక్యూటివ్ గోర్డాన్ ÷రైడ్లేగా తెలుస్తోంది. ఈ సంఘటనపై వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలినా లీవిట్ మాట్లాడుతూ.. ఆయన స్పృహ తప్పారని వెల్లడించారు. వైట్‌హౌస్ వైద్యబృందం వెంటనే స్పందించి ఆయనకు చికిత్స అందించినట్లు తెలిపారు.

## టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ

**● తొలి ట్రిలియనీర్‌గా మస్క్ చరిత్ర సృష్టించే అవకాశం**



**న్యూయార్క్,నవంబర్7:** ప్రపంచంలో అత్యంత సంపన్నుల జాబితిలో ఎలాన్ మస్క్ తొలి స్థానంలో ఉన్నారు. ఆయన అపర కుబేరుడిగా నిలిచారు. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ మరో ఘనత సాధించేందుకు సిద్ధమవుతున్నారు. టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ ఇచ్చేందుకు కంపెనీ వాటాదారులు అంగీకరించారు. దీంతో త్వరలోనే ప్రపంచంలో తొలి ట్రిలియనీర్‌గా మస్క్ చరిత్ర సృష్టించే అవకాశాలు కన్పిస్తున్నాయి. టెస్లా ఇప్పటికే భారత్‌లోనూ అడుగిడింది. టెస్లా కార్లకు ఇక్కడా గిరాకీ ఏర్పడింది. దీనికితోడు ఎగిరే కార్లను ప్రవేశ పెడతానని అన్నారు. గురువారం టెస్లా (కంపెనీ వార్షిక సమావేశం జరిగింది. ఈ క్రమంలో మస్క్‌కు భారీ ప్యాకేజీ ఇచ్చేందుకు 75 శాతం మందికి పైగా షేర్ హోల్డర్స్ అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్యాకేజీ ప్రకటన వెలువడిన అనంతరం మస్క్ ఆనందంలో మునిగిపోయారు. ఈ క్రమంలో రోబోతో కలిసి వేదికపై డ్యాన్స్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. ఈ క్రమంలో మస్క్ మాట్లాడుతూ.. తనకు మద్దతుగా ఓట్లు వేసిన వాటాదారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ ప్రకటన నేపథ్యంలో టెస్లా షేర్లు పెరిగినట్లు రాయిటర్స్ పేర్కొంది. మస్క్ కనీసం ఏడున్నర సంవత్సరాలు టెస్లాలో ఉండేలా చూసుకోవడమే లక్ష్యంగా తాజా ప్యాకేజీని ప్రకటించినట్లు తెలుస్తోంది. సెప్టెంబరులో దీన్ని ప్రవేశపెట్టినప్పుడు టెస్లాలో మస్క్ వాటా 12 శాతంగా ఉంది. అది ఇప్పుడు 25 శాతానికి పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. అలా అయితే ఆయన వేతనం రోజుకు 237 మిలియన్ డాలర్లకు చేరుతుంది. ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద వేతన డీల్‌గా ఇది రికార్డు సృష్టించనుంది. మస్క్ ప్యాకేజీని పెంచే విషయంపై టెస్లా బోర్డు వాటాదారులకు కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది.

## పాక్ పత్రిక ది ఫ్రాంటియర్ కథనాలు

**● ఆగ్రహం వ్యక్తం చేసిన రష్యా**

**మాస్కో,నవంబర్7:** పాకిస్థాన్‌కు చెందిన పత్రికల తీరుపై మాస్కో మండిపడ్డది. వ్యతిరేక, అసత్య కథనాలు రాయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ది ఫ్రాంటియర్ పోస్టు అనే ఆంగ్ల భాషా దిన పత్రికపై రష్యా ఆగ్రహం వ్యక్తం చేసింది. మాస్కోకు వ్యతిరేకంగా ఈ పత్రిక కథనాలు ప్రచురిస్తోందని ఆరోపించింది. ఈ మేరకు పాక్‌లోని రష్యా రాయబార కార్యాలయం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది. ది ఫ్రాంటియర్‌లో రష్యన్ వ్యతిరేక కథనాలను మేం గమనించాం. ఈ పత్రికకు సంబంధించిన ప్రధాన కార్యాలయం వాషింగ్టన్‌లో ఉన్నందున దీన్ని పాకిస్థానీ అని పిలువలేము. పత్రిక తన సంపాదకీయంలో నిరంతరం రష్యా విదేశాంగ విధానం, నాయకత్వాన్ని విమర్శిస్తూ కథనాలు ప్రచురిస్తుందని పేర్కొంది. ఇతర దేశాల అజెండాపై కథనాలను ఎంపిక చేసే విషయంపై అమెరికనైజ్డ్ బృందం బాధ్యత వహిస్తుందని.. అది రష్యా విదేశాంగ విధానాలకు, అధ్యక్షుడు పుతిన్ విమర్శకులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించింది. తమ దేశానికి సానుకూలంగా ఉండే ఒక్క కథనం కూడా ఈ పత్రికలో రాలేదని పేర్కొంది. అఎ÷-గాన్ వార్తలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే ఈ వార్తా పత్రిక.. మాస్కో ఫార్మాట్ ఆఫ్ కన్సల్టేషన్స్‌ను పూర్తిగా విస్మరించడం గమనార్హం అని వెల్లడించింది. ఈ సందర్భంగా యూఎస్‌కు చెందిన ఫ్రాంటియర్ పత్రిక జర్నలిస్టులు.. రష్యా ఆర్థిక పతనం అంచున ఉన్న దుర్భల దేశంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించింది. తమ దేశ ఆర్థికవ్యవస్థను సమర్థించింది. ఏ దేశ చరిత్రలోనూ ఇంతకుముందు లేనివిధంగా.. బయట ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నా తమ ఆర్థికవ్యవస్థ స్థిరమైన పురోగతిలో ఉందని వెల్లడించింది. 2024లో రష్యా జీడీపీ 4.1 శాతం పెరిగిందని పేర్కొంది.



## కోరి తెచ్చుకున్న చావులా ఇవి



ఈ దేశంలో అనేకచోట్ల, అనేక సందర్భాల్లో జరిగే తొక్కిసలాటల్లో కేవలం పేదలే మరణిస్తున్నారు. ఆ తొక్కిసలాటలు కూడా పేదల మానసిక ఆవరణ చుట్టూ ఉన్న దారిద్ర్యం, అభద్రత, అజ్ఞానం, అసహాయత, ఉపాధిలేమి వంటి కారణాలే కాక, 'పక్కవాడిని తొక్కేసయినా దక్కించుకోవటమే విజయానికి మెట్లు' అన్న భావనలు పెంచి, పోషించే వ్యవస్థలూ దొంతర్లుగా పేరుకుపోయినందునే ఇవి జరుగుతున్నాయి. 'పుట్టినవాడు గిట్టకమాన'దన్న గీతాచార్యుడూ గిట్టక తప్పలేదు. కాకపోతే చావును కోరితెచ్చుకోరెవ్వరూ. యే ఉద్దేశంతో రాసేడోగానీ 'చావు కూడా పెళ్లిలాంటిదే' అని ఓ సినిమా కవి రాసేడు. చాలా చావులు పెళ్లిలాంటివి కానేకావు, చచ్చేచావులే. ఏ ధర్మాత్ముడో విసిరే చిల్లర నాణేలకోసం ఎగబడి, ఎగ ఊపిరొదిలిన చావులు, ఏ స్వాములోరి పాదధూళి కోసమో, పోటీపడి చచ్చే చావులు, ఏ అభిమాన నటుడి సినిమా కోసమో కొనప్రాణం కొట్టుకుచచ్చిన చావులు. ఆలయ ప్రహరీలు విరిగిపడి ఒరిగిన చావులు, పుణ్యస్నానాల చావులు, పుష్కరాల చావులు... కోరి తెచ్చుకున్న చావులా ఇవి భవంతుల నిర్మాణంలో కూలిన బతుకుల చావులు, నెత్తుటితో తడిసే రోడ్ల మీది చావులు, రోగాల, రొప్పుల చావులు, ఆసుపత్రి చావులు, ఆఖరికి కర్కోటక కారాగారాల దిక్కులేని చావులు... కోరి తెచ్చుకున్న చావులేనా ఇవి దేశానికిపుడు 'చావులమదుం' అన్న పేరు సరిపోతుంది .

# అక్టోబర్‌లో శ్రీవారి హుండీ ఆదాయం



**తిరుమల, నవంబర్ 7:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారిదర్శనం కోసం భారీగా భక్తులు తరలివస్తుంటారు. సెలవులు, వీకెండ్‌లలో అయితే ఆ సంఖ్య మరింత పెరుగుతుంది. గోవిందుడి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉంటారు. గంటల పాటు నిరీక్షణ అనంతరం శ్రీనివాసుడిని కనులారా వీక్షించి భక్తులు పునీతులవుతారు. అలాగే స్వామికి వెండి, బంగారు, నగదు రూపాల్లో కానుకలు సమర్పిస్తుంటారు. తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. ఇదిలా ఉండగా.. అక్టోబర్ మాసంలో శ్రీవారిని ఎంత మంది భక్తులు దర్శించుకున్నారనే వివరాలను టీటీడీ ప్రకటించింది. అలాగే లడ్డూల విక్రయం, హుండీ ఆదాయం వివరాలను కూడా టీటీడీ ఈవో అనిల్ కుమార్ సంఘాల్ వెల్లడించారు.తిరుమల శ్రీవారిని అక్టోబర్ నెలలో 22.77 లక్షల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఈవో తెలిపారు. అలాగే శ్రీవారికి హుండీ ద్వారా రూ.119.35 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. అక్టోబర్ మాసంలో 1.23 కోట్ల లడ్డూల విక్రయం జరిగిందని.. 34.20 లక్షల మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారని తెలిపారు. దాదాపు 8.31 లక్షల మంది భక్తులు స్వామి వారికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నట్లు టీటీడీ ఈవో తెలిపారు.గత పాలక మండలిలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని ఆయన అన్నారు. ఆళ్వార్ ట్యాంక్ నుంచి గోగర్భం వరకు టాయిలెట్లు ఇతర ఖర్చుల కోసం రూ.25 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అమరావతిలో శ్రీవారి ఆలయం పనులు పునః ప్రారంభించినట్లు చెప్పారు. టీటీడీ పరిధిలో ఉన్న అన్ని ఆలయాల్లో అన్నప్రసాద వితరణ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌కు వచ్చే విరాళంలో ఆలయ నిర్మాణాల కోసం రూ.750 కోట్లు కేటాయించామని తెలిపారు. ఈనెల (నవంబర్) 17 నుంచి 25 వరకు తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలు సజావుగా సాగేలా అన్ని విధాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శ్రీవారి భక్తులకు 10వ రోజున వైకుంఠ ద్వారా దర్శనం కల్పిస్తామని అన్నారు. టికెట్లు ఎలా ఇవ్వాలి అనే అంశం గురించి పరిశీలిస్తున్నామన్నారు. వైకుంఠ ద్వారా దర్శనం టోకెన్లు ఎప్పుడు అందిస్తామనే విషయాన్ని మీడియా ద్వారా వెల్లడిస్తామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పేర్కొన్నారు.

## పరకామణి కేసులో దోషులు జైలుకెళ్లక తప్పదు



**విజయవాడ, నవంబరు7 :** పరకామణి కేసు పై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పరకామణి విషయంలో దోషులు జైలుకెళ్లక తప్పదని హెచ్చరించారు. దొంగను దాతగా చేశారని. దొంగతనాన్ని కానుకగా మార్చారని ఆరోపించారు. ఇప్పుడు కరుణాకర్ రెడ్డి అండ్ కో నీతిమంతుల్లాగా మాట్లాడుతున్నారని విమర్శించారు. శుక్రవారం విజయవాడ వేదికగా మీడియాతో మాట్లాడారు భానుప్రకాష్ రెడ్డి.పరకామణి విషయంలో దొంగలను తీసుకెళ్లి లోకాయుక్తాలో కరుణాకర్ రెడ్డి ఎలా రాజీ చేస్తారని ప్రశ్నించారు. శ్రీనివాసుడు ఉగ్ర నరసింహుడు అయ్యారని.. తన ఖజానాను దోచుకున్న కరుణాకర్ రెడ్డి అండ్ కోని శ్రీవారు ఖచ్చితంగా శిక్షిస్తారని వార్నింగ్ ఇచ్చారు భానుప్రకాష్ రెడ్డి.కరుణాకర్ రెడ్డి అండ్ కో పరకామణి కేసు విషయంలో సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. దమ్ముంటే కరుణాకర్ రెడ్డి అండ్ కో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఆరోజు పరకామణి విషయంలో తీర్మానాలు చేస్తూ సంతకాలు చేసింది కరుణాకర్ రెడ్డి కాదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పరకామణి చాలా సున్నితమైన అంశమని.. భక్తులు కరుణాకర్ రెడ్డి చెప్పే అబద్దాలని నమ్మొద్దని సూచించారు. వడ్డీకాసుల వాడు... వడ్డీతో సహా... కరుణాకర్ రెడ్డి అండ్ కోకు చెల్లించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని భానుప్రకాష్ రెడ్డి హెచ్చరించారు.

## ప్రజల్ని మోసం చేయడం.. జగన్‌కు లెక్కేకాదు



**ప్రకాశం:** వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని 2026 లోపు పూర్తి చేస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి 1996లో సీఎం చంద్రబాబు భూమి పూజ చేశారని గుర్తు చేశారు. 30 ఏళ్ళుగా వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కొనసాగటంపై చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రతి 15 రోజులకోసారి చంద్రబాబు ప్రాజెక్టు నిర్మాణంపై రివ్యూ చేస్తున్నారని పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు పగలు, రాత్రి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు.వెలిగొండ నిర్మాణం పూర్తి కాకుండానే గత ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్ ప్రాజెక్టును ప్రారంభించారని మంత్రి రామానాయుడు ఆరోపించారు. తల్లిని, చెల్లిని మోసం చేసిన జగన్‌కు ప్రకాశం జిల్లా ప్రజల్ని మోసం చెయ్యడం లెక్కకాదని ఆరోపించారు. జగన్ చర్యలు హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. జగన్ మానసిక పరిస్థితి విచిత్రంగా ఉందని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో నిర్వాసితులకు ఒక్కరూ పాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. హంద్రీనివా రాయలసీమకి జీవనాడి అని స్పష్టం చేశారు. 2025లోనే హంద్రీనివా ప్రాజెక్టు పూర్తి చేశామని మంత్రి రామానాయుడు ధీమా వ్యక్తం చేశారు.

## ఏపీఐఐసీ బోర్డు డైరెక్టర్లను నియమించిన ఏపీ సర్కార్



**అమరావతి, నవంబర్ 7:** ఏపీలో పెట్టుబడుల కోసం విశాఖ వేదికగా భాగస్వామ్య సదస్సు నిర్వహించనున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఐఐసీ)లో బోర్డు డైరెక్టర్లను నియమించింది. ఈ మేరకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి 15 మంది సభ్యులను బోర్డు డైరెక్టర్లుగా నియమించినట్లు ఉత్తర్వుల్లో ఎన్.యువరాజ్ పేర్కొన్నారు. ఈ 15 మంది రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారని తెలిపారు. ఈ మేరకు సంబంధిత కార్యాచరణ చేపట్టాలని ఏపీఐఐసీ ఎండీకి ఆదేశాలు జారీ చేశారు.

# ఆలూరులో వైసీపీకి షాక్ బీజేపీలో భారీగా చేరికలు



**విజయవాడ, నవంబర్ 7:** ఏపీలో వైసీపీ అధికారం కోల్పోయాక ఆ పార్టీకి ఎన్నో ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. 11 సీట్లు మాత్రమే ఇచ్చి వైసీపీకి ప్రజలు పెద్ద షాకే ఇచ్చారు. ఇక వైసీపీ నేతలు కూడా జగన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. సాధారణ ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి తర్వాత నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే జగన్‌కు అత్యంత సన్నిహితులు, ముఖ్య నేతలతో పాటు ఎంపీలు, కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, కిందస్థాయి నేతలు అనేక మంది వైసీపీకి గుడ్‌బై చెప్పేసి వివిధ పార్టీలలో చేరిపోయారు. వైసీపీని వీడే వారి సంఖ్య ఇంకా పెరుగుతూనే ఉంది. తాజాగా ఆలూరులో పలువురు నేతలు వైసీపీకి పెద్ద షాక్ ఇచ్చారు. ఆలూరు నియోజకవర్గంలో జడ్పీటీసీ, పలువురు సర్పంచ్‌లు.. వైసీపీకి రాజీనామా చేసి బీజేపీ పార్టీ కండువా కప్పుకున్నారు. (శుక్రవారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్.. వారందరికీ కాషాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆలూరు నియోజకవర్గం నుంచి కమలమ్మ నేతృత్వంలో జడ్పీటీసీ సభ్యులు శేఖర్, పలువురు సర్పంచ్‌లు, వైసీపీ సీనియర్ నేతలు బీజేపీలో చేరారు. విజయవాడకు చెందిన బీసీ సంఘాల నాయకులు లాకా వెంగళరావు యాదవ్, నాగుల్ మీరా, యలమందలరావు బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. ఆలూరు నియోజకవర్గం నుంచి జడ్పీటీసీ, ఎంపీటీసీ, సభ్యులు, పలువురు సర్పంచ్‌లు, వైసీపీ సీనియర్ నాయకులు బీజేపీలో చేరడం శుభపరిణా మమన్నారు. భారత్ మాతాకి జై అనే నినాదంతో పని చేసే పార్టీ బీజేపీ అని చెప్పుకొచ్చారు. ఏపీలో అమలవుతున్న అన్ని పథకాలకు ప్రధాని మోదీ సహకారం ఉందన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకారం అందిస్తుందని వెల్లడించారు. మనమంతా మన దేశం కోసం, మన రాష్ట్రం కోసం , మన ప్రజల కోసం పని చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పేర్కొన్నారు.

# శ్రీచరణికి ప్రభుత్వ నజరానా పై క్రీడాశాఖ మంత్రి స్పందన



**అమరావతి, నవంబర్ 7:** వరల్డ్ కప్ గెలిచిన మహిళా క్రికెట్ జట్టు సభ్యురాలు శ్రీచరణికిరాష్ట్ర ప్రభుత్వం ఘనంగా వరాలు ఇవ్వండపై రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ క్రీడా ప్రతిభకు గుర్తింపుగా శ్రీచరణికి రూ.2.5 కోట్ల నగదు పురస్కారం, కడప జిల్లా స్వగ్రామంలో ఇంటి స్థలం కేటాయించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పుకొచ్చారు. శ్రీచరణికి గ్రూప్-1 ఉద్యోగం ప్రకటిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం ఆదర్శనీయమని అన్నారు. క్రీడాకారుల ప్రతిభను గౌరవించే సీఎంకు మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.క్రీడా రంగం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రాత్మకమైనవి అని అన్నారు. యువ క్రీడాకారులకు ప్రోత్సాహకంగా తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్ తరాలకు ఆదర్శమని తెలిపారు. శ్రీచరణి విజయంతో ఆంధ్రప్రదేశ్ క్రీడా రంగంలో కొత్త చరిత్ర మొదలైందన్నారు. క్రీడాకారుల కలలను సాకారం చేస్తున్న సీఎం, మంత్రి లోకేష్ దూరదృష్టి ప్రశంసనీయమైందని కొనియాడారు. శ్రీచరణి విజయంతో ఆంధ్రప్రదేశ్ పేరు అంతర్జాతీయ వేదికపై మార్మోగిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.కాగా.. ఈరోజు ఉదయం ఇండియన్ ఉమెన్ క్రికెటర్ శ్రీచరణి, మాజీ కెప్టెన్ మిథాలి రాజ్ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. సీఎం క్యాంపు ఆఫీసుకు వచ్చిన ఇరువురిని మంత్రి లోకేష్ స్వాగతించారు. ఆపై ముఖ్యమంత్రిని కలిసిన శ్రీచరణి.. వరల్డ్ కప్ విజయంపై మాట్లాడారు. అంతకు ముందు గన్నవరం ఎయిర్‌పోర్టులో శ్రీచరణికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఘన స్వాగతం పలికారు.

# నవంబర్ 14 లోగా వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలన్న కోర్టు



**అమరావతి, నవంబర్ 7:** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల లండన్ పర్యటనకు వెళ్లి వచ్చిన సంగతి తెలిసిందే. అక్రమాస్తుల కేసులో బెయిల్ మీద ఉన్న వైఎస్ జగన్.. లండన్ పర్యటన కోసం నాంపల్లి సీబీఐ కోర్టు నుంచి అనుమతి తీసుకుని ఈ పర్యటనకు వెళ్లి వచ్చారు. లండన్‌లో ఉన్న పెద్ద కుమార్తెను చూడటం కోసం వైఎస్ జగన్ లండన్ పర్యటనకు వెళ్లగా.. సీబీఐ కోర్టు కొన్ని షరతులతో అనుమతి ఇచ్చింది. ఇందులో భాగంగానే లండన్ పర్యటన పూర్తి చేసుకుని వచ్చిన వెంటనే కోర్టు ఎదుట హాజరు కావాలంటూ సీబీఐ కోర్టు వైఎస్ జగన్‌కు సూచించింది. నవంబర్ 14వ తేదీలోపు తమ ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ సీబీఐ కోర్టులో మెమో దాఖలు చేశారు. కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరుకావాలనే ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని అందులో కోరారు.వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ కోర్టు విధించిన గడువు పూర్తి కావస్తున్న నేపథ్యంలో.. వైఎస్ జగన్ కోర్టులో ఈ మెమో దాఖలు చేశారు. వ్యక్తిగత హాజరును మినహాయించాలని మెమోలో కోరారు. ఈ కేసులో తన తరుపున న్యాయవాది హాజరయ్యేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. అలాగే తాను కోర్టు ముందు హాజరు కావాలంటే రాష్ట్ర యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్న జగన్.. ఇది యంత్రాంగానికి భారమని అభిప్రాయపడ్డారు.ఈ విషయాలను పరిశీలించాలని మెమోలో కోరారు. ఒకవేళ తప్పనిసరిగా కోర్టులో హాజరుకావాలంటే తాను వచ్చేందుకు సిద్ధమేనని తెలిపారు. కోర్టు అనుమతితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యేందుకు తనకు ఇబ్బంది లేదని మెమోలో వైఎస్ జగన్ పేర్కొన్నారు. వ్యక్తిగత హాజరు మినహాయింపు కోరుతూ వైఎస్ జగన్ దాఖలు చేసిన మెమో సీబీఐ కోర్టు పరిశీలనలో ఉంది. కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందనేదీ తెలియాల్సి ఉంది.తండ్రేమో లండన్.. కొడుకేమో క్రికెట్ చూడ్డానికి.. జగన్ సెటైర్లుమరోవైపు వైఎస్ జగన్ లండన్ పర్యటన కోసం కోర్టు కొన్ని షరతులు విధించింది. పర్యటన వివరాలు తెలియజేయటంతో పాటుగా , ఫోన్ నంబరు, ఈ-మెయిల్ వివరాలు సమర్పించాలని ఆదేశించింది. అయితే జగన్ లండన్ పర్యటన సమయంలో సొంత ఫోన్ నంబర్ ఇవ్వలేదంటూ సీబీఐ ఇటీవల పిటిషన్ వేసింది. జగన్ ఇచ్చిన ఫోన్ నంబర్ పనిచేయలేదని.. మూడుసార్లు ఫోన్ చేసినా పనిచేయలేదని పిటిషన్ వేసింది. ఉద్దేశపూర్వకంగా పని చేయని ఫోన్ నంబర్ ఇచ్చి.. బెయిల్ నిబంధనలు ఉల్లంఘించిన వైఎస్ జగన్‌కు, మరోసారి విదేశీ పర్యటనలకు అనుమతి ఇవ్వొద్దంటూ సీబీఐ పిటిషన్ వేసింది.అయితే వైఎస్ జగన్ అసలు ఫోన్ వాడరని ఈ పిటిషన్ విచారణ సందర్భంగా ఆయన తరుపు న్యాయవాదులు వాదించారు. జగన్ తన సిబ్బంది ఫోన్ నంబర్లు ఇస్తారని.. గతంలోనూ ఇలాగే ఇచ్చారని కోర్టుకు తెలిపారు. ఇరువర్గాల వాదనలను విన్న సీబీఐ కోర్టు.. సీబీఐ దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేస్తూ ఇటీవల నిర్ణయం తీసుకుంది.

# జగన్‌కు ఇచ్చి పడేసిన మంత్రి పార్థసారథి




**అమరావతి, నవంబర్ 7:** వైఎస్ జగన్‌పై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ ప్రభుత్వ హయాంలో క్రెడిట్ చోరీ తప్ప ఆయన చేసిందేమీ లేదంటూ ఎద్దేవా చేశారు. ఆయన పాలనంతా దోపిడీ, విధ్వంసమే ధ్యేయంగా సాగిందన్నారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి పార్థసారథి.. జగన్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు.మొంథా తుపాను వేగం కంటే చంద్రబాబు ప్రభుత్వం వేగంగా స్పందించి.. క్షేత్ర స్థాయిలో యంత్రాంగాన్ని నడిపించిందన్నారు మంత్రి. కానీ, ఇవేవీ కనిపించని జగన్.. అబద్ధాలు ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. గత ఐదేళ్లలో జగన్ చేసిందంతా క్రెడిట్ చోరీనే అని విమర్శించారు. ప్రభుత్వంలోకి రావడమే ఆలస్యం.. విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడ్డాడని. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని జగన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు మంత్రి పార్థసారథి. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోవడానికి జగన్ చేసిన మోసాలు, విధ్వంసమే కారణమన్నారు.జగన్ ప్రభుత్వం హయాంలో అమ్మఒడి ద్వారా ప్రతి పిల్లవాడిని చదివిస్తానని చెప్పి.. ఇంటికి ఒకరికే ఇచ్చి మోసం చేశారన్నారు. కానీ, టీడీపీ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్నట్లు మంత్రి చెప్పారు. 67 లక్షల మంది విద్యార్థులకు ఇంటర్ వరకు రూ. 10,090 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారాయన. జగన్ ప్రభుత్వంలో చిక్కి, కోడిగుడ్ల పంపిణీలో రూ. 200 కోట్ల అవినీతి జరిగిందని, దీనిపై వారు సిగ్గుపడాలన్నారు. రైతు భరోసా రూ. 14 వేలు ఇస్తామని చెప్పిన జగన్.. కేవలం రూ. 7,500 మాత్రమే ఇచ్చారని విమర్శించారు. కానీ, తమ ప్రభుత్వం వచ్చాక అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 20 వేలు రెండు విడతలుగా రైతులకు ఇస్తున్నామని చెప్పారు మంత్రి పార్థసారథి.ఇక పెట్టుబడులు రాబట్టే విషయంలోనూ కూటమి సర్కార్ అద్భుతంగా పని చేస్తోందన్నారు మంత్రి. ఇప్పటికే రూ. 7.68 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయని చెప్పారు. 2027-28 నాటికి 7.20 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. జగన్ హాయంలో పెట్టుబడులు రాలేదన్న మంత్రి పార్థసారథి.. 'మీ క్రెడిట్ మాకు వద్దు.. మీరే జాగ్రత్తగా ఉంచుకోండి. కానీ, అబద్ధాలు మానండి' అంటూ హితవు చెప్పారు.

# ఉనికి కోల్పోతానన్న భయంతోనే అసత్యాలు



**ప్రకాశం, నవంబర్ 7:** మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌కు రైతుల మీద ప్రత్యేకమైన ప్రేమ పుట్టుకొచ్చిం దంటూ ఎద్దేవా చేశారు. జగన్ అధికారంలో ఉన్న సమయంలో ఏ ఒక్క రైతును కూడా పరామర్శించ లేదని గుర్తుచేశారు. మొంథా తుఫానును ఎదుర్కొనేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు పని చేశారని తెలిపారు. తుఫాను సమయంలో ప్రభుత్వం బాగా పని చేసిందని ప్రతి ఒక్కరూ మాట్లాడుతున్నారనన్నారు.ఉనికి కోల్పోతానన్న భయంతో జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ప్రతిపక్ష నేత అర్హత కూడా జగన్ సంపాదించుకోలేక పోయారంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం పని చేయకపోతే జగన్ అసెంబ్లీకి వచ్చి చర్చించాలని అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఏం చేశారో... కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందో అసెంబ్లీలో చర్చిస్తే ప్రజలకు తెలుస్తుందని మంత్రి చెప్పుకొచ్చారు.జగన్ పార్టీలో గెలిచిన పది మంది ఎమ్మెల్యేలను ప్రజలు కూడా మర్చిపోయారని అన్నారు. కొత్త జిల్లాలు, కొత్త రెవిన్యూ డివిజన్‌లు ఏర్పాటుపై మంత్రి వర్గ ఉప సంఘం పని చేస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జిల్లాల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకుంటారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

శనివారం,
నవంబర్ 08, 2025

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక



# వీధి కుక్కల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**ఢిల్లీ:** వీధి కుక్కల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రహదారులపైకి కుక్కలు, పశువులు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని పేర్కొంది. డ్రైవ్ అమలుపై 8 వారాల్లో స్టేటస్ రిపోర్టు అందజేయాలని ఆదేశించింది. స్కూల్స్, బస్టాండ్, రైల్వేస్టేషన్, ఆస్పత్రుల్లోకి.. కుక్కలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. వీధి కుక్కల నిర్వహణపై అమికస్ క్యూరీ నివేదికను అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. నివేదిక అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలు అఫిడవిట్ దాఖలు చేయకుంటే చర్యలు తప్పవని సుప్రీంకోర్టు హెచ్చరించింది.గత విచారణలో ప్రభుత్వ భవనాల పరిసరాల్లో కుక్కలకు ఆహారం పెట్టే వ్యవహారాన్ని నియంత్రించేందుకు మార్గదర్శకాలు జారీ చేస్తామని కోర్టు సూచించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఇవాళ విచారణ చేపట్టిన ధర్మాసనం వీధి కుక్కల కేసులో జస్టిస్ విక్రం నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజారియా ఆదేశాలు వెలువరించారు. ఈ విచారణలో పశువుల సంక్షేమ ఇంప్లీడ్ చేయడంతో పాటు, కుక్కల దాడులకు గురైన బాధితుల దరఖాస్తులకు అనుమతి ఇచ్చిందిఅమికస్ క్యూరీ నివేదికలో పేర్కొన్న విషయాలు కోర్టు



ఆదేశాల్లో భాగంగా పరిగణించబడతాయని సుప్రీం పేర్కొంది. అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలు నివేదికలో గుర్తించిన లోపాలను సరిచేయడానికి తీసుకున్న చర్యల వివరాలతో సమగ్ర అఫిడవిట్ దాఖలు చేయాలని సూచించింది. అలాగే.. రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీం కోర్టు పునరుద్ఘాటించింది. అన్ని రాష్ట్రాల నోడల్ అధికారులకు జాతీయ రహదారులు, హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలు మీద కనిపించే నిరాశ్రయ జంతువులను తొలగించాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ఈ కార్యక్రమం కోసం జాయింట్ కోఆర్డినేటెడ్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించింది. రహదారుల నుంచి తరలించిన పశువులు, కుక్కలకు అవసరమైన సంరక్షణాన్ని అందించాలని తెలిపింది. రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలు ఆదేశాల అమలుపై కచ్చితమైన బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆదేశాలను అమలు చేయడంలో విఫలమైతే సంబంధిత అధికారులపై వ్యక్తిగత చర్యలు తీసుకోబడుతాయని సుప్రీంకోర్టు హెచ్చరించింది. 8 వారాల్లోగా అమలు విధానం, చర్యలపై స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించింది.

# ట్రంప్ వ్యాఖ్యలపై 'హౌడీ మోదీ' స్పందనేది

**న్యూ ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్రమోదీపై కాంగ్రెస్ పార్టీ మరోసారి విమర్శలు గుప్పించింది. భారత్ - పాక్ యుద్ధాన్ని తానే ఆపానని, రష్యా నుంచి చమురు కొనుగోలును భారత్ చాలా వరకు తగ్గించిందని ట్రంప్ తాజాగా మరోసారి చేసిన వ్యాఖ్యలపై హస్తం పార్టీ మండిపడింది. ఈ కామెంట్స్‌పై 'హౌడీ మోదీ' స్పం దన ఏమిటని ప్రశ్నించింది. శుక్రవారం రోజు ఈమేరకు కాంగ్రె స్ జాతీయ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ చెప్పుకోవడం ఇది 59వసారి"భారత సైన్యం ఆపరేషన్ సిందూర్‌ను తానే ఆపానని మళ్లీమళ్లీ ట్రంప్ చెప్పుకుంటున్నారు. వాణిజ్యం, సుంకాల అంశాన్ని ప్రస్తావించి 24 గంటల్లోగా ఈ సైనిక ఘర్ష ణను ఆపానని ట్రంప్ అంటున్నారు. ఈ విషయాన్ని మీడియా ఎదుట ట్రంప్ చెప్పుకోవడం ఇది 59వసారి. ప్రధాని మోదీతో మాట్లాడానని ట్రంప్ అంటుంటే, ట్రంప్‌ను భారత పర్యటనకు రమ్మని మోదీ కోరుతున్నారు. వచ్చే సంవత్సరం ఆరంభంలోనే భారత పర్యటనకు ట్రంప్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ మొత్తం వ్యవహారం గురించి హౌడీ మోదీ ఏం చెప్పదలిచారు ? " అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.సుంకాల అస్త్రంతో భారత్-పాక్ యుద్ధం ఆపాను : ట్రంప్‌తాజాగా వాషింగ్టన్‌లోని ఓవల్ ఆఫీసులో మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఆపిన 8 యుద్ధాల్లో, ఐదు నుంచి ఆరు యుద్ధాలు కేవలం సుంకాల వల్లే ఆగాయన్నారు. ఉదాహరణకు అణ్వస్త్ర దేశాలైన భారత్-పాక్ సైనిక ఘర్షణకు



దిగి 8 యుద్ధ విమానా లను కూల్చుకున్నాయని తెలిపారు. తన మాట విని యుద్ధాన్ని ఆపకుంటే సుంకాలను విధిస్తానని ఆ రెండు దేశాలను హెచ్చరి ంచినట్లు ట్రంప్ చెప్పారు. దీంతో భారత్-పాక్‌లు కలిసి యుద ్ధాన్ని ఆపాయన్నారు.ఒకవేళ సుంకాల అస్త్రమే తన చేతిలో లేకు ంటే, ఆ యుద్ధాన్ని 24 గంటల్లోగా ఆపగలిగే వాడిని కాదన్నారు. సుంకాలను గొప్ప జాతీయ రక్షణ కవచంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు. భారత్‌తో సంప్రదింపులు సవ్యం గానే ముందుకు సాగుతున్నాయని, వచ్చే సంవత్సరం తాను భా ాత్‌లో పర్యటిస్తానని ఆయన వెల్లడించారు. తాను చెప్పింది విని, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ప్రధాని మోదీ చాలావరకు తగ్గించారని తెలిపారు. భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందం దిశగానూ పురోగతి కనిపిస్తోందన్నారు. మోదీ తన స్నేహితుడని, తనను భారత్‌కు రావాలని కోరుతున్నారని ట్రంప్ చెప్పారు. మోదీ గొప్ప వ్యక్తి అని, తప్పకుండా భారత్‌కు వెళ్తానని ఆయన పేర్కొన్నారు.2026లో 'క్వాడ్' సదస్సుకు ట్రంప్ అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్‌లతో కూడిన 'క్వాడ్' కూటమి సదస్సు 2026 సంవత్సరంలో భారత్‌లోని న్యూఢిల్లీ వేదికగా జరగనుంది. దీని నిర్వహణ తేదీలు ఖరారు కావాల్సి ఉంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు ట్రంప్ భారత్‌కు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఆపరేషన్ సిందూర్‌తో భారత్ తడాఖాఈ సంవత్సరం ఏప్రిల్ 22న జమ్మూకశ్మీరులోని పహల్గాంలో పాక్ ఉగ్రవాదుల దాడిలో 22 మంది భారతీయులు చనిపోయారు. దీనికి ప్రతిగా మే 7న భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లలోని ఉగ్రవాద స్థావరాలపై భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో ఎంతోమంది పాక్ ఉగ్రవాదులు హతమయ్యారు.భారత విమానాలు పాకిస్థాన్‌లోకి చొరబడి విరుచుకుపడ్డాయి. భారత క్షిపణులు పాకిస్థాన్‌లోని వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాయి. ఈనేపథ్యంలో మే 10న భారత్ - పాక్‌లు యుద్ధాన్ని ఆపేయాలని నిర్ణయించాయి. పాక్ విన్నపం మేరకే యుద్ధాన్ని ఆపామని భారత్ అంటోంది. తాను వార్నింగ్ ఇచ్చినందు వల్లే భారత్-పాక్‌లు యుద్ధాన్ని ఆపాయని ట్రంప్ చెప్పుకుంటున్నారు.

# పట్టాలెక్కనున్న నాలుగు వందే భారత్ రైళ్లు

**న్యూ ఢిల్లీ :** భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చి వందే భారత్ రైళ్లు ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో దూసుకెళు న్నాయి. రేపటి నుంచి మరో నాలుగు రైళ్లు పట్టాలెక్కబోతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించనున్నారు. ప్రధాని శుక్రవారం వారణాసిలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఉదయం 8.15 గంటలకు నాలుగు వందే భారత్ రైళ్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారు. ఈ రైళ్లు వారణాసి-ఖజురహో, లక్నో-సహరాన్‌పూర్, ఫిరోజ్‌పూర్-ఢిల్లీ, ఎర్నాకులం-బెంగళూరు మార్గాల్లో రాకపో కలు సాగిస్తాయి. వేగవంతమైన ప్రయాణం, మెరుగైన కనెక్టివిటీని ఈ రైళ్లు పెంచుతాయని రైల్వేశాఖ తెలిపింది. గోరఖ్‌పూర్‌లోని నార్త్ ఈస్టర్న్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ పంకజ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఆయా నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడంతో పాటు పర్యాటకం, వాణిజ్యాన్ని పెంచుతాయన్నారు. బనారస్



ఖజురహో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ భారత్ రైలు.. ప్రస్తుతం నడుస్తున్న ప్రత్యేక రైళ్లతో పోలిస్తే సుమారు 2.40 గంటల సమయం ఆదా అవుతుంది. ప్రయాణ సమయం తగ్గించడంతో పాటు మతపరమైన, సాంస్కృతిక పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుందని, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన ఖజురహోకు ప్రయాణాలను మరింత సౌకర్యవంతంగా చేస్తుందని రైల్వే అధికారులు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ దాదాపు 7 గంటల 45 నిమిషాల్లో తన ప్రయాణాన్ని పూర్తి చేస్తుంది. ప్రయాణ సమయాన్ని దాదాపు గంట పాటు తగ్గిస్తుంది. ఈ రైలు లక్నో, సీతాపూర్, షాజహాన్‌పూర్, బరేలీ, మొరాదాబాద్, బిజ్నోర్, సహరన్‌పూర్ ప్రయాణికులకు ప్రయోజనకరంగా ఉంటుంది.ఫిరోజ్‌పూర్ నుంచి ఢిల్లీకి వందే భారత్ కేవలం 6.40 గంటల్లోనే చేరుకుంటుంది. బటిండా, పాటియాలా మధ్య కనెక్టివిటీని బలోపేతం చేస్తుంది. ఈ రైలు వాణిజ్యం, పర్యాటకం, ఉపాధి అవకాశాలను పెంచుతుందని, సరిహద్దు ప్రాంతాల సామాజిక-ఆర్థిక అభివృద్ధికి సహాయపడుతుంది.

# బీజేపీ, ఈసీ కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నాయి

**ఢిల్లీ:** బీజేపీ, ఈసీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. ఓట్ల చోరీపై ఇప్పటివరకు బీజేపీ, ఈసీ స్పందించలేదని తెలిపారు. ఓట్ల చోరీతోనే నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారని ఆరోపించారు. ఓట్ల చోరీపై తమ దగ్గర చాలా సమాచారం ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. హరియాణాలో హెూల్‌సేల్‌గా ఓట్ల చోరీ జరిగిందని పేర్కొన్నారు. బిహార్‌లో కూడా ఇదే ఘటన పునరావృతం కాబోతోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హరియాణా, గుజరాత్‌లోనూ ఇదే జరిగిందని వివరించారు. ఓట్ల చోరీపై బీజేపీ ఆత్మరక్షణలో పడిందే తప్ప వ్యతిరేకించట్లేదని చెప్పారు. బీజేపీ, ఈసీ కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ మండిపడ్డారు. అయితే.. బీజేపీ, ఈసీపై గతంలో కూడా రాహుల్ గాంధీ విమర్శలు చేసిన విషయం



తెలిసిందే. గత ఏడాది హరియాణాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని వాటిద్వారా అక్కడి ఎన్నికను చోరీచేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఇది ఆపరేషన్ సర్కార్ చోరీ అని విమర్శించారు. ఒక బ్రెజిల్ మోడల్ ఫొటోతో 22 నకిలీ ఓట్లు సృష్టించినా ఈసీఐ ఎందుకు కనిపెట్టలేకపోయిందని ప్రశ్నించారు. ఒకే ఇంట్లో 501 మంది ఓటర్లు ఉన్నట్లు చూపినా గుర్తించలేకపోయారన్నారు. బిహార్‌లోనూ ఇలా ఓట్ల చోరీ జరిగే ప్రమాదం లేకపోలేదని రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు.మరోవైపు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తిప్పికొట్టింది. హరియాణాలో ఎన్నికలకు ముందు ఓటరు జాబితాపై అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా, ఇప్పుడు అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని మండిపడింది. అవన్నీ అవాస్తవాలని తిప్పికొట్టింది. రాహుల్ ఆరోపణలను ఈసీ కూడా ఖండించింది. జాబితాలపై ఎలాంటి అభ్యంతరాలు రాలేదని ఈసీ స్పష్టం చేసింది.

# మీరు ప్రశాంతంగా రిటైర్ కాలేరు

**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఓవైపు జరుగుతుండగా మరోవైపు రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఓట్ల చోరీ అంశంపై కాంగ్రెస్ ఎడతెరిపి లేకుండా విమర్శలు గుప్పిస్తున్న తరుణంలో తాజాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ మరింత ఘాటు వ్యాఖ్యలు చేశారు. రీగాలో శుక్రవారం నాడు జరిగిన ర్యాలీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను, ఇద్దరు ఈసీ అధికారులను నేరుగా టార్గెట్ చేశారు. ఎన్నికల అధికారులకు సూటి హెచ్చరికఎన్నికల అధికారులను స్టేజిపై నుంచే ప్రియాంక నేరుగా హెచ్చరిస్తూ.. 'జ్ఞానేశ్ కుమార్.. మీరు ప్రశాంతంగా రిటైర్ అవుతారని అనుకుంటున్నారేమో.. అది జరగదు. జ్ఞానేశ్ కుమార్ పేరును మరిచిపోవద్దని ప్రజలకు చెప్పదలచుకున్నాను' అని అన్నారు. జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఇద్దరు ఈసీలు ఎస్ఎస్ సంధు, వివేక్ జోషి పేర్లను కూడా గుర్తుపెట్టుకోవాలని ప్రియాంక ఈ సభలో ప్రజలను కోరారు. ఈ సందర్భంగా 'చోర్ చోర్' అంటూ ప్రియాంక మద్దతుదారులు నినాదాలు చేయడం కనిపించింది.



హరియాణా ఎన్నికల్లో ఓట్ల అవకతవకలకు పాల్పడ్డారని, ప్రజలు తమకు జరిగిన మోసాన్ని మరిచిపోరని ప్రియాంక అన్నారు. ఇందులో ప్రమేయమున్న జ్ఞానేశ్ కుమార్, ఎస్ఎస్ సంధు, వివేక్ జోషిలు ప్రశాంతంగా రిటైర్ అవుతామని అనుకుంటే పొరపడినట్లేనని పేర్కొన్నారు. దీనికి ముందు రాహుల్ గాంధీ సైతం ఎన్నికల కమిషన్‌ను టార్గెట్ చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో 25 లక్షల నకిలీ ఓట్లతో ఎన్నికల ఫలితాలను తారుమారు చేశారని ఆరోపించారు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్ మద్దతుదారుల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారని, తన మాటలు 100 శాతం నిజమని అన్నారు. కాగా, ప్రియాంక గాంధీ వ్యాఖ్యలపై రాజకీయ ప్రత్యర్థుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల ప్రక్రియ జరుగుతుండగా ఎన్నికల అధికారులను బెదిరించడంలో ఔచిత్యాన్ని ప్రశ్నిస్తున్నారు. రాజకీయ ప్రసంగాల పరిధి ఏమేరకు ఉండవచ్చనే దానిపై చర్చ సైతం జరుగుతోంది. రెండు విడతల బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా 121 నియోజకవర్గాల్లో గురువారంనాడు తొలి విడత పోలింగ్ జరుగగా, రెండో విడత పోలింగ్ 122 నియోజకవర్గాల్లో నవంబర్ 11న జరగాల్సి ఉంది. నవంబర్ 14న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

# సైబర్ మోసానికి బలైన ఎంపీ



**ఢిల్లీ:** దేశంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. సొమ్ము కాజేసేందుకు నేరగాళ్లు కొత్త కొత్త దారులను వెతుక్కుంటున్నారు. సామాన్యులతోపాటూ సెలబ్రిటీలు కూడీ వీరి ఉచ్చులో పడి రూ.లక్షలు పోగొట్టుకుంటున్నారు. తాజాగా ఓ ఎంపీ సైబర్ మోసానికి బలయ్యారు. ఆయన బ్యాంక్ అకౌంట్ నుంచి నేరగాళ్లు ఏకంగా రూ.50లక్షలు వరకూ కాజేశారు.తృణమూల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, నాలుగుసార్లు లోక్‌సభ ఎంపీ కల్యాణ్ బెనర్జీ సైబర్ మోసానికి బలయ్యారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎంపీ ఖాతాను సైబర్ నేరగాళ్లు నకిలీ పత్రాలను ఉపయోగించి యాక్సెస్ చేశారు. నకిలీ పాన్, ఆధార్ కార్డులను ఉపయోగించి మోసానికి పాల్పడ్డారు. అకౌంట్ నుంచి ఏకంగా రూ.56లక్షలు కాజేశారు. ఈ సొమ్మును వివిధ ఖాతాలకు తరలించడం, ఏటీఎమ్ ద్వారా విత్‌డ్రా చేయడంతోపాటూ ఆభరణాల కొనుగోళ్లకు ఉపయోగించినట్లు తేలింది. ఈ ఘటనపై అత్యవసర దర్యాప్తు కోరుతూ సైబర్ క్రైమ్ పోలీసులకు కోల్‌కతాలోని ఎస్‌బీఐ బ్రాంచ్ ఫిర్యాదు చేసింది. ఈ వ్యవహారం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది.

# ఢిల్లీ ఎయిర్‌పోర్టులో సాంకేతిక సమస్య- 100కు పైగా విమానాల రాకపోకలకు అంతరాయం



**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం సాంకేతిక సమస్య తలెత్తింది. ఎయిర్‌పోర్టులోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో సాంకేతికలోపం తలెత్తడంతో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. దీని కారణంగా దాదాపు 100కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయాల్లో ఒకటైన ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రోజుకు 1500లకు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాంఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) వ్యవస్థలో సాంకేతిక సమస్య కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలు ఆలస్యం అవుతున్నాయి. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించేందుకు సాంకేతిక సిబ్బంది వారి భాగస్వాములతో కలిసి చురుకుగా పనిచేస్తున్నారు. దీంతో విమాన రాకపోకలు ఆలస్యం అవుతున్నాయి. తాజా అప్డేట్?ల కోసం ప్రయాణికులు తమ విమానయాన సంస్థలతో టచ్?లో ఉండాలి. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి మేము హృదయపూర్వకంగా చింతిస్తున్నాము."అని ఢిల్లీ విమానాశ్రయం ఎక్స్ పోస్టులో పేర్కొంది.

# భారాన్ని మోయకండి ఆ ప్రమాదం మీ కుమారుడి తప్పు కాదు

**అహ్మదాబాద్ :** ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ టేకాఫ్ అయిన నిమిషాల్లోనే ఓ బిల్డింగ్‌పై కూలిపోయింది. ఈ ఘటనలో కెప్టెన్ సుమీత్, కో-పైలట్ క్లైవ్ కుందర్ సహా విమానంలో ఉన్న దాదాపు 260 మంది ప్రాణాలు



కోల్పోయారు. ఈ ప్రమాదంపై న్యాయస్థానం పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తును జరపాలంటూ ప్రమాదంలో మృతి చెందిన కెప్టెన్ సుమీత్ సభర్వాల్ తండ్రి పుష్కర్ రాజ్ సభర్వాల్ (91) సుప్రీం కోర్టు )ను ఆశ్రయించిన విషయం తెలిసిందే.దీనిపై జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ మేరకు సానుభూతి వ్యక్తం చేస్తూ.. ఈ విషాదానికి మీ కొడుకుని నిందించడం లేదని తెలిపింది. 'ఈ ప్రమాదం పైలట్ తప్పు అని దేశంలో ఎవరూ నమ్మడం లేదు. మీ కుమారుడిని నిందిస్తున్న భారాన్ని మీరు మోయకూడదు' అని వ్యాఖ్యానించింది. 'ఈ ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం. మీ కుమారుడిని నిందిస్తున్న భారాన్ని మీరు మోయకూడదు. అతడిని ఎవరూ నిందించలేరు. పైలట్ తప్పు అని దేశంలో ఎవరూ నమ్మడం లేదు. ఇప్పటి వరకూ పైలట్‌పై ఎలాంటి ఆరోపణలూ లేవు. దర్యాప్తులో ఇద్దరు పైలట్ల మధ్య సంభాషణ మాత్రమే బయటకు వచ్చింది' అని పేర్కొంది.

# తుపానుతో ఫిలిప్పీన్స్ అతలాకుతల140 మంది మృతి

**మనీలా:** కల్మెగి తుపాన్ ధాటికి ఫిలిప్పీన్స్ అతలాకుతలమైంది. తుపా ను తర్వాత సంభవించిన ఆకస్మిక వరదల కారణాంగా 140 మంది చనిపోయారు. 217 మంది గల్లంతు కాగా, 82 మంది గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఆ దేశ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ గురువారం అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మీడియా కథనాల ప్రకారం తుపాను కారణంగా సుమారు



20 లక్షల మంది ప్రభావితమయ్యారు. 5.6 లక్షల మంది గ్రామస్థులు నిరాశ్రయులయ్యారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్..శుభాకాంక్షలు తెలిపి అభినందించిన సీఎం



**హైదరాబాద్:**ఇటీవల కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా ఎన్నికైన కర్ర రాజశేఖర్ గారు నేడు జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారు కర్ర రాజశేఖర్ గారికి శుభాకాంక్షలు తెలిపి అభినందించగా, కర్ర రాజశేఖర్ గారు బ్యాంకు అభివృద్ధి కార్యాచరణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా , వినియోగదారులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని వారి విశ్వాసం మేరకు పని చేయాలని, బ్యాంకు అభివృద్ధికి ప్రభుత్వం పక్షాన పూర్తిగా సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు అని తెలిపినారు.

## గోళ్ళ తోపు వద్ద గుర్తు తెలియని వ్యక్తి దారుణహత్య





**మదనపల్లి :**అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం బి కొత్తకోట మండలంలో శుక్రవారం ఉదయం గోళ్ళతోపు వద్ద గుర్తిని కొందరు వ్యక్తులు దారుణ హత్య చేసి పరారయ్యారు ఈ ఘటన సంచలకు లేపింది సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతి దేహాన్ని పరిశీలించారు సిఐ గోపాల్ రెడ్డి కేసు దర్యాప్తు చేపట్టారు హత్యకు గురైన వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసు వారు తెలిపారు

## యాక్సిడెంట్లో మండల విద్యాశాఖ అధికారి మృతి.....



**దేవీపట్నం ప్రతినిధి :7:** అల్లూరి జిల్లా రంపచోడవరం మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో వైరామారం మండలం విద్యాశాఖ అధికారి తాతబ్బాయి దొర మృతి చెందారు. రంపచోడవరం మండలం కాకవాడ గండి లో ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ప్రమాదంలో తాతబ్బాయి దొర అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. తాతబ్బాయి దొర ఏజెన్సీలో వివిధ మండలాల్లో ప్రధానోపాధ్యాయులుగా, ఎంఈఓ గా సేవలందించారు.

## లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం గ్రామంలో ఆత్మ నిర్భార్ భారత్ సంకల్ప భాగంలో సమావేశం.





**ఏలూరు జిల్లా**

చింతలపూడి ధర్మాజీ గూడెం గ్రామంలోనియోజకవర్గంలోని లింగపాలెం మండలంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ విక్రమ్ కిషోర్ ఆదేశాల మేరకు ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ లో భాగంగా మండల అధ్యక్షులు సాయి కృష్ణ అధ్యక్షతన కార్యశాల జరిగినది ఈ కార్యక్రమ ఇన్చార్జి.ఒంటెద్దు ఏసు వరప్రసాద్ మాట్లాడుతూ స్వదేశీ నినాదం కాదు మన జీవన విధానం అందువలన మన దేశంలోని తయారైన వస్తువులను ప్రోత్సహించి మన దేశాన్ని 2047 నాటికి ప్రపంచ దేశాలకన్నా అగ్రదేశంగా వికసిత. భారతదేశం గా తీర్చిదిద్దాలని మన దేశ ప్రధాని శ్రీనరేంద్ర మోడీ గారి ఆదేశాలతో ఈ దేశాన్ని అగ్రగామిదేశంగా తీర్చిదిద్దాలని.కోరారు ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి శ్రీ కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్ మాట్లాడుతూ మన అందరిదీ ఒకటే మంత్రం ఓకల్ ఫర్ లోకల్ ఒకటే మార్గం ఆత్మ నిర్భరభారత్ ఒకటే లక్ష్యం వికసత్ భారత్ అని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో.మండల ప్రధానకార్యదర్శి కొత్తూరు పుల్లయ్య మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ జాన్ మధు నాగరాజు బీజేపీ క్రియాశీల సభ్యులు పాల్గొన్నారు.

### ధర్మాజీగూడెం శ్రీవిద్య హైస్కూల్లో వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీవిద్య హై స్కూల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వందే మాతర గీతాన్ని.. ఆలపించడం జరిగింది.





**ఏలూరు జిల్లా :**భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పిలుపుమేరకు వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీవిద్య హై స్కూల్ ధర్మాజీగూడెంలో విద్యార్థులతో కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించడం జరిగినది. వందేమాతర గీతం మరియు దాని ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్ గారు, లింగపాలెం మండల బీజేపీ అధ్యక్షులు డి.సిహెచ్ సాయి కృష్ణా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రత్నాకర్ రావు , మండల నాయకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాలకమండలి సభ్యులకు శేష వస్త్రాలు లేవా...?



**ఎన్టీఆర్ జిల్లా నవంబర్ 8:**

జగ్గయ్యపేట పట్టణంలో పెద్ద శివాలయంలో ఈరోజు జరిగిన పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి విచ్చేసిన టువంటి చైర్మన్ మరియు సభ్యులకు స్వామివారి శేష వస్త్రాన్ని కూడా అందించలేని స్థితిలో దేవాలయ అధికారులు ఉన్నారని ప్రజలు భక్తులు పాలకమండలి విమర్శిస్తున్నారు. కనీసం వారి ప్రమాణ స్వీకారం చేసేటప్పుడైనా శేష వస్త్రం ఇవ్వాలి అనేది సనాతన హిందూ ధర్మం, హైందవ సంస్కృతి తెలియజేస్తుంది .ఆ సంస్కృతి సాంప్రదాయాలను తుంగలో తొక్కిన అధికార గణం.

# 150 ఏండ్ల సుస్వర భరతమాత స్తుతి గీతం వందేమాతరం

### (07 నవంబర్ "150 ఏండ్ల వందేమాతర గీతం" శుభ సందర్భంగా)

'వందేమాతరం' అంటే 'నేను నిన్ను స్తుతిసతున్నాను, తల్లి' అని అర్థం. 'వందే' అంటే 'నేను స్తుతిస్తున్నాను' లేదా 'నమస్కరిస్తున్నాను' అని, 'మాతరం' అంటే 'తల్లి' లేదా 'మాతృభూమా' అని అర్థం. 07 నవంబర్ 1975 రోజు సంస్కృత-బెంగాలీ భాషలో వందేమాతరం గీతం "బంగదర్శన్" అనబడే జర్నల్లో తొలిసారి ప్రచురితం అయ్యింది. బంకిమ్ చంద్ర చటర్జీ కలం నుంచి జాలువారిన వందేమాతరం గీతం 1882లో ఆనందమఠ్ అనే నవలలో ప్రచురితం అయ్యింది. 07 ఆగష్టు 1905 రోజు తొలిసారి రాజకీయ నినాదంగా ప్రారంభమైన వందేమాతరం గీతాన్ని 1869లో ప్రప్రథమంగా రవీంద్రనాథ్ టాగూర్ కలకత్తా కాంగ్రెస్ సమావేశంలో పాడడం జరిగింది. వందేమాతరం గీతాన్ని భారత రాజ్యాంగ సభ 1950లో "జాతీయ గీతం"గా ఆమోదించి, స్వీకరించింది. గత 150 ఏండ్లుగా భారతీయుల రక్తంలో దేశభక్తిని నింపుతూ అప్రతిహతంగా కొనసాగుతున్న వందేమాతరం స్వాతంత్ర్యోద్యమ సమయంలో పోరాట యోధులకు స్ఫూర్తిని నింపింది.

బెంగాలీ సాహిత్య సమ్రాట్ బంకిమ్ చంద్ర చటర్జీ:

27 జూన్ 1838న జన్మించిన బంకిమ్ చంద్ర చటర్జీ డిగ్రీ, న్యాయ పట్టాలు పొందిన ఉన్నత విద్యావంతుడు, బెంగాలీ సాహిత్య వనంలో నిత్యం సుగంధాలు పంచుతున్న మహా రచయిత. వందేమాతరాన్ని రచించిన సాహిత్య సమ్రాట్ బంకిమ్ చంద్ర చటర్జీ (1838 – 94) బెంగాలీ సాహిత్యంలో చెరగని మహా శక్తిగా కొనసాగుతున్నారు. నవల రచయిత, కవి, వ్యాసకర్త అయిన చటర్జీ అందించిన వందేమాతర గీతం నేడు కాశ్మీర్ నుంచి కన్యాకుమారీ వరకు 140 కోట్ల భారతీయుల ఆదర్శ గీతంగా నిత్యం గొంతుల్లోంచి భక్తి వరదలా పారుతున్నది.

వందేమాతర గీతం అర్థం:

వందేమాతరం – వందేమాతరం (భారతమాతకు వందనం) సుజలాం సుఫలాం మలయజ శీతలామ్ (గలగలపారే తియ్యని నీటి ప్రవాహంలో, కమ్మని పండ్లలో, మలయ మారుత చల్లని గాలిలో)సస్యశ్యామలాం మాతరం వందేమాతరం (సస్యశ్యామల పచ్చని పైర్లలో విలసిల్లే భారతమాతకు వందనం) శుభ్రజ్యోత్స్న పులకిత యామినిమ్ (రాత్రులు తెల్లని వెన్నెలలతో నవ్వులతో) పుల్ల కుసుమిత ద్రుమదళ శోభినిమ్ (వికసించిన పువ్వుల పచ్చని చెట్ల శోభలతో) సుహాసినీం సుమధుర భాషిణీమ్ (స్వచ్ఛ నవ్వులు మధురమైన మాటలతో) సుఖదాం వరదాం మాతరం వందేమాతరం (మాకు సుఖాలు కలిగిస్తూ వరాలిచ్చే భారతమాతకు వందనం).బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం మనకు నిత్య ప్రేరణగా నిలవాలని, దేశభక్తిని నూరి పోయాలని, భరతమాతను స్తుతించే సుస్వర గీతమని తెలుసుకోవాలి. వందేమాతరం గీతంలోని భావాలను అర్థం చేసుకొని, గీతంలో సూచించినా విధంగా దేశ సుస్థిరాభివృద్ధికి మన వంతు బాధ్యతలను నిర్వహిద్దాం, వందేమాతరం అంటూ ముందడుగు వేద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఎక్స్-కిరణాల ఆవిష్కరణతో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు

### (08 నవంబర్ "ప్రపంచ రేడియోగ్రఫీ దినం" సందర్భంగా)

వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. వ్యాధి నిర్ధారణ, ఇమేజింగ్ టెక్నాలజీలు, శస్త్ర చికిత్సలు, ఔషధ రంగాల్లో పెనుమార్పులకు నాంది పలుకుతున్నాం. నేడు ఎక్స్-రే, ఎంఆర్ఐ లాంటి ముఖ్యమైన రేడియేషన్ ఆధారిత టెక్నాలజీలను రోగ నిర్ధారణలో వాడడంతో చికిత్సలకు మార్గం సుగమం అవుతున్నది. అత్యాధునిక వైద్యరంగంలో రేడియోగ్రాఫర్లు, రేడియోలాజిక్ టెక్నాలజిస్టుల పాత్రను కొనియాడడానికి ప్రతి ఏట 08 నవంబర్న విశ్వమానవాళి "ప్రపంచ రేడియోగ్రాఫర్స్ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. వరల్డ్ రేడియోగ్రఫీ డే-2025 ఇతివృత్తంగా "రేడియోగ్రాఫర్స్ : కనిపించని దానిని చూడగలగడం (రేడియోగ్రాఫర్స్ : సీయింగ్ ది అన్సీన్)" అనబడే థీమ్ను తీసుకొని ప్రచారం చేస్తున్నారు. ప్రపంచ రేడియోగ్రఫీ దినం సందర్భంగా చరేడియోలాజిక్ టెక్నాలజీ, చమెడికల్ ఇమేజింగ్ లాంటి హాష్ ట్యాగ్లు వాడుతూ సామాజిక మాద్యమాల్లో కూడా ప్రచారం చేయడం పరిపాటి అవుతున్నది.

ఎక్స్- కిరణాల ఆవిష్కర్త డబ్ల్యూ. సి. రాంటిజెన్:

1895, 08 నవంబర్న విల్హెమ్ కాన్రడ్ రాంటిజెన్ కృషి ఫలితంగా ఎక్స్-కిరణాల ఆవిష్కరణ జరగడం, వైద్య రంగంలో రోగ నిర్ధారణ సులభం కావడం అనే సందర్భాన్ని ఆసరాగా తీసుకొని 2004 నుంచి ప్రతి ఏట వరల్డ్ రేడియోగ్రఫీ డే పాటిస్తున్నాం. శస్త్ర చికిత్స చేయకుండానే రేడియేషన్ టెక్నాలజీని ఉపయోగించి రోగి శరీరం లోపల జరుగుతున్న మార్పులను, అవయవాల స్థితులను చూడగలగడంతో వ్యాధి వివరాలను తెలుసుకోవడం తేలికైంది. ఎక్స్-కిరణాలతో ప్రారంభమైన రేడియోషన్ ఆధారిత ఇమేజింగ్ టెక్నాలజీ ద్వారా సిటి-స్కాన్, ఎంఆర్ఐ, అల్ట్రాసౌండ్ లాంటి రేడియోషన్ టెక్నిక్స్ అందుబాటులోకి రావడంతో వైద్యరంగం కొత్త పుంతలు తొక్కుతున్నది. క్యాన్సర్ ట్యూమర్స్, ఎముకలు విరగడం, న్యుమోనియా,ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లను సులభంగా గుర్తించడం, తగు వైద్యాలను అందించడం నేటి విధానం అయ్యింది.

రేడియోగ్రఫర్లకు కృతజ్ఞతలు తెలిపే సందర్భం:

ఆధునిక వైద్య రంగంలో రేడియోషన్ టెక్నాలజీ ప్రాధాన్యం పెరగడంతో సాధారణ రేడియోగ్రఫీ డిప్లమా కోర్సులతో పాటుగా వైద్య కళాశాలలు రేడియోలజీలో పిజి కోర్సులను సహితం ప్రారంభించడం చూసేతున్నాం. శరీరాన్ని తాకకుండా, దేహం లోపల అవయవాల పని తీరును, వాటిలో వచ్చిన మార్పులను తెలుసుకోవడానికి శరీర భాగాలకు రేడియోషన్ను పంపించి ఫలితాలను విశ్లేషిస్తున్నారు. నేటి డిజిటల్-ఏఐ యుగంలో వైద్యరంగం ఎంతో ప్రగతిని సాధించడం, చికిత్సలు సులభం కావడం, ప్రజారోగ్య పరిరక్షణ తేలిక కావడం లాంటివి సుసాధ్యం కావడానికి రేడియోగ్రాఫర్లు నిరంతరం కృషి చేస్తున్నారని గమనించి వారి కృషిని మెచ్చుకోవడం, వారిని ప్రోత్సహించడం లాంటివి ప్రపంచ రేడియోగ్రఫీ దినం రోజున నిర్వహిస్తున్నారు. చూడలేని వాటిని చూడగలగడం, ముట్టుకోకుండానే వ్యాధి మర్మాన్ని తెలుసుకోవడం, క్షణాల్లో వ్యాధి నిర్ధారణ చేయగలగడం, వైద్యులు సరైన ఔషధాలను సూచించగలగడం లాంటివి రేడియోగ్రాఫర్ల కృషితోనే సాధ్యం అవుతున్నాయని గమనిస్తూ 08 నవంబర్న మన సమీప డయగ్నాస్టిక్ సెంటర్స్లో సేవలందిస్తున్న రేడియోగ్రాఫర్లను గుర్తించి వారిని సన్మానాలతో ప్రోత్సహిస్తూ, కృతజ్ఞతలు సహితం కెలియజేద్దాం, అనారోగ్యాలను తొలి దశలోనే నిర్ధారించుకొని తరిమేద్దాం.

డాక్టరు బుర్ర మధుసూదన్ రెడ్డి

# సీమాంచల్ దశ దిశ మారలాంటే ఎంఐఎంను గెలిపించాలి

### యాఖుత్ పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్





**కరీంనగర్, నవంబర్ 07:-**బిహార్ రాష్ట్రంలోని సీమాంచల్ వేగంగా అభివృద్ధి చెందాలంటే ఎంఐఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని యాఖుత్ పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు శుక్రవారం బిహార్ రాష్ట్రంలో కిషన్గంజ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని దామల్ బాడీ గ్రామంలో జుమా నమాజ్ ఆచరించి, ఎంఐఎం అభ్యర్థి శమ్స్ అగాజ్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం, మైనారిటీ వర్గాల సంక్షేమంలో తెలంగాణ మాదిరిగా బిహార్ ను అగ్రభాగాన నిలిపేందుకు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ ప్రత్యేక చొరవ తీసుకుంటారని చెప్పారు. మంగళవారం ఎంఐఎం అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు బిహార్ లోని కిషన్ గంజ్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి శమ్స్ అగాజ్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంఐఎం ఎమ్మెల్యేలను గెలిపిస్తే తెలంగాణలో అమలవుతున్న మైనార్టీ సంక్షేమ పథకాలను బీహార్లోనూ ప్రవేశపెట్టేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తారని చెప్పారు. ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ సీమాంచల్ ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం వందలాది కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించడం, విద్యార్థుల కోసం గురుకులాల ఏర్పాటు, విదేశీ విద్య కోసం నిధి ఏర్పాటు, పేద మైనార్టీ యువతుల వివాహం కోసం షాది ముబారక్ పథకాలను ఏర్పాటు చేసేలా కృషి చేస్తామన్నారు. అక్బరుద్దీన్ ఓవైసీ ప్రతి సంవత్సరం 22,000 మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నారని ఇదే తరహాలో హిమాచల్ లో విద్యార్థులకు మంచి విద్యను అందించేలా ప్రభుత్వం ద్వారా ఎంఐఎం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే కృషి జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్ ఫహాద్ బిన్ సమద్, అహ్మద్, షాకిర్ నఖ్వి, షకిలొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన "వందేమాతరం "

### స్వాతంత్ర సమరయోధుల రణ నినాదం వందేమాతరం....
### నాటి నుంచి నేటి వరకు ప్రజల్లో దేశభక్తిని కలిగించే గేయం వందేమాతరం...
### నేటి నుంచి నవంబరు 26 వరకు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు..
### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...






**కరీంనగర్, నవంబర్ 07:-**స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తికానున్నాయని , ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. వందేమాతరం 150 వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని నవంబర్ 7, 1875 న బంకించంద్ర సెటర్జీ రచించారన్నారు. ప్రధానంగా ఈ గీతం స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, భారతీయుల్లో చైతన్యాన్ని తెచ్చిందన్నారు. వందేమాతరం దేశ జాతీయ గేయం అయిందన్నారు. 150వ వార్షిక వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు . అందులో భాగంగా నేటి నుండి నవంబర్ 26 వరకు జిల్లా లోని అన్ని మండల్లో వందేమాతరం గేయాన్ని ఆలపించడానికి బిజెపి శ్రేణులు తగిన విధంగా కార్యాచరణ చేపట్టి ప్రోగ్రాం ను సక్సెస్ చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఏడాది పొడవునా చేపడుతున్న వందేమాతర కార్యక్రమాలలో బిజెపి సైతం పాలుపంచుకుంటుందని , అదే విధంగా బిజెపి ఆధ్వర్యంలో ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

# జగ్గయ్యపేట తహశీల్దార్ పి. మనోహర్ ను సస్పెండ్ చేయండి :జావీద్ అహ్మద్

### విఆర్ఓ ఆత్మహత్యాయత్నం సంఘటనపై డీఎంహెచ్వై, ఆంధ్ర హాస్పిటల్ కు లీగల్ నోటీస్



. **ఎన్టీఆర్ జిల్లా నవంబర్ 8:** జగయ్యపేట్ట పట్టణంలో ని ఈరోజున జగ్గయ్యపేట తహశీల్దార్ పి. మనోహర్ వేధింపుల కారణంగా విఆఓ లక్ష్మి విషం తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిందని విషయం సోషల్ మీడియాలో వైరల్ అయిందని దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా జిల్లా రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తాను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు సీనియర్ న్యాయవాది పి నాగేందర్ రెడ్డి ద్వారా సంబంధిత మెడికల్ మెడికో లీగల్ కేసును దాసి ఉంచి చికిత్స చేసిన ఆంధ్ర హాస్పటల్ విజయవాడ కి, సమాచారం తెలిసి నిబంధనలు పాటించని ఆసుపత్రి యాజమాన్యానికి సహకరించిన ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు లీగల్ నోటీసును తాను పంపించడం జరిగిందని తెలిపారు. వీఆర్వో చికిత్స కోసం విజయవాడలోని ఆంధ్రా హాస్పిటల్లో చేరారు. ఇది మెడికో లీగల్ కేసు అయినప్పటికీ, ఈ కేసు సమాచారాన్ని సంబంధిత పోలీసులకు తెలియజేయకుండా రహస్యంగా అనేక రోజులు పాటు చికిత్స చేశారని, మెడికో లీగల్ కేసుగా కలిగి ఉండి మరియు రోగి ఫిర్యాదు ఇచ్చే స్థితిలో లేనప్పటికీ సంబంధిత పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వాన్ని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని తెలిపారు. మెడికో లీగల్ కేసుగా ఉన్నప్పటికీ, ఆంధ్రా హాస్పిటల్ యాజమాన్యం సాధారణ కేసుగా భావించి చికిత్స అందించిందని. తహశీల్దార్ పి. మనోహర్ దుష్ప్రవర్తన, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు వారిపై శాఖాపరమైన చర్య తీసుకోవాలని. ఆర్డిఓ నందిగామ వారు ఆసుపత్రిని సందర్శించి విషయం తెలుసుకొని కూడా , శాఖాపరమైన చర్య లేదా తహశీల్దార్పై క్రిమినల్ ప్రాసిక్యూషన్కు సిఫార్సు చేయలేదు. అందువల్ల, విధుల నిర్లక్ష్యం కోసం తహశీల్దార్ పి. మనోహర్ పై తగిన చర్య తీసుకోవాలని తాను లీగల్ నోటీసులు పంపించడం జరిగిందని తెలిపారు. దీనిపై ప్రత్యేకంగా జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## బస్సు ప్రమాద సంఘటనలో వి కావేరి ట్రావెల్స్ బస్సు యజమాని వేమూరి వినోద్ కుమార్ అరెస్టు




**కర్నూలు డివిజన్ నవంబర్ 7:**రిమాండుకు తరలించిన కర్నూలు పోలీసులు. 2025 అక్టోబర్ 24 వ తేదీ తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో కర్నూలు జిల్లా, ఉలిందకొండ పియస్ పరిదిలోని కల్లూరు మండలం, చెట్లమల్లాపురం గ్రామపరిదిలో 44 వ జాతీయ రహదారి పై వి కావేరీ ట్రావెల్ బస్సు ప్రమాదంలో 19 మంది చనిపోయారు. ఈ సంఘటన పై వి కావేరి ట్రావెల్స్ బస్సు డ్రైవర్ మరియు ఓనర్ ల పై కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ అధికారి అయిన పత్తికొండ డిఎస్పీ శ్రీ వెంకట రామయ్య గారు ఈ కేసును క్షుణ్ణంగా విచారించారు. ఈ సంఘటనలో మొదటి నిందితుడైన మిరియాల లక్ష్మయ్య ను 2025 అక్టోబర్ 28 తేదిన కర్నూలు పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పెట్టడం జరిగింది. అదే విధంగా ఈ కేసు లో రెండవ ముద్దాయి వి కావేరీ ట్రావెల్స్ బస్సు ఓనర్ అయిన వేమూరి వినోద్ కుమార్ ను ఈ రోజు (2025 నవంబర్ 07) ఉదయం 07.30 గంటలకు కర్నూలు పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. అనంతరం ముద్దాయిని గౌరవనీయ జె ఎఫ్ సి ఎం , స్పెషల్ మొబైల్ కోర్ట్ వారి ఎదుట హాజరు పెట్టడం జరిగింది.

## సజావుగా సర్వసభ్య సమావేశం.....



**రాయదుర్గం, నవంబర్ 07:**గుమ్మగట్ట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో వి. జయ రాములు ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశం సజావుగా ముగిసింది. ఈ సమావేశానికి ఎంపీపీ గంగాభవాని, ఎంపీటీసీలు, కోసం సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, హాజరయ్యారు. ఈ సమావేశంలో పలువురు సర్పంచులు ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచులు తెలిపిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని సంబంధిత అధికారులు వారికి సూచించారు. ముఖ్యంగా అనేక గ్రామంలో తాగునీటి సమస్య, విద్యుత్ సమస్య, తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంతో వాటి పరిష్కారాన్ని తొరితంగా పూర్తి చేయాలని ఈ సమస్యలను అనేక సమావేశాల్లో ప్రస్తావించినప్పటికీ అవి పరిష్కారానికి నోచుకోలేదని పలువురు సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరొక కొన్ని రోజుల్లో ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో సర్పంచులు శాంతించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల





**తాడపత్రి నవంబర్ 7:**మేరకు తాడిపత్రి రూరల్ లోని యల్లగుంటపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీ జంగం రెడ్డి అంకాలురెడ్డి గారు వందేమాతర గీతాన్ని పూర్తిగా సస్వరవాచనం తో గీతాన్ని ఆలకించారు. తర్వాత ఆయన మాట్లాడుతూ యావత్ భారతదేశాన్ని ఒకే తాటిపై నడిపించడానికి, ఉద్యమ స్ఫూర్తి కి 1875 లో శ్రీ బంకించంద్ర చట్టోపాధ్యాయ గారు రచించారు మరియు ఆనాటి క్లిష్టమైన పరిస్థితుల్లో వందేమాతరం అను నినాదం భారతదేశ ప్రజలకు ఒక చక్కని ఆయుధం లాగా పని చేసింది అని మాట్లాడుతూ ఈ దేశ భవిష్యత్తు అంతా విద్యాభ్యాసం చేస్తున్న మీ అందరి పైన ఆధారపడి ఉంది. ఈ దేశంలో నివసించే ప్రతి పౌరుడు దేశాభివృద్ధికి మరియు దేశ రక్షణకు కృషి చేయాలని తెలిపారు. తదనంతరం విద్యార్థిని, విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రూరల్ అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బి.వి.శేషానంద రెడ్డి గారు, ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీదేవి గారు, ఉపాద్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్





**గూడూరు :**కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గూడూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు మూడు కోట్ల రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా ఇవ్వడం జరిగిందని సహాయం పొందిన లబ్ధిదారులు టిడిపి పార్టీని గుర్తుంచుకోవాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కోరారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయ నిధి ద్వారా 38 మందికి మంజూరైన 21 లక్షల 79 వేల 806 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ శుక్రవారం నాడు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో సీఎం సహాయనిధి ద్వారా ఒక రూపాయి కూడా ఇవ్వలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడు కోట్ల రూపాయలు ఇప్పటివరకు సీఎం సహాయనిది ద్వారా అందించామని తెలిపారు. గ్రామాల్లో ఇంకా ఎవరైనా ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే నాయకులు వారిని గుర్తించి పార్టీ కార్యాలయంలో తెలియజేస్తే పార్టీలకతీతంగా పేదవారందరికీ సీఎం సహాయనిది అందేలా చూస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి ,పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు,రహీం , జలీల్,ఇస్రాయిల్ ,నరసింహులు,భాస్కర్ రెడ్డి,వినోద్ కుమార్ రెడ్డి,వైయస్సార్, ఇంకా పలువురు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గీతాలాపన చేసిన డీఎస్పీ గీతాకుమారి



**గూడూరు :** బంకించంద్ర ఛటర్జీ వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా చిల్లకూరు మండల పోలీస్ స్టేషన్ నందు భరతమాత పట్ల ప్రేమ, గౌరవ భావాలతో సామూహిక గేయాలాపన చేశారు. డీఎస్పీ గీతాకుమారి ప్రధాన అతిథిగా పాల్గొని పోలీసు అధికారులు,సిబ్బందితో కలసి వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా డీఎస్పీ గీతాకుమారి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతర గీతం చారిత్రక పాత్ర పోషించిందన్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన ఈ గీతం స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణ ఇచ్చిందని తెలిపారు. మన ఐక్యతకు ప్రతీకగా నిలిచిన అజరామరమైన గేయం వందేమాతరం అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కిషోర్ బాబు,ఎస్సై సురేష్ బాబు తదితరులు కూడా డీఎస్పీ గీతాకుమారితో కలసి వందేమాతర గేయాన్ని ఆలపించారు.

# నేటికీ దేశభక్తి భావన నింపుతున్న వందేమాతరం

### ఎస్ఎస్పిఎం బాలికోన్నత పాఠశాలలో వందేమాతర వేడుకలు.





**ఎన్టీఆర్ జిల్లా నవంబర్ 8**పెనుగంచిప్రోలు గ్రామంలో ని ఈరోజు న పెనుగంచిప్రోలు స్థానిక స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికోన్నత పాఠశాలలో వందేమాతర గేయ ఉత్సవాలు స్వాతంత్ర పోరాటంలో కులమతాలకు అతీతంగా స్ఫూర్తిని నింపి తెల్లవారిపై పోరాట సూచకగా నిలిచిన వందేమాతరం గేయం నూట యాభై సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషదాయకమని గ్రామ పెద్దలు అజాద్, ఇన్ ఛార్జ్ హెచ్ ఎం ముక్కా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం నాడు పెనుగంచిప్రోలు స్థానిక స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికోన్నత పాఠశాలలో వందేమాతర గేయ ఉత్సవాలు వ్యాయామ ఉపాధ్యాయులు వేగినేటి వెంకటరమణ నిర్వహణలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బకించంద్ర చటర్జీ రాసిన ఆనందమఠం నవల నుండి వందేమాతరం గేయాన్ని జాతీయ గేయంగా తీసుకున్నారని వివరించారు. ఈనాటికి వందేమాతరం అనే పదాలు వినగానే దేశభక్తి ఉప్పొంగుతుందని, మాతృభూమిని గౌరవించే గేయంగా భారతీయ చరిత్రలో వందేమాతరం స్థానం పొందిందని సత్యనారాయణ తెలిపారు. ఒకే రోజు ఒకే సమయంలో దేశవ్యాప్తంగా వందేమాతరం గేయాలాపన ప్రపంచ చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవరావు, గంటా వెంకటేశ్వరరావు, నల్లూరి పద్మ, పాకలపాటి ఉష, వాణి, ప్రమీల, స్వాతి శిల్ప , భారతి, స్వర్ణలత, శ్రీదేవి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# కాకినాడ పోలీస్ శాఖ వారి ఆద్వర్యంలో వందేమాతరం గీత రచనకు 150 సంవత్సరాల వేడుకలు







**కాకినాడ జిల్లా నవంబర్ 7 :**స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిన వందేమాతరం గీతం రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం కాకినాడలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగింది. కార్యక్రమానికి కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ అధ్యక్షత వహించారు. వందేమాతరం గీత రచయిత బంకిమ్ చంద్ర చటర్జీ జయంతిని పురస్కరించుకొని భారతమాత చిత్రపటానికి ఎస్పీ, పోలీస్ అధికారులు పుష్పాంజలి సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ"వందేమాతరం గీతం దేశభక్తి స్ఫూర్తికి ప్రతీక. స్వాతంత్ర్య పోరాట యోధులకు ఈ గీతం మనోబలాన్ని ఇచ్చింది. ప్రతి భారతీయుడి హృదయంలో దేశప్రేమను నింపిన ఈ గీతం శాశ్వతంగా స్ఫూర్తిదాయకం." అని పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, కాకినాడ ఎస్‌డిపిఓ / ఏఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్,ఎఆర్ అదనపు ఎస్పి ఎస్. శ్రీనివాస్, పెద్దాపురం డీఎస్పి డి. శ్రీ హరిరాజు,ఎఆర్ డీఎస్పి వి. శ్రీహర్రావు,సర్పవరం ఇన్స్పెక్టర్ బి. పెద్దిరాజు,కాకినాడ రూరల్ సిఐ డి. చైతన్య కృష్ణ,పీసీఆర్ ఇన్స్పెక్టర్ కె. సన్యాసిరావ్,ఐటి కోర్ ఇన్స్పెక్టర్ డి. దుర్గా శేఖర్ రెడ్డి,వన్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగ దుర్గారావ్,సీసీఎస్ ఇన్స్పెక్టర్ వి. కృష్ణ,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు డి. రామరావ్, ఎన్. రమేష్,ఆర్ఐ లు మూర్తి, వెంకటరావ్ ఎస్సైలు, ఆర్ఎస్సైలు, సిబ్బంది సమిష్టిగా పాల్గొన్నారు. సామాజిక భాగస్వామ్యం కార్యక్రమంలో విద్యార్థుల విభాగం నుండి కూడా విశేష స్పందన లభించింది. ఆదిత్య కాలేజీ, ప్రభుత్వ ఐటీఐ, మోహన్ కాలేజీ, ప్రభుత్వ హై స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు దేశభక్తి నినాదాలతో పాల్గొన్నారు. ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు కూడా కార్యక్రమానికి హాజరై పుష్పాంజలి సమర్పించారు. వందేమాతరం గీతం ప్రాధాన్యం, చరిత్రపై అవగాహన కల్పించబడింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు .భారతమాత చిత్రపటానికి పోలీస్ అధికారులు, విద్యార్థులు, ప్రజలు పూలమాలలు సమర్పించారు. దేశభక్తి గీతాలతో కార్యక్రమ ప్రాంగణం నిండిపోయింది.

# నేషనల్ హైవే నిర్మాణ కార్మికులకు బకాయి జీతాలు వెంటనే ఇవ్వాలి

### ఆందోళన బాట పట్టిన నేషనల్ హైవే కార్మికులు




**కాకినాడ జిల్లా నవంబర్ 7** అచ్చంపేట జంక్షన్ నుంచి పోర్టు వరకు నిర్మాణ పనుల్లో పనిచేస్తున్న కార్మికులకు ఆరు నెలల నుంచి జీతాలు బకాయి పెట్టారు. తక్షణమే బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ కోకన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ నేషనల్ హైవే నిర్మాణం పనులు కాంట్రాక్టుకు తీసుకున్న సంతోష్ అనే కాంట్రాక్టర్ ఈ కార్మికుల చేత పనులు చేయించుకుని ఆరు నెలల నుంచి జీతాలు ఇవ్వకపోతే వీరి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. బకాయి జీతాలు వెంటనే చెల్లించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేయడానికి సిద్ధపడుతున్నామని హెచ్చరించారు. కార్మికుల యొక్క జీతాలు ఇప్పించడంలో జిల్లా అధికార యంత్రాంగం తగు చర్యలు తీసుకుని కాంట్రాక్టర్ వారితో కార్మికులు జీతాలు ఇప్పించేందుకు కృషి చేయాలని అన్నారు. గతంలో కూడా ఈ కాంట్రాక్టర్ కొంతమంది కార్మికులకు జీతాలు ఇవ్వకపోతే ఆందోళన చేపట్టగా జిల్లా అధికారులు యొక్క ఒత్తిడితో వారికి జీతాలు చెల్లించారని అదేవిధంగా ఇప్పుడు కూడా ఈ కార్మికుల యొక్క బకాయి జీతాల కోసం అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, గోవిందు, వెంకటేష్, రాజశేఖర్, తరుణ్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జి జి హెచ్ ఆదోనిలో ఆసుపత్రి లో అంబులెన్స్ లను మెయింటెనెన్స్ చేయడానికి అనుమతి ఇవ్వండి: భగత్ సింగ్ ఫౌండేషన్




**ఆదోని డివిజన్ నవంబర్ 7:**కర్నూలు జిల్లా ఆదోని ప్రభుత్వ డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యాలయంలో ఓ అధికారికు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఫౌండేషన్ చైర్మన్ యం.తాహేర్ వలి మాట్లాడుతూ ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రెండు అంబులెన్సులను గతంలో ప్రజలకు సేవలు అందించడం జరిగింది. ప్రస్తుతం అంబులెన్స్ లనుంచి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పేదలకు సేవలు అందించడం లేదు భగత్ సింగ్ సుందరయ్య ఫౌండేషన్ కు ప్రభుత్వం అనుమతి ఇస్తే మెయింటెనెన్స్ చేస్తూ ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రజలకు సేవలు అందించాలని కోరుకుంటున్నాము. వెహికల్ కు సంబంధించిన ఇన్సూరెన్స్ , పాసింగ్ మరియు చిన్న చిన్న రిపేర్లు చేయించుకొని వాహనాలకు ఏదైనా జరిగితే పూర్తి బాధ్యత భగత్ సింగ్ సుందరయ్య ఫౌండేషన్ భరిస్తుందని, అగ్రిమెంట్ రాసి ఇవ్వటానికి మేము సిద్ధముగా ఉన్నాము. ప్రజలకు మరింత సేవలు అందించాలన్న దృక్పథంతో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇబ్బందులలో ఉన్న పేదలకు మరింత సేవలో అందించడానికి ప్రభుత్వం అనుమతి కొరకు కోరుచున్నాము ఫౌండేషన్ సభ్యులు రామాంజనేయులు, పవన్, అంజి, మోహన్, లక్ష్మన్న, బీరప్ప, గాదిలింగ, మల్లికార్జున, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఆక్వా పరిశ్రమతో కలిసి పనిచేయండి "నార్వే సీఫుడ్ కౌన్సిల్" సభ్యులకు ఏలూరు ఎంపీ ఆహ్వానం




**ఏలూరు/ట్రోంసో-నార్వే, నవంబర్ 07** .నార్వే పర్యటనలో ఉన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ట్రోంసో లోని "నార్వే సీఫుడ్ కౌన్సిల్" ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. నార్వే లో ఆక్వా రంగం అభివృద్ధి, సముద్ర ఆధారిత ఉత్పత్తుల వాణిజ్యం లాభదాయకంగా నడిపిస్తున్న తీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్లలో నార్వేజియన్ సముద్ర ఆహార విలువను పెంచడానికి ఆక్వా పరిశ్రమలతో కలిసి కౌన్సిల్ పనిచేస్తున్న విధానాన్ని ఆసక్తిగా విన్న ఏలూరు ఎంపీ, భారతదేశం ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆక్వా రంగం అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని, దీనిపై తన పర్యటనలో దృష్టి పెట్టాలని మంత్రి నారా లోకేష్ గారు చెప్పిన విషయాన్ని నార్వే అధికారులకు తెలియచేసారు. 1053 కిలోమీటర్లతో దేశంలోనే అత్యధిక తీర ప్రాంతం కలిగిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ఆక్వా పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కౌన్సిల్ సభ్యులతో చర్చించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఆంధ్రప్రదేశ్ ను కూడా సందర్శించవలసిందిగా "నార్వే సీఫుడ్ కౌన్సిల్" సభ్యులను ఎంపీ ఆహ్వానించారు.?అంతకు ముందు ఆర్కిటిక్ కౌన్సిల్ కార్యాలయాన్ని, నార్వేజియన్ పోలార్ ఇన్స్టిట్యూట్ ను భారత ఎంపీల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మత్స్య, మైనింగ్, సముద్ర రవాణా, పెట్రోలియం వంటి రంగాలలో సమగ్ర వనరుల నిర్వహణ, వాతావరణ మార్పులపై పరిశోధన, పర్యవేక్షణ జరుగుతున్న తీరును ఆర్కిటిక్ కౌన్సిల్ డైరెక్టర్ మాథ్యూ పార్కర్ భారత బృందానికి వివరించారు. గురువారం సాయంత్రం ట్రోంసోలోని ఫిన్‌మార్క్ కౌంటీలోని కారజోహ్కా గ్రామంలో ఉన్న "సామీ పార్లమెంట్" ను సందర్శించారు. నార్వేలోని సామీ వారసత్వం కలిగిన ప్రజలకు ప్రతినిధిగా ఉంటూ, సామీ ప్రజల కోసం సాంస్కృతిక స్వయంప్రతిపత్తి సంస్థగా పనిచేస్తున్న తీరును అక్కడి అధికారులు భారత ప్రతినిధి బృందానికి వివరించారు.

# "వందేమాతరం" రచించి నేటికి 150 సంవత్సరాలు- ఘంటా పద్మశ్రీ



**ఏలూరు, నవంబర్ 7 :**"భారతీయ ఆత్మకు ప్రతీకగా నిలిచిన వందేమాతరం గేయం స్వాతంత్ర్య పోరాటంలో కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చింది. దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించే ఇలాంటి గొప్ప కార్యక్రమంలో భాగస్వామి అయినందుకు ఆనందంగా ఉంది అని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ గంటా పద్మశ్రీ అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎమ్. శ్రీహరి, డిప్యూటీ సీఈఓ కె. భీమేశ్వర్ , పంచాయతీ రాజ్ ఇంజనీర్లు, జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీలేరులో వందేమాతరం" 150వ జయంతి వేడుకలు - ఆకట్టుకున్న విద్యార్థుల జాతీయ ర్యాలీ

**పీలేరు, నవంబర్ 7 :**భారత జాతీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచిన "వందేమాతరం" గీతం 150వ జయంతి పురస్కరిం చుకొని, పీలేరు పట్టణంలో శుక్రవారం ఉదయం ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మెయిన్) ఎన్.సి.సి. విభాగం ఆధ్వర్యం వహించారు .ఉదయం పది గంటలకు నెహ్రూ బజార్ నుంచి ప్రారంభమైన ర్యాలీ, విద్యార్థుల దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా సాగింది. "వందేమాతరం%ొ% భారత్ మాతా కి జై%ొ%" అంటూ విద్యార్థులు నినదిస్తూ జాతీయ జెండాలను ప్రదర్శించారు. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన ఈ ర్యాలీ రక్షకభట నిలయం వద్ద ముగిసింది. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, పోలీసులు కలిసి వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించి, దేశభక్తి జ్వాలలు



రగిలించారు.ఈ సందర్భంలో మండల విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "వందేమాతరం గీతం మన జాతి ఆత్మస్ఫూర్తికి చిహ్నం. విద్యార్థులు దేశభక్తి, సమైక్యతా భావాలను కాపాడుకోవాలి. ఈ తరహా కార్యక్రమాలు యువతలో జాతీయ చైతన్యాన్ని పెంపొందిస్తాయి" అని అన్నారు. ఆయన విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందించి, ఇలాంటి కార్యాచరణలు తరచుగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(మెయిన్) ప్రధానోపాధ్యాయులు మరియు ఎన్.సి.సి.అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి,ఉపాధ్యాయులు శ్రీరాములు, రెడ్డప్ప, జయరాం నాయక్, సూర్యప్రకాశ్, బాల మహేష్, కోమలమ్మ, అలాగే స్థానిక పోలీసులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ చేతుల్లో జెండాలు పట్టుకొని, దేశభక్తి నినాదాలతో పీలేరు వీధులన్నింటినీ ప్రతిధ్వనింపజేశారు. వందేమాతర గీతం 150వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ ర్యాలీ పీలేరు పట్టణంలో దేశభక్తి ఉత్సాహాన్ని నింపింది.

# సింగనమల విద్యుత్ శాఖ ఏఈగా సుదర్శన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**బాధ్యతలు అప్పగించిన గార్లదిన్నె ఏఈ విజయ్ కుమార్**



**గార్లదిన్నె నవంబర్ 7 :**అనంతపురం జిల్లా, సింగనమల మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ)గా సుదర్శన్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.?ఈయన పుట్టూరు మండలం నుంచి బదిలీపై సింగనమలకు వచ్చారు. స్థానిక విద్యుత్ కార్యాలయంలో ఇన్చార్జి ఏఈగా విధులు నిర్వహించిన గార్లదిన్నె ఏఈ విజయ్ కుమార్, నూతన ఏఈ సుదర్శన్ రెడ్డికి బాధ్యతలను అధికారికంగా అప్పగించారు.ఈ సందర్భంగా, ఇన్చార్జి ఏఈ విజయ్ కుమార్ స్వయంగా సుదర్శన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. సుదర్శన్ రెడ్డి సింగనమలలో తన సేవలను విజయవంతంగా కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.

# నిరుపేదరాలు షకీలమ్మకు అపన్న హస్తం అందించిన భోళా శంకర్ సేవా సమితి

**అన్నమయ్య రైల్వేకోడూరు :**అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పట్టణంలోని పగడాల పల్లి లో నివసిస్తున్న నిరుపేద వృద్ధురాలు షకీలమ్మకు శుక్రవారం భోళా శంకర్ సేవా సమితి అధ్యక్షులు మందల నాగేంద్ర ఆధ్వర్యంలో కీర్తిశేషులు దాసరి సోమయ్య వర్ధంతి పురస్కరించుకొని వారి కుమారులు సునీల్ కుమార్, మణికంఠ మరియు అల్లుడు మాదా నవీన్ కుమార్ దాతృత్వంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. మొదటగా పగడాలపల్లిలోని రామాలయంలో పూజలు నిర్వహించి అనంతరం నిరుపేదరాలైన షకీలమ్మకు బియ్యం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. తన కష్టాలను గుర్తించి చేయూతనందించిన భోళా శంకర్ సేవాసమితి వారికి మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి దాతృత్వం చాటుకున్న దాసరి సునీల్ కుమార్ , మణికంఠ లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మందల నాగేంద్ర మాట్లాడుతూ మన సేవా సమితి ప్రారంభించిన నాటి నుండి ఈరోజు వరకు నిత్యం శివ పరమాత్మ ని దయవల్ల నిరుపేద కుటుంబీకులకు సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు





పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ అలాగే శుక్రవారం షకీలమ్మకు మన భోళా శంకర్ సేవా సమితి ఆధ్వర్యంలో కీర్తిశేషులు దాసరి సోమయ్య వర్ధంతి పురస్కరించుకొని ఆయన కుమారులు సునీల్, మణికంఠ అల్లుడు మాద నవీన్ కుమార్ ఆ నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ పరమాత్ముని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆయన అన్నారు. త్వరలోనే మన సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వామి భక్తులకు భిక్షా కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భోళా శంకర్ సేవా సమితి సభ్యులు చెన్నం శెట్టి రమేష్, రాజేశ్వరమ్మ, వాసా బాబు, బూమ్పల్లి నాగరాజు, మల్లెం మణి, చింతకాయల నరసింహులు, మహంకాళి సుబ్రహ్మణ్యం, పెనుగొండ సుబ్బరాయుడు, కొర్లకుంట శంకరయ్య, నార్జాల కుమార్ పాల్గొన్నారు.

# జీవన శైలిలో మార్పు తెస్తే క్యాన్సర్ వ్యాధిని నిర్మూలించవచ్చు

**- క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ,మానవహారం**






**చౌడేపల్లి నవంబర్ 7 :**జాతీయ క్యాన్సర్ వ్యాధి అవగాహన కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులతో ర్యాలీ,బస్టాండులో మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి మోనా మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.జీవన శైలిలో మార్పు తెస్తేనే క్యాన్సర్ వ్యాధికి దూరంగా ఉండవచ్చునన్నారు.ప్లాస్టిక్ తయారు చేయబడ్డ ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.క్యాన్సర్ వ్యాధి సోకే విధానం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి,మండలంలోని సచివాలయాలు, ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ శక్తి పీఠం శ్రీ కాళభైరవ నవరాత్రుల ఉత్సవాలు



**నవంబర్ 7రామచంద్రాపురం:** మండలంలోని రాయల చెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు శుక్రవారం శ్రీ కాలభైరవ నవరాత్రుల ఉత్సవాలు కుర్తాళం సిద్దేశ్వరీ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వరానందభారతీ మహాస్వామి వారి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి.నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శ్రీ కాలభైరవ స్వామి కి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శత సహస్ర మాషచక్ర (లక్ష మినప గారెలతో) నిర్వహిస్తున్న హెూమలలో భాగముగా రెండవ రోజు 11,116 మాషచక్ర ములతో దారిద్ర్య ఋణ బాధలను తొలగించి స్వర్ణమును, సిరిసంపదలను కలిగించే శ్రీ స్వర్ణాకర్షణ భైరవ హెూమమునిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు

# విధులపట్ల నిర్లక్ష్యం వహించే ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఉపేక్షించేది లేదు

**3 నెలల నుండి చెబుతున్నా టాయిలెట్ల నిర్మాణాలలో ఎటువంటి పురోగతి లేదు**
**సంక్షేమ వసతి గృహాలలో టాయిలెట్లు నిర్మాణ పనులు పూర్తి చేయాలి.**
**నిర్దేశించిన లక్ష్యాలు సాధించని అధికారులపై చర్యలు తప్పవు**

**ఏలూరు, నవంబర్ 7** ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు పనితీరుపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విధులపట్ల నిర్లక్ష్యం, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయని అధికారులను ఉపేక్షించేది లేదని, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను హెచ్చరిం చారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో, అంగన్వాడీ కేంద్రా లు, పర్యాటక శాఖకు చెందిన ప్రదేశాలలో టాయిలెట్లు నిర్మాణ పనులపై ఆర్ డబ్ల్యూ ఎస్., సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ శుక్రవారం ద్వారా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలకు టాయిలెట్లు మంజూరు చేసి 3 నెలల సమయం దాటినా ఇంకా టాయిలెట్లు నిర్మించకపోవడంతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టాయిలెట్లు నిర్మాణంలో



గత రెండు నెలల నుండి ఎటువంటి పురోగతి కనిపించని కామవరపుకోట,జీలుగుమిల్లి, కైకలూరు, ముదినేపల్లి, పోలవరం, కలిదిండి మండలాల ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారుల పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తంచేస్తూ, 24 గంటలలోగా పనులలో పురోగతి ప్రదర్శించని సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు.సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు మంజూరుచేసిన టాయిలెట్లు, త్రాగునీటి పనులు వెంటనే పూర్తి చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు తమ శాఖకు చెందిన వసతి గృహాలకు మంజూరైన పనులు పూర్తిఅయ్యేలా సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు చర్చించాలన్నారు. పనులు పూర్తి నాణ్యతతో ఉండేలా పర్యవేక్షించాలన్నారు. జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలలో టాయిలెట్లు పూర్తిగా వినియోగంలో ఉండాలని, త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని,వసతి గృహాల ఆవరణలో సంపూర్ణ పారిశుద్ధ్యం ఉండాలని,దోమల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ వసతి గృహాలకు అవసరమైన మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వసతి గృహాలలో విద్యార్థులకు దోమతెరలు అందించాలని, సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలన్నారు.దోమల కారణంగా విషజ్వరాలు ప్రబలకుండా వసతి గృహాల ఆవరణలో ఫాగింగ్ చేయించాలన్నారు. సంక్షేమ వసతి గృహాలలో నిరుపేద విద్యార్థులు విద్యనభ్యసిస్తుంటారని, వారికి కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంక్షేమ శాఖల అధికారులు సామజిక సేవ చేయడం లేదని, తీసుకునే జీతానికి న్యాయం జరిగేలా మానవతా దృక్పధంతో పనిచేయాలని కలెక్టర్ హితవు పలికారు.సిపిఒ వాసుదేవరావు, సంక్షేమ శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, వసతి గృహాల అధికారులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 13న జాతీయ లోక్అదాలత్



**పుంగనూరు,నవంబర్.07 :**రాష్ట్ర లీగల్ సర్వీసస్ అథారిటి ఆదేశాల మేరకు డిసెంబర్ నెల 13న జాతీయ లోక్అదాలత్ను నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్జడ్జి ఆరీఫాషేక్ తెలిపారు. ఆమె స్థానిక న్యాయవాదులు, అధికారులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్అదాలత్లో సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించనున్నట్లు తెలిపారు. రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకుంటే సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందని, మంచి వాతావరణంలో ప్రతి ఒక్కరు జీవించేందుకు వీలుంటుందని తెలిపారు.లోక్అదాలత్ తీర్పు తుదితీర్పు అని దీనిని దృష్టిలో ఉంచుకుని లోక్అదాలత్లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించేలా కృషి చేసి జయప్రదం చేయాలని కోరారు.

# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలసిన కళ్యాణ్ భరత్

**చౌడేపల్లి నవంబర్ 7 :**తాడేపల్లి వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి,వైఎస్సార్సీపీ అధ్యక్షులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన వైకాపా విద్యార్థి విభాగ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు.మాజీ మంత్రి,పుంగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సూచనలతో ఈ సమావేశానికి చౌడేపల్లె నుండి రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కళ్యాణ్ భరత్ మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న మెడికల్ కాలేజీల ప్రవేటీకరణను ఏవిధంగా అడ్డుకోవాలని,పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల సమస్యలపైన ఏవిధమైన పోరాటాలు చేయాలని,ప్రతి విద్యార్థికి ఏవిధంగా అండగా నిలవాలనే అంశాలపై దిశానిర్దేశం చేశారన్నారు.అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యార్థుల కోసం అమలు చేసినటువంటి అమ్మఒడి,విద్యాదీవెన,విద్యా కనుక,ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయటం,గోరు ముద్ద,నాడు-నేడు,మెడికల్







కాలేజీ ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాల చేశామని,మళ్లీ మనం అధికారంలోకి వచ్చాక అంతకు మించిన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారన్నారు.అనంతరం శాలువతో సన్మానించి బోయకొండ అమ్మవారి చిత్రపటాన్ని మరియు తీర్థ ప్రసాదాలు అందచేశారు.తాము విద్యార్థుల తరపున చేసిన సంక్షేమ హాస్టళ్ల బాట మరియు ఛలో మెడికల్ కాలేజీ ఇతర కార్యక్రమాల గురించి వివరించగా జగన్మోహన్ రెడ్డి కళ్యాణ్ భరత్ ని అభినందిస్తూ మరింత ఉత్సాహంగా,చురుకుగా కష్టపడి పనిచేయాలని,పార్టీలో కష్టపడింన వారికి సముచిత స్థానం ఉంటుందని తెలియజేశారన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ చిత్తూరు జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి నాగేంద్ర,విద్యార్థి నాయకుడు మల్లికార్జున,చరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో విశేష పూజలు





**చౌడేపల్లి నవంబర్ 7** :మండలం లోని పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి, అభయాంజనేయ స్వామికి,నాగభైరవ స్వామికి ఉదయమే ఆలయ అర్చకురాలు శ్రావణి పంచామృత అభిషేకం చేసి రంగురంగు పూలతో అమ్మవారిని అలంకరించి, అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు .ఈ పూజకు చెన్నైకి చెందిన జతిన్,పద్మ ప్రసూనలు ఉభయదారులుగా వ్యవహరించారు.

# పుంగనూరులో విద్యార్థుల సామూహిక వందేమాతరం ఆలాపన

**పుంగనూరు,నవంబర్.07 :**పుంగనూరు పట్టణంలో వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. దేశభక్తి ఉట్టిపడే ఈ గేయం జాతీయ చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. బసవరాజ బాలుర పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించి దేశభక్తిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు విద్యార్థుల్లో దేశప్రేమ, జాతీయ ఐక్యతను పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. వందేమాతరం గేయం మన దేశ చరిత్రలో అపారమైన ప్రాధాన్యం కలిగిందని, అది స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ప్రజలకు ఉత్సాహం నింపిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా అధికారి ఎంఈఓ నటరాజ రెడ్డి, సీఐ సుబ్బరాయుడు, ఎస్ఐ హరి ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# నారు పోసిన వారే నీరు పోయాలి

**మందు తాగే వాళ్ళని కాదు మందు అమ్మే వాళ్ళని పట్టుకోండి సార్ మండల ప్రజలు**

**కుందుర్పి, నవంబర్ 7 :** కుందుర్పి మండల పరిధిలోనే రెండు వైన్ షాపులు దాదాపు గా 20 బెల్ట్ షాపులు ఉన్నప్పటికీ ప్రజలు బయలు ప్రాంతాల్లో మందు త్రాగితే పోలీసులు... వేటాడి వేళ్లకు , వేళ్లగా పైన్లు వేసి మొబైల్స్ కూడా మందుబాబుల నుండి తీసుకెళ్ళడమే కాకుండా వారిని పబ్లిక్ లో వారికి మర్యాద లేకుండా చేస్తున్నారని, మందుబాబులు వాపోతున్నారు. మందుబాబులు...కోరడమేమనగా పోలీసులు మందు త్రాగెవరిపైన కాదు.... మందు అమ్మే వారిపైనా పోలీసుల ప్రతాపం చూపండి.... పబ్లిక్ ప్రదేశాల్లో ప్రజలు చర్చించుకుంటున్నారు...

# చిట్వేలి ముస్లిం కుటుంబాల వినతి ఉర్దూ పాఠశాల, అంగన్వాడీ కేంద్రానికి భవన వసతి కల్పించాలంటూ అభ్యర్థన

**చిట్వేలి, నవంబర్ 7 :**చిట్వేలి గ్రామంలోని ముస్లిం కుటుంబాలు శుక్రవారం నమాజ్ అనంతరం ఉర్దూ పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రానికి భవన వసతి కల్పించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిపత్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల తహసిల్దార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ ఉపసర్పంచ్ శ్రీ మహేష్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘ సభ్యులు మాట్లాడుతూ, గత వంద సంవత్సరాలుగా చిట్వేలి గ్రామంలో ఉర్దూ పాఠశాల ఉన్నప్పటికీ, ఇప్పటికీ పాఠశాలకు సరైన భవన సౌకర్యం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు దశాబ్దాలుగా చిట్వేలి ఎంపీపీ పాఠశాల ప్రాంగణంలోని పాత భవనంలోనే ఉర్దూ పాఠశాల కొనసాగు తుండగా, ఆ భవనం పైకప్పు పెచ్చులు ఊడిపడి ఎప్పుడైనా కూలిపోవడానికి అవకాశం ఉందని, విద్యార్థులు ప్రాణాలను పణంగా పెట్టి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అలాగే పాఠశాలలో మరుగుదొడ్లు లేవని, వంటశాల పొగలతో నిండిపోతుందని, కిటికీలు మూసుకోవాల్సిన పరిస్థితిలో సరైన గాలి, వెలుతురు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నారని పేర్కొన్నారు. వర్షాకాలంలో తరగతులు వరండాలో నిర్వహించాల్సి వస్తుందని, ఇలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ఉర్దూ పాఠశాలలో చేర్పించేందుకు వెనుకంజ వేస్తున్నారని చెప్పారు."విద్యా దానం మహాదానం", "నేటి బాలలే రేపటి భారత





పౌరులు" అనే సూత్రాన్ని ప్రతీ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని, ఉపాధ్యాయులు, పాఠ్యపుస్తకాలు ఉన్నా సరైన భవన సదుపాయం లేకుంటే విద్యా ప్రమాణాలు నిలబడవని సభ్యులు స్పష్టం చేశారు.చిట్వేలి గ్రామంలో సుమారు 300 ముస్లిం కుటుంబాల పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ప్రస్తుతం ఐదవ తరగతి వరకు ఉన్న ఉర్దూ పాఠశాలను ఏడవ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేసి ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలగా మార్చాలంటూ ప్రజా ప్రతినిధులను, విద్యాశాఖ ఉన్నతాధికారులను పలుమార్లు విన్నవించినప్పటికీ, ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సభ్యులు మరింతగా పేర్కొంటూ గ్రామంలోని జెండామాను వీధిలో సుమారు 150 ముస్లిం కుటుంబాలు నివసిస్తున్నాయని, ఆ ప్రాంతంలో పంచాయతీ స్థలంలో గతంలో నిర్మించిన మరుగుదొడ్లు కాలక్రమేణా కూలిపోయి ఆ స్థలం ప్రస్తుతం నిరుపయోగంగా ఉందని తెలిపారు. ఆ ప్రదేశంలో ఉర్దూ పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రం నిర్మిస్తే విద్యార్థులకు మాత్రమే కాకుండా మొత్తం ముస్లిం సమాజానికి కూడా ఎంతో మేలు జరుగుతుందని, పిల్లల విద్యాభ్యాసం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. చివరిగా గ్రామ పెద్దలు,మైనారిటీ ప్రతినిధులు మండల అధికారులను కోరుతూ"మా పిల్లల భవిష్యత్తు కోసం ఆ పంచాయతీ స్థలాన్ని ఉర్దూ పాఠశాల భవన నిర్మాణానికి కేటాయించండి. కొత్త భవనం నిర్మాణం ద్వారా చిట్వేలి గ్రామంలో విద్యా వెలుగు మరింత ప్రకాశిస్తుంది" అని విన్నవించారు.

# భూముల నమ్ముకున్న రైతులకు కాపాడండి.....

**రాయలసీమ ప్రాంతంలో బీడు భూములను సాగు భూములుగా చిత్రీకరించాలని....**

**జిల్లాకు బీడు భూములుగా ఉన్న 3 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి.... సిపిఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్.**

**రాయదుర్గం, నవంబర్ 07:**జిల్లాలో భూములు నమ్ముకున్న రైతులను కాపాడాలని, రాయలసీమ ప్రాంతంలో ఈడు భూములను సాగు భూములుగా చిత్రీకరించాలని, జిల్లాలో మూడు పాయింట్ 50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, ఏ ఎస్ ఎఫ్, ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు తదితరుల తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి హాద్రి నివా వస్తున్నప్పటికీ 40 టీఎంసీలు నీరు వచ్చే పరిస్థితి ఏరోజు లేదన్నారు. కాలువ వెడల్పు చేయడం వల్ల దాని సామర్థ్యం పెరగడం వల్ల ఇప్పుడు ఆ నీటిని పుష్కలంగా వినియోగించుకునే పరిస్థితి ఉన్నప్పటికీ.ఏ ప్రభుత్వం వచ్చిన రైతుల బీడు భూములను సాగు భూములుగా తెద్దామని ఎవరు కూడా ఆలోచన చేయకపోవడం శోచనీయం అన్నారు. వెనుకబడ్డ జిల్లాలకు మండలాలకు వర్షాలు అతి తక్కువ వచ్చే ప్రాంతాలకు ఈ హద్రీనివా నీరు సక్రమంగా వస్తున్నాయని, కాబట్టి వర్ష ప్రభావం లేని ప్రాంతాలు పూర్తిగా నష్ట పోతున్నాయని, కరువు జిల్లాలకు లక్షలు ఎకరాలుగా ఉన్న రాయలసీమ జిల్లాలకు ఆ నీటిని మళ్లించే ప్రయత్నం చెయ్యడం లేదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు బీడు భూములుగా ఉన్న 3 లక్షల 50 వేల ఎకరాలను సాగునీరు



తెస్తే ఈ ప్రాంత ప్రజల జీవితాలు మారే పరిస్థితి ఉంటుందని, లేదా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి జీవన విధానం కొనసాగించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఉంటుందన్నారు. గతంలో హద్రీనివ 40 టీఎంసీలు రావడం లేదని, డిస్ట్రిబ్యూటర్ ఇబ్బంది పడుతున్నాం అని ప్రభుత్వాలు చెప్తుంటే నిజమే అనుకున్నామ ని. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని కాలువ సామర్థ్యం పెరిగింది కాబట్టి. ఇతర బీడు భూములకు సాగునీరు అందించేల ప్రభుత్వాలు ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హాద్రినివ నీటి మళ్లించే దిశగా రాయలసీమ ప్రాంతానికి యుద్ధ ప్రాతిపదికన వచ్చే మార్చ్ నుంచి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని మంత్రి నార లోకేష్ కి తెలియ చేస్తున్నామన్నారు. హాద్రీనివ పై దృష్టి పెట్టాలని, భూమిని నమ్ముకున్న రైతులను కాపాడండి. అతి తక్కువ వర్షపాతం కరువు నేలల రాయలసీమ ప్రాంతాలకు నీరు ఇవ్వాలని సిపిఐ పార్టీ తరపున డిమాండ్ డిమాండ్ చేస్తున్నామన్నారు.రైతుల పంటలను అనంతపురంలో ఇతర ప్రాంతాలకు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి కార్గో విమానాశ్రయాన్ని నెల్కొల్పోతామని గతంలో ప్రభుత్వం వాగ్దానం చేసి కృషి చేశారు కానీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. వాటి పనులను పూర్తి చేసే చర్యలు తీసుకుంటే రైతాంగం బాగుపడే పరిస్థితి ఉంటుందన్నారు. 32.5 టీఎంసీల హెచ్ ఎల్ సి నుంచి నీరు రావాల్సి ఉంటే కాల్వ విస్తీర్ణం తక్కువ ఉన్నందున తీసుకోలేక్క పోతున్నామనీ మనకు కర్ణాటక ప్రభుత్వం నుంచి ఐదు టీఎంసీలు వస్తున్న ఉపయోగించుకోలేని పరిస్థితి ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి హెచ్.ఎల్.సి నీటిని సక్రమంగా వినియోగించునేల కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఈ రాయలసీమ ప్రాంత ప్రజలు జీవితాలు మారే అవకాశం ఉంటుందన్నారు. ఇటు హాద్రినివ నిర్లక్ష్యం చేస్తూ ఒకపక్క హెచ్ ఎల్ సి నీటిని వినియోగించుకోకుండా వదిలేస్తే మాత్రం ఇప్పటికే అత్యంత కరువు ప్రాంతంలో ఉన్నటువంటి రాయలసీమ ప్రజలు మరింత కరువు అంచులకు చేరి రాయలసీమను వదిలి కర్ణాటక, చెన్నై, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లి అక్కడ బేల్దారు పనులు చేసుకుంటూ ప్రమాదంల తో మృతి చెందుతూ నానా రకాల ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఈ రాయలసీమ ప్రాంత ప్రజలకు వస్తుందన్నారు. నీటిని మళ్ళించే ప్రయత్నాలపై కాలువలు వెడల్పు చేసే ఆలోచనలపై నారా లోకేష్ ఒకసారి దృష్టి సారించి ఈ ప్రాంత ప్రజలు భూములు నమ్ముకున్న రైతులకు నీటిని అందించి జీవితాలు మార్చే దిశగా ఆలోచన చేయాలని తెలియజేశారు. కళ్యాణ్ దుర్గం పర్యటన సందర్భంగా ప్రజలకు ఈ ప్రాంత వాసులకు స్పష్టమైన హామీలను ఇస్తూ వాటిని నెరవేర్చాలని సిపిఐ పార్టీ తరపున నారా లోకేష్ ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్ ,కార్యవర్గ సభ్యులు నాగార్జున , రాజేష్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు, కోట్రెష్ ఏపీ రైతు సంఘం రాయదుర్గం తాలూక అధ్యక్ష కార్యదర్శులు నర్సింలు, తిప్పేస్వామి. సిపిఐ ఏపీ రైతు సంఘం ఏఐఎస్ఎఫ్. ఏఐవైఎఫ్. నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఇకపై ప్రతి సమస్య ఉన్నతాకారుల దృష్టికి

**విజన్ యాక్షన్ యూనిట్ ఏర్పాటు.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో సమూల మార్పు.**

**రాయదుర్గం ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**రాయదుర్గం, నవంబర్ 07:**ఆర్థిక వ్యవహారాలతో సంబంధంలేని ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుంచి ఒక క్రమబద్ధతిలో ఎక్కడికక్కడ అర్జీల స్వీకరణ జరగాలని, వాటిని వీలైనంత వరకు అక్కడే పరిష్కరింప చేయాలని మంత్రి నారా లోకేష్ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇప్పటికే అనేకసార్లు ప్రజా దర్బారు పేరుతో తాము ప్రజల నుంచి వినతులు స్వీకరించామన్నారు.ఇది నిరంతరము కొనసాగే ఓ ప్రక్రియకాగా... తాజాగా ఒక మార్పు చేశారన్నారు. ప్రతి నియోజకవర్గానికి "విజన్ యాక్షన్ యూనిట్" గా మార్పు చేశారన్నారు. ఎమ్మెల్యే చైర్మన్ గా, స్పెషలాఫీసర్ కన్వీనర్ గా మరో ఐదు మంది సిబ్బందితో కలిపి పనిచేయడం జరుగుతుందన్నారు. విజన్ 2047 అమలకు ఈ యూనిట్ నియోజకవర్గంలో పనిచేస్తుందని తెలియజేశారు. కుటుంబ ఆర్థిక ప్రమాణాల పెంపు,నియోజకవర్గంలో ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించడం, ప్రజా సౌకర్యాలను మెరుగు పరచడంపై దృష్టి పెడుతుందన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ సిస్టం





(పిజిఎస్) ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను ఇదివరలో ముఖ్యమంత్రి, ఉన్నతాధికార్ల పర్యవేక్షణ వరకు ఉండేదన్నారు. తాజాగా ఎమ్మెల్యేల పరిశీలనకు కూడా అవకాశం కల్పించారన్నారు. ఎమ్మెల్యేకి అందిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపిన తర్వాత... సంబంధిత ఫిర్యాదు ఎన్ని రోజుల్లో పరిష్కారమయ్యింది? చేయకపోతే అందుకు కారణాలు ఏమిటన్న విషయాన్ని ఉన్నతాధికారులు పరిశీలిస్తారన్నారు. తదుపరి వీటిపై సమీక్షించడం జరుగుతుందన్నారు. ప్రజలిచ్చిన అర్జీలకు సంబంధించిన సమాచారం సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు కూడా చేరవేయడం జరుగుతుందన్నారు. ఆర్థిక వ్యవహారాలతో సంబంధం లేనివి, కాస్త మనసు పెడితే అధికారులు చేయగలిగినవి పరిష్కారమయ్యేందుకు అవకాశాలు ఉంటాయనీ వివరించారు. న్యాయస్థాలలో నడుస్తున్నవి, కుటుంబ వివాదాల్లో ఏళ్ల తరబడి నానుతున్న భూమి, ఇతరాత్ర దీర్ఘకాలిక సమస్యలను ఇప్పటికిప్పుడు పరిష్కరించడం కష్టమవుతుందన్నా రు. భూముల రీ సర్వే జరిగిన గ్రామాల్లో అనేక కొత్త సమస్యలు వచ్చి ఉంటాయన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని డి హీరేహాల్ మండలం, మలపనగుడి గ్రామానికి చెందిన కొందరు రైతుల భూ సర్వే నెంబర్లు అటవీ భూముల జాబితాలో చేర్చారని ఉదాహరించారు. ఉన్నతాధికారుల దృష్టికి ఇదివరకే ఈ సమస్య తీసుకెళ్లి పరిష్కార మార్గాన్ని పరిశీలించడం జరుగుతోందని తెలియజేశారు. ఇలాంటి ఉమ్మడి సమస్యలు ఉన్న వాటిని ఇకపై అత్యంత ప్రాధాన్యత కింద గుర్తించి పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే కాలవ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, బండి చిన్న, పోరాళ్ల పురుషోత్తం, మండల కన్వీనర్లు కాదలూరు మోహన్ రెడ్డి, కురుబ హనుమంతు, గాజుల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుడు నారే సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన టిడిపి శ్రేణులు

**పీలేరు, నవంబర్ 7 :**తెలుగుదేశం పార్టీ దొడ్డిపల్లి ఇంచార్జ్ నారే సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలోని ప్రతి వర్గ ప్రజలు పాల్గొని వేడుకను ఉత్సవంగా మార్చారు. ఈ సందర్భంగా నారే సతీష్ రెడ్డి కేక్ కట్ చేసి, గ్రామ ప్రజలతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. స్థానికులు ఆయనకు దీర్ఘాయుష్షు, రాజకీయ జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని వగళ్ల యూనిట్ ఇంచార్జ్ వెంకటరత్నం సమన్వయం చేయగా, అనేక మంది యువతీ యువకులు, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సమాజ సేవ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటున్న నాయకుడిగా నారే సతీష్ రెడ్డిని పలువురు ప్రసంశించారు. కార్యక్రమం అనంతరం స్వీట్లు పంచి ప్రజలకు విందు కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కె.వి పల్లి మండలం వగల క్లస్టర్ ఇంచార్జ్ వెంకటరత్నం, మార్కెట్ డైరెక్టర్ కిషోర్, జనసేన నాయకులు మోహన, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలకు శ్రీకారం చుడతాం

**ఎస్ఎఫ్ఐ జీపు యాత్ర ముగింపు సభలో రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్.....**





**రాయదుర్గం నవంబర్ 07:**జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కా రానికై ఐదు రోజుల పాటు దాదాపు 500 కిలోమీటర్ల జీపు యాత్ర రాయదుర్గం పట్టానానికి చేరుకుంది. ఈ సందర్భంగా రాయదుర్గం పట్టణంలో జిపుయాత్ర ముగింపు సభను ఏర్పాటు చేశారు.ఈ ముగింపు సభకు ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ పాల్గొన్నారు.మొదట రాయదుర్గం పట్టణంలోనీ జూనియర్ కళాశాల నుండి పెద్ద ఎత్తున విద్యార్థుల ర్యాలీ ప్రదర్శన అనంతరం బహిరంగ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్, అనంతపురం జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి, రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ మాట్లాడుతూ! జిల్లా వ్యాప్తంగా ఐదు రోజుల పాటు ఎస్ఎఫ్ఐ జీపు యాత్ర నిర్వహించామని అందులో విద్యారంగంలో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. సంక్షేమ హాస్టల్లో విష సర్పాలకు నిలయాలుగా మారాయి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని కనీసం కళాశాలలో మధ్యాహ్న భోజనం తినేందుకు భోజనశాలలకు దిక్కులేని పరిస్థితికి చేరుకుందన్నారు. అలాగే కేజీబీవీలకు ఆట స్థలాలు లేవని రెగ్యులర్ అధ్యాపకులు లేని దుస్థితి నెలకొందన్నారు. ఇటువంటి సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామన్నారు.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్ మాట్లాడుతూ! కరువుకు ఏమైనా అనంతపురం జిల్లాలో విద్యారంగంలో అనేక సమస్యలు ఉంటే కనీసం పట్టించుకుండే పరిస్థితిలో కూటమి ప్రభుత్వం లేదన్నారు. 6800 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలో ఉంటే ఎస్ఎఫ్ఐ నిర్వహించిన చలో కలెక్టరేట్ సందర్భంగా తుతూ మంత్రంగా 400 కోట్లు మాత్రం విడుదల చేశారు. అలాగే ఓవైపు మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ పేరుతో త్రిబుల్ పి విధానాన్ని తీసుకొచ్చి మెడికల్ విద్యను అస్తవ్యస్తము చేస్తున్నారు. అలాగే జీవో నెంబర్ 17 18 రద్దు చేస్తామని చెబుతూ మరోవైపు జీవో నెంబర్ 20 21 22 లో తీసుకొచ్చి రాష్ట్రంలో రెండువేల పాఠశాలలను విలీనం చేశారన్నారు. ఇంటర్ కళాశాలల తమ మంత్రి నారాయణ కోసం సమయాన్ని మార్చివేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థునులకు తీవ్ర ఇబ్బందులపాలుకు గురి చేస్తున్నారన్నారు. అలాగే నెల్లూరు జిల్లాలో అయితే నేమి నారాయణ విద్యాసంస్థల్లో అయితేనేమి పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా విద్యాశాఖ మంత్రి స్పందించలేదన్నారు. ఇలాగే ఉంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలకు ఎస్ఎఫ్ఐ శ్రీకారం చుడుతుందన్నారు.పరమేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఐదు రోజులపాటు సంక్షేమ హాస్టల్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,జిల్లా పరిషత్ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకుల పాఠశాలలు సందర్శించామ న్నారు.ఒక్కొక్క విద్యాసంస్థల్లో ఒక్కో రకమైన ఇబ్బందుల్లో ఉన్నాయన్నారు. మొదట అనంతపురం పట్టణంలో ప్రారంభమైన యాత్ర గార్లదిన్నె మండలానికి చేరుకుందని అక్కడ మైనారిటీ గురుకుల పాఠశాలలో సమస్యలు తీష్ట వేసుకొని కూర్చున్నాయన్నారు. అక్కడ ఆరు గదులు ఉంటే ఆ గదుల్లోనే తరగతి గదులు నిర్వహిస్తూ, అక్కడే హాస్టల్ గా విద్యార్థులు నిద్రిస్తూ, భోజనం టైంలో అక్కడే భోజనాలు చేసే దుస్థితి ఉందన్నారు. అలాగే సింగనమలలో విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ బైపీసీ కోర్సులు లేవని దీంతో అనంతపురం కేంద్రానికి వెళ్లే పరిస్థితి ఉందన్నారు. అలాగే తాడిపత్రి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆటస్థలం ఉన్నా కూడా చిన్నపాటి వర్షానికి చెరువును తలపిస్తుందన్నారు. ఆ కళాశాల ముందు వైపు ఎమ్మెల్యే ఆస్మిత రెడ్డి గారు వెనుకల వైపు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి గారు ఉన్నారని వారు నిరంతరం విమర్శించుకోవడానికి తప్ప సమస్యలను పట్టించుకోకుండే పరిస్థితుల్లో లేనన్నారు. అలాగే యాడికి పట్టణంలో జూనియర్ కళాశాల లేదన్నారు. గుత్తి పట్టణంలో విద్యార్థునుల కళాశాలకు పోవడానికి దారి లేని పరిస్థితి ఉందన్నారు. అలాగే అనుబంధంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో లేక విద్యార్థులు చదువు ను ముగించుకునే పరిస్థితి ఉందన్నారు. గుంతకల్లు పట్టణంలో కూడా మైనారిటీ పాఠశాలకు భవనాలు లేని పరిస్థితులు ఉన్నాయని, జూనియర్ కళాశాలకు మరియు పాఠశాలకు అనుబంధంగా హాస్టల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఉరవకొండ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ బాలికలు మరియు బాలుర కళాశాలకు బిల్డింగ్స్ లేక ఆరుబయటే చదువుకున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. అలాగే ఐటిఐ కళాశాలకు పక్కా భవనం లేదన్నారు. ఆత్మకూరు పట్టణంలో కేజీబీవీ విద్యార్థులకు ఆటస్థలం లేదని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే కళ్యాణదుర్గం పట్టణంలో సమస్యలకు కేంద్రంగా ఉందన్నారు. రాయదుర్గం పట్టణంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయాలన్నారు. అలాగే గుమ్మగట్టు కనేకల్లు ప్రాంతాలకు గురుకుల పాఠశాలలో భవనాలు ఏర్పాటు చేయడం లో విఫలమయ్యారని అన్నారు. ఇలా అనంతపురం జిల్లా వ్యాప్తంగా విద్యారంగం సమస్యల వలయంలో చిక్కుకుందన్నారు. ఈ సమస్యలను ఒక డాక్యుమెంట్ రూపంలో జిల్లా కలెక్టర్ గారికి సమర్పిస్తామని ఈ సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు శివ, భీమేష్, అరుణ్ రషీద్, వంశి,శాంతిరాజ్ జిల్లా నాయకులు విజయ్, ఓము, శశివర్మ, తదితరులు పాల్గొన్నారు

# బుల్లెట్ లింగమయ్య కుమారుడు కాయల గౌతమ్ కి ఈరోజు పుట్టినరోజు శుభాకాంక్షలు వాల్మీకి సేవాదళ్ సంఘం పార్లమెంట్ అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య సైన్యం



**తాడపత్రి ప్రతినిధి నవంబర్ 7 :** పెద్దపప్పూరు మండలం చాగల్లు గ్రామంలో బుల్లెట్ లింగమయ్య గారి కుమారుడు కాయల గౌతమ్ గారికి పుట్టినరోజు సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు.శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ మీపై ఉండాలి, ఆరోగ్యంగా, ఆనందంగా, విజయవంతమైన జీవితం గడపాలని కోరుకుంటూ వాల్మీకి సేవాదళ్,రైతు సంఘం నాయకుడు పుష్ప నారాయణరెడ్డి,బోడాయిపల్లి ఆది వాల్మీకి సహాయ కార్యదర్శి ఎస్సీ ఎస్టీ గంగరాజు (తాడిపత్రి),ఎమ్మార్పీఎస్ అనంతపురం సాయికుమార్,పెద్దపప్పూరు మండల నాయకుడు, వాల్మీకి మండల కన్వీనర్ రాజసింహ గార్లు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.వాల్మీకి సేవాదళ్ సైన్యం తరపున జై వాల్మీకి! జై జై వాల్మీకి

# మేగనూరులో వైసిపి కోటి సంతకాల సేకరణ



**గూడూరు :** ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు మండలం మేగనూరు, అయ్యవారిపాలెం గ్రామాల్లో వైసీపీ రచ్చబండ,కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పాల్గొన్నారు.కోటి సంతకాల సేకరణ ఉద్యమ కార్యచరణను ప్రజలకు వివరించి ప్రజల నుంచి సంతకాలు స్వీకరించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి మరలా జగన్ ను ఏపీ ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యమని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ అన్నారు.పార్టీలో కష్టపడే ప్రతి నాయకుడు,కార్యకర్తకి,గౌరవం,విలువ దక్కేలా జగన్ మోహన్ రెడ్డి భరోసా ఇస్తున్నారని అన్నారు.పేద వారి కోసం తీసుకువచ్చిన మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం కాకూడదనే లక్ష్యంతోనే కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి జగన్ పిలుపునిచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఊటుకూరు యామిని, వైసీపీ గూడూరు మండల అధ్యక్షులు మల్లు విజయకుమార్ రెడ్డి,ఊటుకూరు మహేందర్ రెడ్డి,మెట్ట రాధాకృష్ణరెడ్డి,ఎల్ల శ్రీనివాసులురెడ్డి, ఇందుకూరు జనార్ధన్ రెడ్డి ఇంకా పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సచిన్, రోహిత్ కాదు 'అత్యుత్తమ వన్డే క్రికెటర్' కోహ్లీనే




వన్డేల్లో అత్యుత్తమ ఆటగాడు ఎవరు?' అనే చర్చ ఎప్పటినుంచో నడుస్తోంది. సచిన్ టెండూల్కర్, రికీ పాంటింగ్ విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ.. 'ఈ నలుగురిలో గ్రేటెస్ట్ ఎవరు?' అని తేల్చడం చాలా కష్టమని, ఎవరి కివారే గొప్పని కొందరు వాదించారు. అయితే.. ఆస్ట్రేలియా దిగ్గజం స్టీవ్ వా మాత్రం తన ఓటు కోహ్లీకే అంటున్నాడు. వన్డే క్రికెట్‌లో ఆల్ టైమ్ గ్రేట్ ఆటగాడు విరాటేనని కుండబద్దలు కొట్టేశాడీ ఆసీస్ మాజీ సారథి. అలాఅనీ అతడు రికార్డులు చూసి ఈ మాట చెప్పడం లేదు. కోహ్లీ ఆటను, ప్రతిభను, స్ఫూర్తినిచ్చే వ్యక్తిత్వాన్ని కలగలిపి ఈ ప్రకటన చేశాడు.ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగుతున్న విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటనను ఘనంగా ముగించాడు. వచ్చే వన్డే వరల్డ్ కప్‌తో కెరీర్ ముగించాలనుకుంటున్న విరాట్‌పై స్టీవ్ వా ప్రశంసలు కురిపిం చాడు. గురువారం యాషెస్ ట్రోఫీ ఆవిష్కరణ సమయంలో మీడియాతో మాట్లాడిన ఆసీస్ మాజీ కెప్టెన్ తనకు కోహ్లీ ఆట అంటే ఎంతో ఇష్టమని చెప్పాడు. 'నిలకడగా రాణించడం, పరుగులు సాధించాలనే ఆకలితో ఉండడం వంటి లక్షణాల ద్వారా కోహ్లీ ప్రపంచ క్రికెట్‌లో కొత్త ప్రమాణాలు నెలకొల్పాడు. ఒకతరంలో మాత్రమే కనిపించే క్రికెటర్లలో విరాట్ ఒకడు. అతడు అసాధారణ ప్రతిభావంతుడు. అందుకే అవకాశం దొరికితే కచ్చితంగా కోహ్లీ ఆట చూడండి' అని అభిమానులను కోరాడు స్టీవ్ వా.ప్రపంచానికి విరాట్, రోహిత్ రూపంలో ఇద్దరు గొప్ప వన్డే ప్లేయర్లను భారత్ అందించిందని స్టీవ్ వా అభిప్రాయపడ్డాడు. 'కోహ్లీ, రోహిత్ ఇద్దరూ ఆల్‌టైమ్ గ్రేట్ క్రికెటర్లు. అయితే.. హిట్‌మ్యాన్ కంటే కోహ్లీ ఇంకా గ్రేట్. వన్డే క్రికెట్‌లో అత్యుత్తమ ఆటగాడు అతడు. రోకో ఆట చూడాలని అందరూ ఆశపడుతారు. ఆస్ట్రేలియాలోని గోల్డ్ కోస్ట్ ప్రజలు కూడా వీరిద్దరు చెలరేగి ఆడడాన్ని ఆస్వాదిస్తారు. అయితే.. ప్రస్తుతం విరాట్, రోహిత్‌లు అన్ని మ్యాచ్‌లు ఆడడం లేదు' అని స్టీవ్ వా పేర్కొన్నాడు.సచిన్ కంటే ముందేరన్ మెషీన్‌గా అభిమానులకు సుపరిచితమైన కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటనలో రికార్డులు నెలకొల్పాడు. తన సుదీర్ఘ కెరీర్లో తొలిసారి వరుసగా రెండు వన్డేల్లో డకౌట్లతో నిరాశపరిచిన విరాట్.. సిడ్నీలో మాత్రం అలరించాడు. సూపర్ ఫిఫ్టీ బాదిన అతడు 50 ఓవర్ల ఫార్మాట్లో అత్యధిక పరుగులు సాధించిన రెండో క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. సిడ్నీ వన్డేలో 52 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద.. కుమార పేరిట ఉన్న అత్యధిక పరుగుల రికార్డును బద్ధలు కొట్టాడీ స్టార్ క్రికెటర్.

# టీ20 క్రికెట్‌లో మోస్ట్ డేంజరస్ బ్యాటర్లు 30 బంతుల్లోపే సెంచరీలు



టీ20 క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ప్రపంచ రికార్డును సృష్టించిన ప్రపంచంలోని ఐదుగురు ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్స్ ఉన్నారు. ఈ జాబితాలోని టాప్ 3 బ్యాటర్లకు భారతదేశంతో లోతైన సంబంధం ఉంది. ఈ ఐదుగురు ప్రమాదకరమైన బ్యాటర్స్ క్రీజులో బ్యాటింగ్‌కు వచ్చినప్పుడల్లా, ప్రత్యర్థి జట్టు బౌలర్లు తేలిపోతుంటారు. ఈ జాబితాలోని ఒక బ్యాటర్ చాలా దంజరస్ ప్లేయర్ కూడా ఉన్నాడు. అతను కేవలం 27 బంతుల్లోనే సెంచరీతో చెలరేగిపోయాడు. టీ20 క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ప్రపంచ రికార్డును సృష్టించిన ప్రపంచంలోని ఆ ఐదుగురు తుఫాన్ బ్యాటర్లను పరిశీలిద్దాం..1. సాహిల్ చౌహాన్ (27 బంతుల్లో సెంచరీ): భారత సంతతికి చెందిన ఎస్టోనియన్ క్రికెటర్ సాహిల్ చౌహాన్ ప్రస్తుతం టీ20 క్రికెట్, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. జూన్ 17, 2024న, సైప్రస్‌తో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ 27 బంతుల్లో సెంచరీ సాధించాడు. చౌహాన్ 41 బంతుల్లో 144 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని స్ట్రైక్ రేట్ 351.21. చౌహాన్ ఇన్నింగ్స్‌లో 18 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. చౌహాన్ హర్యానాలోని మనక్‌పూర్ దేవీలాల్ గ్రామం (పింజోర్) నుంచి వచ్చాడు. ఫిబ్రవరి 19, 1992న జన్మించిన చౌహాన్ క్రికెట్ కెరీర్‌ను కొనసాగించడానికి ఎస్టోనియాకు వెళ్లాడు.2. ఉర్విల్ పటేల్ (28 బంతుల్లో సెంచరీ): 2024-25 సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ (%వాహీూ%) సీజన్‌లో గుజరాత్ తరపున ఆడుతున్నప్పుడు, నవంబర్ 27, 2024న త్రిపురతో జరిగిన టీ20ఐ మ్యాచ్‌లో భారత 26 ఏళ్ల తుపాన్ బ్యాటర్ ఉర్విల్ పటేల్ 28 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. మొత్తం టీ20 క్రికెట్‌లో ఒక భారతీయ బ్యాటర్ చేసిన వేగవంతమైన సెంచరీ ఇది. ఉర్విల్ పటేల్ 28 బంతుల్లోనే సెంచరీ సాధించి 35 బంతుల్లో 113 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఉర్విల్ పటేల్ 322.85 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. 12 సిక్సర్లు, 7 ఫోర్లు బాదాడు. ఉర్విల్ పటేల్ ఒక భారతీయ క్రికెటర్, దూకుడుగా ఉండే కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ కం చురుకైన వికెట్ కీపర్. ఉర్విల్ పటేల్ గుజరాత్ తరపున దేశవాళీ క్రికెట్ ఆడుతాడు. %ఖూా% 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) తరపున 3 మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉర్విల్ పటేల్‌కు లభించింది. ఉర్విల్ పటేల్ అక్టోబర్ 17, 1998న గుజరాత్‌లోని మెహ్సానాలో జన్మించాడు.3. అభిషేక్ శర్మ (28 బంతుల్లో సెంచరీ): ఉర్విల్ పటేల్ తర్వాత, డిసెంబర్ 5, 2024న మేఘాలయతో జరిగిన సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీ 2024 టోర్నమెంట్ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ 28 బంతుల్లోనే సెంచరీ చేశాడు. మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ 29 బంతుల్లోనే 106 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అభిషేక్ శర్మ ఇన్నింగ్స్‌లో 11 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. ఈ కాలంలో అభిషేక్ శర్మ స్ట్రైక్ రేట్ 365.51గా ఉంది. అభిషేక్ శర్మ వయసు 24 సంవత్సరాలు. ఈ బ్యాటర్ సెప్టెంబర్ 4, 2000న జన్మించాడు. అభిషేక్ శర్మ టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 2 సెంచరీలు చేశాడు. అభిషేక్ శర్మ మే 12, 2018న ఢిల్లీ డేర్‌డెవిల్స్ తరపున ఆడుతూ ఐపీఎల్‌లోకి అడుగుపెట్టాడు. అభిషేక్ శర్మ దేశీయ క్రికెట్‌లో పంజాబ్ తరపున ఆడుతున్నాడు.4. మహ్మద్ ఫహాద్ (29 బంతుల్లో సెంచరీ): జులై 12, 2025న బల్గేరియాతో జరిగిన ముక్కోణపు టీ20 సిరీస్‌లో బల్గేరియాతో జరిగిన టీ20 మ్యాచ్‌లో టర్కీకి చెందిన తుఫాన్ బ్యాట్స్‌మన్ ముహమ్మద్ ఫహాద్ 29 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. బల్గేరియాతో జరిగిన ఈ మ్యాచ్‌లో ముహమ్మద్ ఫహాద్ 34 బంతుల్లోనే 120 పరుగులు చేశాడు. ముహమ్మద్ ఫహాద్ ఇన్నింగ్స్‌లో 12 సిక్సర్లు, 10 ఫోర్లు ఉన్నాయి. ఈ కాలంలో ముహమ్మద్ ఫహాద్ స్ట్రైక్ రేట్ 352.94. టర్కీకి చెందిన ఈ 38 ఏళ్ల తుఫాన్ బ్యాటర్ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 237.07 స్ట్రైక్ రేట్, 52.75 సగటుతో 211 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ ఉన్నాయి5. క్రిస్ గేల్ (30 బంతుల్లో సెంచరీ): 2013 ఏప్రిల్ 23న ఐపీఎల్‌లో పూణే వారియర్స్ ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ దిగ్గజ బ్యాట్స్‌మన్ క్రిస్ గేల్ 30 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఆ తర్వాత గేల్ 66 బంతుల్లో 175 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇప్పటివరకు ప్రపంచంలో ఏ బ్యాట్స్‌మన్ కూడా గేల్ ఐపీఎల్‌లో సాధించిన 175 పరుగుల రికార్డును బద్దలు కొట్టలేకపోయాడు. ఈ ఇన్నింగ్స్‌లో, గేల్ 265.15 స్ట్రైక్ రేట్‌తో 13 ఫోర్లు, 17 సిక్సర్లు బాదాడు.

# గంభీర్ మెసేజ్ అదిరిపోయే సిక్స్ కొట్టిన శివం దూబే



ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టీ20 మ్యాచ్ లో భారత్167 పరుగులు చేసింది. టాస్ ఓడి.. తొలుత బ్యాటింగ్ కు దిగిన భారత్ ఎనిమిది వికెట్లు కోల్పోయి.. 167 పరుగులు చేసింది. భారత్ ఓపెనర్ గిల్ (46) తృటిలో హాఫ్ సెంచరీ ని మిస్ చేసుకున్నాడు. అంతేకాక కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్(20) స్వల్ప స్కోర్ కే వెనుదిరిగి నిరాశపరిచాడు. ఇది ఇలా ఉంటే.. ఈ మ్యాచ్ లో టీమిండియా యంగ్ ప్లేయర్ శివం దూబే కళ్లు చెదిరే సిక్స్ కొట్టాడు. అతడు కొట్టిన సిక్సర్ కు బంతి స్టేడియంపై పడింది. దీనికి సంబంధించి వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఈ అద్భుతమైన బౌండరీ కొట్టే ముందు ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్.. శివం దూబెకు ఓ సందేశం పంపినట్లు తెలుస్తుంది. బెంచ్ మీద ఉన్న సహచరుడు రింకూ సింగ్ ద్వారా గౌతమ్ గంభీర్ మెసేజ్ పంపారు. డ్రింక్ తీసుకుని దూబే వద్దకు వచ్చిన రింకూ సింగ్.. అతనికి ఏదో చెప్పాడు. అనంతరం అక్కడి నుంచి రింకూ సింగ్ వెళ్లిపోయాడు. తర్వాత కాసేపటికే శివం దూబే అద్భుతమైన సిక్సర్ కొట్టాడు.ఆస్ట్రేలియన్ స్పిన్నర్ ఆడమ్ జంపా బౌలింగ్‌లో దూబే ఈ అద్భుతమైన సిక్స్ ను కొట్టాడు. ఆ సమయంలో జంపా బంతిని ఆఫ్ స్టంప్ వెలుపల టాస్-అప్ డెలివరీ ఇచ్చాడు. శివం దూబే తన పూర్తి బలాన్ని ప్రదర్శించి.. ఆ బంతిని కొట్టడంతో ఓవల్ వెలుపలికి వెళ్లింది. అయితే మంచి ఫామ్ లో కనిపించిన శివం దూబే 12వ ఓవర్లో నాథన్ ఎల్లిస్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు. దూబే 18 బంతుల్లో ఒక ఫోర్, ఒక సిక్సర్ తో 22 పరుగులు చేశాడు. మొత్తంగా శివం దూబే కొట్టిన బౌండరీ వీడియో సోషల్ మీడియాలో వైరల్

# జీతం ట్రిలియన్ డాలర్లు ఆనందం పట్టలేక రోబోతో కలిసి డ్యాన్స్ చేసిన మస్క్



ప్రపంచ కుబేరుడు, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ సంచలనం సృష్టించారు. కార్పొరేట్ చరిత్రలోనే అత్యధిక జీతం అందుకుంటున్న సీఈవోగా ఆయన రికార్డు క్రియేట్ చేశారు. జీతం కిందమస్క్‌కు ట్రిలియన్ డాలర్లు ఇచ్చేందుకు టెస్లా కంపెనీ షేర్‌హోల్డర్లు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో జరిగిన టెస్లా వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మస్క్ ఆనందానికి అవధులు లేవు. ఈ గుడ్‌న్యూస్‌ను తన సంస్థకు చెందిన హ్యూమనాయిడ్ రోబోస్‌తో సెలబ్రేట్ చేసుకున్నారు. రోబోలతో కలిసి ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ మస్క్ సందడి చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.జీతం కింద మస్క్‌కు ట్రిలియన్ డాలర్లు ఇచ్చేందుకు టెస్లా కంపెనీ షేర్‌హోల్డర్లు ఆమోదించారు. వార్షిక కంపెనీ మీటింగ్‌లో మస్క్ జీతంపై నిర్ణయం తీసుకున్నారు. దీంతో పే ప్యాకేజీలో కొత్త రికార్డు క్రియేట్ అయ్యింది. కంపెనీకి చెందిన షేర్‌హోల్డర్లలో 75 శాతం ఓట్లు ఆయనకు అనుకూలంగా వచ్చాయి. ఇప్పటికే ప్రపంచ కుబేరుడైన మస్క్.. ఇప్పుడు తన సంపదను మరింత పెంచుకోనున్నారు. అయితే రాబోయే పదేళ్లలో ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ టెస్లా మార్కెట్ వాల్యూ ఆయన మరింత పెంచాల్సి ఉంటుంది. ఒవకేళ షేర్‌హోల్డర్లు అనుకున్నట్లు మస్క్ తన లక్ష్యాలను సాధిస్తే, అప్పుడు ఆయనకు లక్షల సంఖ్యలో షేర్లు కలిసిరానున్నాయి.మస్క్‌కు ట్రిలియన్ డాలర్ల పే ప్యాకేజీ అందాలంటే ఆయన ముందు కొన్ని టార్గెట్లను పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం టెస్లా మార్కెట్ విలువ 1.4 ట్రిలియన్ల డాలర్లుగా ఉన్నది. అయితే ఆ మార్కెట్ విలువను ఆయన 8.5 ట్రిలియన్ డాలర్లకు చేర్చాల్సి ఉంటుంది. స్వీయ డ్రైవింగ్ చేస్తున్న లక్షల సంఖ్యలో రోబోట్యాక్సీ వాహనాలను ఆయన కమర్షియల్ ఆపరేషన్‌లోకి తీసుకురావాల్సి ఉంటుంది. ఒకవేళ అన్నీ అనుకుల్లే సాగితే, ప్రపంచ కుబేరుడు మస్క్ ప్రపంచంలోనే తొట్టతొలి ట్రిలియనీర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ఎస్‌జీబీ రిటర్న్స్ అదుర్స్ 2017-18 సిరీస్ మెచ్యూరిటీ తేదీని ప్రకటించిన ఆర్బీఐ



సావరిన్ గోల్డ్ బాండ్ల (ఎస్‌జీబీ)లో పెట్టుబడులు పెట్టిన మదుపరుల పంట పండింది. 2017-18 ఎస్‌జీబీ సిరీస్ మెచ్యూరిటీ తేదీలను ఆర్బీఐ ప్రకటించింది. దీంతో ఇన్వెస్టర్లకు 317 శాతం రాబడులు వస్తున్నాయి. కాగా, గత కొన్నేండ్లుగా బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గత నెలలో ఆల్‌టైమ్ హై రికార్డులూ నమోదైన సంగతీ విదితమే. ఇదిలావుంటే 2017-18 ఎస్‌జీబీ సిరీస్-6 తుది విమోచన విలువను ఆర్బీఐ విడుదల చేసింది. గురువారమే (నవంబర్ 6) దీని మెచ్యూరిటీ తేదీ. ఈ సిరీస్ తొలి ఇష్యూ 2017 నవంబర్ 6న జరిగినది తెలిసిందే.ఇదీ సంగతి.సావరిన్ గోల్డ్ బాండ్లకు ఫిక్స్‌డ్ వడ్డీరేటు ఉంటుంది. ఏడాదికి ఇది 2.50 శాతం. ఏటా రెండుసార్లు వడ్డీని మదుపరుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు. తుది వడ్డీ చెల్లింపులు మాత్రం మెచ్యూరిటీ సమయంలో అసలు మొత్తాలతోనే జరుగుతాయి. కాగా, వ్యక్తిగత మదుపరులు ఈ ఎస్‌జీబీల రిడెంప్షన్‌పై ప్రత్యేకంగా మూలధన లాభాల పన్ను మినహాయింపును పొందగలరు. అయితే కంపెనీలు, హిందూ అవిభాజ్య కుటుంబాలు (హెచ్‌యూఎఫ్) లేదా ఇతరులకు వర్తించదు.317% రాబడులు ఇలా..సావరిన్ గోల్డ్ బాండ్లను కేంద్ర ప్రభుత్వం తరఫున ఆర్బీఐ జారీ చేస్తుంది. ఎస్‌జీబీ స్కీంలో గోల్డ్ బాండ్లు జారీ అయిన తేదీ దగ్గర్నుంచి 8 ఏండ్లు దాటిన తర్వాత మెచ్యూరిటీ ఉంటుంది. నిజానికి ఐదేండ్ల లాకిన్ పీరియడ్ తర్వాత ఎప్పుడైన ఉపసంహరించుకోవచ్చు. ఇక 2017-18లో వచ్చిన ఈ 6 సిరీస్‌కు సంబంధించి ఫైనల్ రిడెంప్షన్ వాల్యూను ఆర్బీఐ ఒక్కో యూనిట్‌కు రూ.12,066గా నిర్ణయించింది. బాండ్లు జారీ అయినప్పుడు ప్రామాణిక రేటు ప్రకారం గ్రాము విలువ రూ.2,945గానే ఉన్నది. ఆన్‌లైన్‌లో కొన్నవారికి రూ.50 రాయితీ వచ్చింది. దీంతో వారికి రూ.2,895కే లభించింది. ఈ లెక్కన ఇప్పుడు ఈ పెట్టుబడులపై వీరికి దాదాపు 317 శాతం రాబడులు వస్తున్నాయి. ఉదాహరణకు ఆర్బీఐ నిర్ణయించిన రిడెంప్షన్ వాల్యూ రూ.12,066 నుంచి ఈ రూ.2,895ని తీసేస్తే వచ్చే మొత్తం రూ.9,171 (వడ్డీ అదనం). దీన్ని (రూ.9,171) రూ.2,895తో భాగించి ఆ వచ్చే మొత్తాన్ని (రూ.3.1678) 100తో గుణిస్తే 316.78 శాతంగా తేలుతుంది. దీంతో పెట్టిన పెట్టుబడులపై 300 శాతానికిపైగా రాబడులను ఎస్‌జీబీ సిరీస్-6 ఇన్వెస్టర్లు పొందుతున్నారన్నమాట.

# మొబైల్ యూజర్లకు బిగ్ షాక్




సంవత్సరం చివరిలో లేదా కొత్త సంవత్సరం ప్రారంభంలో మీ ఖర్చులు మళ్లీ పెరగవచ్చు. మొబైల్ రీఛార్జ్‌లు మరింత ఖరీదైనవి కావచ్చు. నివేదికల ప్రకారం.. టెలికాం పరిశ్రమ మరోసారి టారిఫ్‌లను పెంచాలని యోచిస్తోంది. ఏ టెలికాం కంపెనీలు రీఛార్జ్‌ల ధరలను పెంచుతాయి? 2024 తర్వాత మొబైల్ టారిఫ్‌లు మరోసారి పెరగనున్నాయి. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్-ఐడియా (%ఎఱ) -% దేశంలోని ఈ మూడు ప్రసిద్ధ, ఎక్కువగా ఉపయోగించే టెలికాం కంపెనీలు తమ మొబైల్ రీఛార్జ్ ధరలను పెంచబోతున్నాయి. ఈ టెలికాం కంపెనీలు రాబోయే ఒకటి లేదా రెండు నెలల్లో రీఛార్జ్ ధరలను పెంచుతాయి . టారిఫ్ దాదాపు 10 శాతం పెరగవచ్చు.దీనిపై అధికారిక ప్రకటన చేయనప్పటికీ రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ ఇప్పటికే వారి అనేక రీఛార్జ్ ప్లాన్‌లలో మార్పులు చేశాయి. కొన్ని ప్లాన్‌ల ధర పెంచబడింది. కొన్ని ప్లాన్‌ల చెల్లుబాటు కాలం తగ్గించారు. ఉదాహరణకు.. జియో 1%+దీ% రోజువారీ బేస్ ప్లాన్ ధర గతంలో రూ.249గా ఉండేది. ఇప్పుడు దానిని రోజుకు 1.5%+దీ%కి మార్చి రూ.299 ఛార్జ్ చేస్తున్నారు. ఎయిర్‌టెల్ బేస్ ప్లాన్ కూడా అదే విధంగా మారింది.5%+% నెట్‌వర్క్ నిర్మాణం, నిర్వహణ ఖర్చును సుంకాల పెంపునకు కారణంగా టెలికాం కంపెనీలు పేర్కొన్నట్లు తెలిసింది. ఫైబర్ విస్తరణ, స్పెక్ట్రం కోసం కూడా ఖర్చులు ఉన్నాయి. అందుకే సుంకం పెరిగే అవకాశం ఉంది. ఈ ఏడాది డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది జూన్ మధ్య ఈ టారిఫ్ పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. జెపి మోర్గాన్ నివేదిక ప్రకారం.. జియో తన రీఛార్జ్ ప్లాన్‌ల ధరను 15 శాతం వరకు పెంచవచ్చు. ఎయిర్‌టెల్, %ఎఱ% కూడా దీనిని అనుసరిస్తాయని భావిస్తున్నారు.

# చేతికి ఏకంగా రూ.10 లక్షలు




మంచి ఆదాయం సంపాదించడం మాత్రమే సరిపోదు. దీనిని సరిగ్గా పొదుపు చేయాలి. తెలివిగా పెట్టుబడి పెట్టడం కూడా అవసరం. కానీ పెట్టుబడి విషయానికి వస్తే చాలా మంది పొదుపు చేయలేమని అంటారు. అయితే నెలకు కేవలం రూ.100 పెట్టుబడి పెట్టడం పెద్ద విషయం కాదు.మ్యూచువల్ ఫండ్ లో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలిక పెట్టుబడికి గొప్ప ఎంపిక. మీరు నెలకు రూ.100 ఆదా చేసి, ప్రతి నెలా మ్యూచువల్ ఫండ్ క్రమం తప్పకుండా పెట్టుబడి పెడితే, మీరు 25 సంవత్సరాలు మీ పెట్టుబడిని కొనసాగిస్తే, మీరు మొత్తం రూ.30,000 పెట్టుబడి పెడతారు. 25 సంవత్సరాల తర్వాత, మీకు మొత్తం రూ.1.89 లక్షలు లభిస్తాయి. ఈ సందర్భంలో మీకు మొత్తం రూ.1.59 లక్షల రాబడి లభిస్తుంది.రూ.10 లక్షల నిధిని ఎలా సృష్టించాలి?మీరు నెలకు రూ.100 చొప్పున %ూఖ% ద్వారా రూ.10 లక్షల వరకు నిధిని నిర్మించాలనుకుంటే, మీరు వరుసగా 47 సంవత్సరాలు పెట్టుబడి పెట్టాలి. మీరు కోరుకుంటే, మీరు టాప్-అప్ %ూఖ% ద్వారా కూడా పెట్టుబడి పెట్టవచ్చు, ఇక్కడ మీరు ప్రతి సంవత్సరం మీ పెట్టుబడి మొత్తాన్ని 10 శాతం పెంచాలి. అలాగే 12 శాతం రాబడిని పొందాల్సిన అవసరం లేదు. దీర్ఘకాలంలో ఇది 20 శాతం వరకు రాబడిని కూడా ఇవ్వగలదు.

## కాంత సినిమా ఎవరిని హర్ట్ చేయదు



దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి కలిసి నిర్మించి నటిస్తున్న పీరియాడిక్ డ్రామా 'కాంత' ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. పాతతరం సినిమా ఇండస్ట్రీ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం కథ ఎవరినైనా ఉద్దేశించి ఉందా? లేదా సినీ పరిశ్రమలోని చీకటి కోణాలను చూపిస్తుందా? అనే ప్రశ్నలు ప్రేక్షకుల మధ్య చర్చనీయాంశంగా మారాయి.హైదరాబాద్‌లో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో రానా దగ్గుబాటి ఈ సందేహాలకు స్వయంగా క్లారిటీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఒక జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. ఈ సినిమా చూసి ఎవరూ హర్ట్ అవ్వరు. ఇది కచ్చితంగా చెప్పగలను అని అన్నారు.రానా మాట్లాడుతూ.. మీరు ఇండస్ట్రీ డార్క్ సైడ్ అన్నారు కానీ, 'కాంత' సినిమా దాని గురించి కాదు. మనుషుల్లో ఉండే డార్క్ సైడ్, ఈగో గురించే ఈ సినిమా. ప్రతి వ్యక్తిలో ఒక డార్క్ ఈగో ఉంటుంది. అదే ఈ కథకు బేస్. సినిమా ఇండస్ట్రీ బ్యాక్‌డ్రాప్ కేవలం నేపథ్యమే కానీ, అసలు కథ గురు%-%శిష్యుల మధ్య జరిగే భావోద్వేగ ఘర్షణ," అని స్పష్టం చేశారు. అదే సమయంలో "ఈ సినిమా ఏ నిజ ఘటన ఆధారంగా తీసింది?" అనే ప్రశ్నకు రానా సమాధానమిస్తూ.. ఏ ఒక్క ట్రూ ఇన్సిడెంట్‌పై కాదు. కానీ మేము అనేక సంఘటనల నుండి స్ఫూర్తి పొందాం. ఇది ఎవరినీ టార్గెట్ చేసిన సినిమా కాదు అని తేల్చి చెప్పారు.మొత్తం మీద, రానా మాటలతో 'కాంత' సినిమా అసలు సారాంశం బయటపడింది ఇది సినిమా ఇండస్ట్రీ కథ కాదు, మనిషి లోపలి ఈగో మరియు అహంకారం చుట్టూ తిరిగే యూనివర్సల్ ఎమోషన్ డ్రామా అని రానా మాటలని బట్టి అర్థమవుతుంది. దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. రానా ఇచ్చిన ఈ క్లారిటీతో 'కాంత'పై అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమా బాక్సాఫీస్‌ని షేక్ చేసేలా ఉంది.

## అదిరిపోయే సర్ ప్రైజ్ ఇచ్చిన రాజమౌళి



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా డైరెక్టర్ రాజమౌళి తెరకెక్కిస్తున్న సినిమా. ఇది కేవలం వర్కింగ్ టైటిల్ మాత్రమే. ఆర్ఆర్ఆర్ తర్వాత జక్కన్న తెరకెక్కిస్తోన్న ఈ సినిమా కోసం ప్రపంచవ్యాప్తంగా మూవీ లవర్స్ ఎంతో ఆసక్తి గా వెయిట్ చేస్తున్నారు. యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా వస్తోన్న ఈ సినిమా షూటింగ్ కొన్ని నెలలుగా జరుగుతుంది. మొదటి నుంచి భారీ హైప్ నెలకొన్న ఈ సినిమా అప్డేట్స్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదివరకు మహేష్ ప్రీ లుక్ పోస్టర్ చేయగా.. విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇక ఈ మూ వీకి సంబంధించిన ఎప్పుడెప్పుడు వస్తాయా ? అని వెయిట్ చేస్తున్న అభిమానులకు ఈరోజు ఊహించని సర్ ప్రైజ్ ఇచ్చారు జక్కన్న. ఈ సినిమాలో ప్రియాంక చోప్రా, మలయాళీ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలకపాత్రలు పోషిస్తు న్న సంగతి తెలిసిందే.ఇక తాజాగా 29 గురించి తన సోషల్ మీడియా ఖాతాలో రాసుకొచ్చారు జక్కన్న. "సినిమాలోని మూడు ప్రధాన పాత్రలతో క్లైమాక్స్ షూట్ జరుగుతుంది. మరోవైపు ఈవెంట్ కోసం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇంతకు ముందెన్నడు చూడని విధంగా ఇది మీ ముందుకు రానుంది. నవంబర్ 15న మీరంతా ఈ ఈవెంట్ ను చాలా ఎంజాయ్ చేస్తారు.. ఆ రోజు కోసం నేను కూడా ఎదురుచూస్తున్నాను. దానికంటే ముందు మూరు ఈ వారమంతా మరింత హుషారుగా ఉండేందుకు ఈరోజు పృథ్వీరాజ్ ఫస్ట్ లుక్ విడుదల కానుంది" అంటూ రాసుకొచ్చారు జక్కన్న. దీంతో మహేష్ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ముందు నుంచి హ్యాష్ ట్యాగ్ ద్వారా ఈ సినిమాను అడియన్స్ లోకి తీసుకెళ్తున్నారు జక్కన్న. ఈ సినిమాకు సంబంధించిన పోస్టులు పెట్టిన ప్రతిసారీ ఈ హ్యాష్ ట్యాగ్ ఉపయోగిస్తున్నారు. ఇక నవంబర్ 15న రామోజీ ఫిల్మ్ సిటీ వేదికగా ఈ గ్రాండ్ ఈవెంట్ జరుగనుంది. ఇప్పటికే దీని కోసం భారీ సెట్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో టైటిల్ తోపాటు మహేష్ బాబు ఫస్ట్ లుక్ సైతం విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ ఈవెంట్ జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది.

## అదిరిపోయే లుక్‌లో శ్రీలీల

పెళ్లి సందడి మూవీతో తెలుగు అభిమానుల మనసు దోచుకున్న ముద్దుగుమ్మ శ్రీలీల. ఈ చిన్నదాని గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటీ ప్రస్తుతం వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడుపుతుంది. అంతే కాకుండా ఈ అమ్మడు, ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ, తన గ్లామర్‌తో కుర్రకారు మదిని మాయ చేస్తుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ షేర్ చేసిన స్టైలిష్ లుక్ ఫొటోస్ నెట్టింట తెగ ట్రెండ్ అవుతున్నాయి.పెళ్లి మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ శ్రీలీల. ఈ అందాల ముద్దుగుమ్మ మొదటి సినిమాతోనే తన అందంతో అందరినీ తన వైపుకు తిప్పుకుంది, అందమే కాకుండా ,డ్యాన్స్, నటనతో అందరినీ మాయ చేసి, యూత్‌లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అందాల చిన్నదానికి వరసగా అవకాశాలు క్యూ కట్టాయి.పెళ్లి సంద%ఐ% మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ శ్రీలీల. ఈ అందాల ముద్దుగుమ్మ మొదటి సినిమాతోనే తన అందంతో అందరినీ తన వైపుకు తిప్పుకుంది, అందమే కాకుండా ,డ్యాన్స్, నటనతో అందరినీ మాయ చేసి, యూత్‌లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అందాల చిన్నదానికి వరసగా అవకాశాలు క్యూ కట్టాయి.తర్వాత మాస్ మహారాజా రవితేజ సరసన ధమాకా సినిమాలో నటించి, మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు డాన్స్, నటనతో విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందుకొని, టాలీవుడ్ క్రేజీ హీరోయిన్‌గా మంచి పేరు సంపాదించుకుంది. ఇక ఈ మూవీ తర్వాత ఈ బ్యూటీకి వరసగా అవకాశాలు తలుపు తట్టాయి.తర్వాత మాస్ మహారాజా రవితేజ సరసన ధమాకా సినిమాలో నటించి, మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు డాన్స్, నటనతో విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందుకొని, టాలీవుడ్ క్రేజీ హీరోయిన్‌గా మంచి పేరు సంపాదించుకుంది. ఇక ఈ మూవీ తర్వాత ఈ బ్యూటీకి వరసగా అవకాశాలు తలుపు తట్టాయి.వరసగా, గుంటూరు కారం, ఆది కేశవ, ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్, భగవంత్ కేసరి, స్కంద వంటి చాలా సినిమాల్లో నటించింది. కానీ సినిమాలు అన్నీ డిజాస్టర్ అవ్వడంతో ఈ బ్యూటీ క్రేజ్ అమాంతం తగ్గిపోయింది. దీంతో కొన్ని రోజుల వరకు టాలీవుడ్‌కు కాస్త బ్రేక్ ఇచ్చిన ఈ బ్యూటీ మళ్లీ, పుష్ప2 మూవీలో కిసక్కీ అంటూ తన ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పించింది. దీంతో మరోసారి ఈ అమ్మడు క్రేజ్ అమాంతం పెరిగింది.వరసగా, గుంటూరు కారం, ఆది కేశవ, ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్, భగవంత్ కేసరి, స్కంద వంటి చాలా సినిమాల్లో నటించింది. కానీ సినిమాలు అన్నీ డిజాస్టర్ అవ్వడంతో ఈ బ్యూటీ క్రేజ్ అమాంతం తగ్గిపోయింది. దీంతో కొన్ని రోజుల వరకు టాలీవుడ్‌కు కాస్త బ్రేక్ ఇచ్చిన ఈ బ్యూటీ మళ్లీ, పుష్ప2 మూవీలో కిసక్కీ అంటూ తన ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పించింది. దీంతో మరోసారి ఈ అమ్మడు క్రేజ్ అమాంతం పెరిగింది.ఇక మళ్లీ టాలీవుడ్‌లో వరసగా ఛాన్స్‌లు అందుకుంటూ దూసుకెళ్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా స్టైలిష్ లుక్‌లో ఉన్న బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది.ఇక మళ్లీ టాలీవుడ్‌లో వరసగా ఛాన్స్‌లు అందుకుంటూ దూసుకెళ్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా స్టైలిష్ లుక్‌లో ఉన్న బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది.తాజాగా శ్రీలీల తన ఇన్ స్టా గ్రామ్‌లో స్టైలిష్ లుక్‌లో, హీటెక్కించే చూపులతో, గ్లామర్ డోస్ పెంచి, అదిరిపోయే స్టిల్స్ ఇస్తూ ఫొటోలకు ఫోజులిచ్చింది. ట్రెండీ వేర్‌లో తన క్యూట్ లుక్స్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.తాజాగా శ్రీలీల తన ఇన్ స్టా గ్రామ్‌లో స్టైలిష్ లుక్‌లో, హీటెక్కించే చూపులతో, గ్లామర్ డోస్ పెంచి, అదిరిపోయే స్టిల్స్ ఇస్తూ ఫొటోలకు ఫోజులిచ్చింది. ట్రెండీ వేర్‌లో తన క్యూట్ లుక్స్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



## [redacted] గోల

అందాల చిన[redacted] ప్రగ్యాజైస్వాల్ గురి[redacted] ఎంత చెప్పినా తక్కు[redacted] అందానికి ప్రతి ఒక్[redacted] ప్రత్యేకంగా చెప్పాల్సి[redacted] ఈ ముద్దుగుమ్మకు [redacted] చెప్పాలి. అందం, అభినయం ఉన్నా, రెండు బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్నప్పటికీ ఈ బ్యూటీకి అవకాశాలు మాత్రం అంతగా రావడం లేదు.నటి ప్రగ్యాజైస్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. మిర్చిలాంటి కుర్రాడు అనే సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మకు అదృష్టం కలిసి రావడం లేదనే చెప్పాలి. అందం, అభినయం ఉన్నా, రెండు బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్నప్పటికీ ఈ బ్యూటీకి అవకాశాలు మాత్రం అంతగా రావడం లేదు.వరుణ్ తేజ సరసన కంచె మూవీలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. తర్వాత చాలా సినిమాల్లో నటించింది. కానీ అవి అంతగా హిట్ అందుకోలేదు, కానీ నందమూరి నటసింహం బాలకృష్ణ సరసన అఖండ మూవీలో నటించి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకొంది.వరుణ్ తేజ సరసన కంచె మూవీలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. తర్వాత చాలా సినిమాల్లో నటించింది. కానీ అవి అంతగా హిట్ అందుకోలేదు, కానీ నందమూరి నటసింహం బాలకృష్ణ సరసన అఖండ మూవీలో నటించి మంచి క్రేజ్ సొంతం చేసు కుంది. ఈ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకొంది.ఇక ఈ మూవీ తర్వాత ఓం నమో వెంకటేశాయ, గుంటూరోడు, నక్షత్రం, జయ జానకీ నాయక, ఆచారి అమెరికా యాత్ర, సైరా వంటి చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ముఖ్యంగా ఈ సినిమాల తర్వాత డాకు మహా రాజ్‌లో నటించి తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఈ మూవీ తర్వాత ఓం నమో వెంకటేశాయ, గుంటూరోడు, నక్షత్రం, జయ జానకీ నాయక, ఆచారి అమెరికా యాత్ర, సైరా వంటి చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ముఖ్యంగా ఈ సినిమాల తర్వాత డాకు మహారా జ్‌లో నటించి తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంది.రెండు సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్నప్పటికీ ఈ అమ్మడుకు తెలుగులో అంతగా అవకాశాలు రావడం లేదు. దీంతో ఈ బ్యూటీ ఇక సమయం దొరికిన ప్రతి సారి వెకేషన్‌కు వెళ్తూ ఎంజాయ్ చేస్తుంది.రెండు సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్నప్పటికీ ఈ అమ్మడుకు తెలుగులో అంతగా అవకాశాలు రావడం లేదు. దీంతో ఈ బ్యూటీ ఇక సమయం దొరికిన ప్రతి సారి వెకేషన్‌కు వెళ్తూ ఎంజాయ్ చేస్తుంది.తాజాగా ఈ బ్యూటీ, గోవాలో సందడి చేసింది. తన క్యూట్ నెస్‌తో అందరినీ మాయ చేస్తుంది. నడుము అందాలతో అందరి మనసు దోచేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఈ ఫొటోస్ ఓ లుక్ వేయండి.తాజాగా ఈ బ్యూటీ, గోవాలో సందడి చేసింది. తన క్యూట్ నెస్‌తో అందరినీ మాయ చేస్తుంది. నడుము అందాలతో మనసు దోచేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఈ ఫొటోస్ ఓ లుక్ వేయండి.



## బిగ్ బాస్ ఓటింగ్ ఉల్టా పల్టా.బిగ్

బాస్ తెలుగు 9 సీజన్ రసవత్తరంగా సాగుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో ఇప్పటికే తొమ్మిదో వారం మధ్యలోకి వచ్చేసింది. ఎప్పటిలాగే ఈ వారం కూడా ఒకరు ఎలిమినేట్ కానున్నారు. ఇప్పటికే 9 మంది కంటెస్టెంట్స్ ఎలిమినేట్ అయి బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వెళ్లిపోయారు. ప్రస్తుతం బిగ్ బాస్ హౌస్ లో 14 మంది కంటెస్టెంట్స్ ఉన్నారు. ఈ వారం ఎలిమినేషన్ కు సంబంధించి మొత్తం ఏడుగురు కంటెస్టెంట్స్ నామినేట్ అయ్యారు. భరణి శంకర్, సాయి శ్రీనివాస్, తనూజ పుట్టస్వామి, కల్యాణ్ పడాల, సుమన్ శెట్టి, రాము రాథోడ్, సంజన గల్రాని 7 మంది నామినేషన్స్‌లో ఉన్నారు. వీరికి ఆన్ లైన్ ఓటింగ్ పోల్స్ కూడా జరుగుతోంది. ఈ ఓటింగ్ ప్రక్రియ కూడా దాదాపు ఎండింగ్ కు వచ్చేసింది. శుక్రవారం అర్ధరాత్రి వరకు మాత్రమే ఈ వారం ఓటింగ్ కు సమయం ఉంది. ప్రస్తుతం బిగ్ బాస్ ఓటింగ్ సరళిని పరిశీలిస్తే.. ఎప్పుడూ టాప్ లో నిలిచే తనూజ ఈ వారం సెకెండ్ ప్లేసుకు పడిపోయింది. టాస్కుల్లో సత్తా చాటుతోన్న కల్యాణ్ పడాల ఇప్పుడు టాప్ ప్లేసుల కొనసాగుతున్నాడు.ఇక మరో టాప్ కంటెస్టెంట్ తనూజ గౌడ రెండో స్థానంలో ఉంది. మూడో ప్లేసులో సీనియర్ హీరోయిన్ సంజన గల్రాని కొనసాగుతోంది. నాలుగో స్థానంలో సీరియల్ నటుడు భరణి శంకర్, హీరో సాయి శ్రీనివాస్ ఐదో ప్లేసులో ఉన్నారు. ఇక మరో టాప్ కంటెస్టెంట్ అయిన సుమన్ శెట్టి ఈ వారం ఓటింగ్ లో అనూహ్యంగా వెనకపడిపోయడు. ప్రస్తుతం అతను ఆరో ప్లేస్ లో కొనసాగుతున్నాడు. ఇక ఫోక్ సింగర్ రాము రాథోడ్ ఏడో ప్లేసులో ఉన్నాడు. అంటే ప్రస్తుతం సుమన్ శెట్టి, రాము రాథోడ్ డేంజర్ జోన్ లో ఉన్నారన్నమాట. ఈ ఇద్దరిలో ఎవరైనా ఒకరు ఈ వారం బిగ్ బాస్ నుంచి ఎలిమినేట్ అయ్యే అవకాశం ఉంది. అయితే రాము రాథోడ్ కే ఈ వారం ఎలిమినేషన్ గండం ఉందని తెలుస్తోంది. సుమన్ శెట్టికి హౌస్ మేట్స్ తో పాటు బయటి నుంచి కూడా గట్టి మద్దతు లభిస్తోంది. కాబట్టి అతను సేవ్ అయ్యే ఛాన్సులు కనిపిస్తున్నాయి.



## చికిరి చికిరి పెద్ది నుంచి ఫస్ట్ సింగిల్ వచ్చేసింది




తెలుగులో మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో పెద్ది ఒకటి. గేమ్ ఛేంజర్ సినిమా తర్వాత రామ్ చరణ్ నటిస్తోన్న ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. డైరెక్టర్ బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమాలో చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. ఇందులో కన్నడ హీరో శివరాజ్ కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నారు. రూరల్ బ్యాగ్ డ్రాప్ లో వస్తున్న ఈ సినిమా కోసం ఫ్యాన్స్ ఆస్తిగా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, టీజర్ ఆకట్టుకుంటున్నాయి. పాన్ ఇండియా లెవల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆకట్టుకుంటుండగా.. తాజాగా ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేశారు మేకర్స్.ఈసినిమా నుంచి ఫస్ట్ లిరికల్ చికిరి.. చికిరి పాటను విడుదల చేశారు మేకర్స్. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందించిన ఈ సాంగ్ ఇప్పుడు అందరిని ఆకట్టుకుంటుంది. రెహమాన్ మాస్ మ్యూజిక్, రామ్ చరణ్ మాస్ స్టెప్పులు అదిరిపోయాయి. ఇక జాన్వీ లుక్స్ నెక్ట్స్ లెవల్లో ఉన్నాయి. ప్రస్తుతం ఈ సాంగ్ అందరిని మెస్మరైజ్ చేస్తుంది. చికిరి చికిరి అంటూ సాగే పాటకు ఊర మాస్ లుక్ లో వెస్ట్రన్ స్టెప్పులతో అదరగొట్టారు చరణ్. చిరుత తర్వాత ఆ రేంజ్ ఎనర్జీ అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com